

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

రాజమహేంద్రవరం : fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Anantapur, Kurnool, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Guntur, Tadepalligudem,Srikakulam

28-1-2024 ఆదివారం సంపుటి: 29 సంచిక: 358 పేజీలు: 12 వెల: 8.00



ఆమెకు 692 కోట్లు చెల్లించాల్సిందే ట్రంప్‌కు భారీ జరిమానా 5

కేరళ గవర్నర్‌కు ఎస్‌ఎఫ్‌ఐ నిరసన సెగ




## మరాఠా డిమాండ్లకు సర్కార్ ఓకే

### ఆమరణ దీక్ష విరమించిన ఉద్యమ నేత

**ముంబయి, జనవరి 27:** తమను ఒబిసిలుగా గుర్తించి, విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్‌తో ఆమరణదీక్షకు దిగిన మరాఠా ఉద్యమ నేత మనోజ్ జరంగే పాటిల్ శనివారం తన నిరసనను విరమించారు. అన్ని డిమాండ్లను మహారాష్ట్ర ప్రభుత్వం అంగీకరించడంతో జరంగేపాటిల్ తన దీక్షను విరమించినట్లు ప్రకటించారు.

ముంబయిలో శుక్రవారం నుంచి పాటిల్ నిరాహార దీక్షకు దిగారు. ఒబిసి కేటగిరీ కింద తమకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని మరాఠాలు గత కొన్నాళ్లుగా ఆందోళనలు చేస్తున్నారు. మరాఠాలందరికీ కుంబీ సర్టిఫికెట్లు, కేజీ నుంచి పిజి వరకు ఉచిత విద్య, ప్రభుత్వ ఉద్యోగ నియామకాలలో మరాఠాలకు రిజర్వేషన్లు పాటిల్ డిమాండ్లలో ఉన్నాయి. ప్రభుత్వం మా డిమాండ్లను అంగీకరించకపోతే మేము ఏమి చేయగలమో చేసి చూపుతాం అని పాటిల్ హెచ్చరించాడు. దీంతో మహారాష్ట్రలోని ఏక్‌నాథ్ షిండే సర్కార్ అప్రమత్తమ యింది. శుక్రవారం రాత్రి జరంగేపాటిల్‌ను మహారాష్ట్ర మంత్రులు ఇద్దరు కలిసి, ప్రభుత్వం అన్ని డిమాండ్లను అంగీకరించిందని చెప్పారని ఆందోళనకారులు తెలి పారు.

సిఎం ఏక్‌నాథ్ షిండే సైతం దీక్షా స్థలికి చేరుకుని సంప్రదింపులు జరిపి, ఆయనకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపచేసినట్లు తెలుస్తోంది.

ప్రభుత్వం తమ డిమాండ్లను అంగీకరించడంతో వాసాయ్‌లో ఆదివారం భారీ విజయోత్సవ సభను నిర్వహించాలని నిర్ణయించారు. మరాఠా సామాజికవర్గం రిజర్వేషన్ల డిమాండ్ ఆ సంఘం నాయకులు, రాష్ట్ర ప్రభుత్వం మధ్య చర్చలకు కేంద్ర బిందువుగా మారింది.

## 12 స్థానాల్లో వైఎస్సార్సీ ఎంపి అభ్యర్థులు ఖరారు

### రేపు ఇన్‌చార్జిల ఐదో జాబితా విడుదల

### కొత్త లిస్టులో 11 మంది కొత్తవారే!

**విజయవాడ,జనవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో 12 పార్లమెంటు నియోజకవర్గాలకు వైకాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఖరారు చేసినట్లు కీలక సమాచారం. ఇప్పటికే నాలుగు విడుతల జాబితాలను విడుదల చేసిన వైకాంగ్రెస్ పార్టీ ఆరు లోక్‌సభ స్దానాలకు అభ్యర్ధులన (ఇన్‌చార్జ్‌లను) ప్రకటించింది. ఈ క్రమంలో అయిదవ జాబితా విడుదలవుతుందనే ప్రచారం తీవ్రంగా జరుగుతున్నా, ఇప్పటి వరకు విడుదల కాలేదు. ఈ క్రమంలో సిఎం జగన్ ఉత్తరాంధ్ర నుంచి సిద్దం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎన్నికల ప్రచారమే లక్ష్యంగా ఈ సభ జరుగుతుంది. దాంతో సిఎం జగన్ అయిదువ జాబితాను సోమవారం విడుదల చేస్తారన్నది కీలక సమాచారం.

ఈ జాబితా దాదాపు 12మంది లోక్‌సభ నియోజక వర్గాలకు సంబంధించి ఉంటుందన్నారు. అందుబాటులో ఉన్న సమాచారాన్ని విజయ నగరం ఎంపీ స్థానం మజ్జి శ్రీనివాస్, అనకాపల్లి ఎంపి స్థానం మంత్రి గుడివాడ అమర్నాధ్‌కు, కాకినాడ చలమలశెట్టి సునీల్‌కు, రాజమండ్రి పార్లమెంట్ గుడూరు శ్రీనివాస్, పద్మలతలో ఒక్కరికి, అమలాపురం ఉన్నమట్ల ఎలీజాకు, నరసాపురం గోకరాజు గంగరాజు లేని పక్షంలో ప్రభాస్ పెద్దమ్మ శ్యామలాదేవికి. గుంటూరు కావేటి మనోహర్ లేదా ఉమ్మారెడ్డి వెంకట రమణకు, నరసరావు పేట మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్‌కు, కర్నూలు బీవై రామయ్యకు, నంద్యాల ఎంపీకి ఖాదర్ బాషా లేని పక్షంలో ఆలీ, ఒంగోలు పార్లమెంటు స్దానానికి మాగుంట శ్రీనివాస్‌రెడ్డి లేని పక్షంలో ఇంకొకరికి, నెల్లూరు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి ఇచ్చే ఆలోచన చేసినట్లు చెబుతున్నారు.

అయిదవ విడుత జాబితాలో 11 మంది అసెంబ్లీ ఇన్‌చార్జ్‌లను కొత్తవారిని ప్రకటించే అవకాశం ఉంది.

# 70 రోజుల్లో కురుక్షేత్ర ఎన్నికల యుద్ధం

### నేను అభిమన్యుణ్ని కాను.. అర్జునుడిని: సిఎం జగన్

### ఒంటరిగా పోటీ చేసే దమ్ము టిడిపికి లేదు

### దత్తపుత్రుడు సహా పార్టీలతో పొత్తులకు బాబు వెంపర్లాట

### ఉత్తరాంధ్ర నుంచి సిద్ధం పేరుతో ఎన్నికల శంఖారాం ప్రారంభం



శనివారం ఉత్తరాంధ్ర ప్రచార సభలో ఎన్నికల నగారా మోగిస్తున్న సిఎం జగన్

**విశాఖపట్నం, జనవరి 27, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో మరో 70 రోజుల్లో సార్వత్రిక ఎన్నికల కురుక్షేత్ర యుద్ధం జరగనున్నది. ఈ కురుక్షేత్ర యుద్ధానికి సిద్ధమైన పాండవుల సైన్యం కనిపి స్తోంది. అటు కౌరవ సైన్యం ఉంది. గజ దొంగల ముఠాఉంది కానీ ఇక్కడ ఉన్నది అభిమన్యుడు కాదు, అర్జునుడు. అర్జునుడికి తోడుగా కృష్ణుడిలా ఈ రాష్ట్ర ప్రజలు ఉన్నారని ముఖ్య మంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి ఉద్ఘాటించారు. రెండు నెలలు మనకు యుద్ధమే, ఈ రెండు నెలలు కార్యకర్తలంతా సైన్యంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. దుష్టచతుష్టయం చేసే దుష్ప్రచారాన్ని మనందరమూ తిప్పికొట్టాలని, ఈ ఎన్నికల యుద్ధంలో 175కు 175 శాసన సభ, 25కు 25 లోక్‌సభ స్థానాలు గెలవడమే అని స్పష్టంచేశారు. 2019లో టిడిపికి వచ్చిన 23 సీట్లు కూడా రావని, ప్రస్తుతం ఎన్నికలు అభ్యర్థులు లేక టిడిపి పక్కచూపులు చూస్తోందని దుయ్యబట్టారు. విశాఖ జిల్లా భీమిలి మండలం సంగివలసలో శనివారం సిద్ధం పేరుతో ఎన్నికల శంఖారావాన్ని ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా జరిగిన భారీ బహి రంగసభలో ఆయన మాట్లాడుతూ ప్రజా క్షేత్రంలో వైఎస్సార్సీని టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు ఒంటరిగా ఎదుర్కోలేక జనసేనతో సహా పలు పార్టీల జెండాలతో జతకట్టి, కుటుంబాలను చీల్చుతూ కుట్రపన్నుతున్నారని నిప్పులు చెరి గారు. పేద ప్రజలను, రైతులను, విద్యార్థులను మోసం చేసిన వ్యక్తి చంద్రబాబుని ఆయన విరుచుకు పడ్డారు. గతంలో చంద్రబాబు 10శాతం హామీలను కూడా నెరవేర్చలేదన్నారు. ఇచ్ఛాపురం నుంచి కుప్పం వరకు చంద్రబాబు చేసిందేమీ లేదన్నారు. 14 ఏళ్ల చంద్రబాబు పాలనలో మంచి చేయాలని ఆలోచన లేదని, ఎందుకంటే చంద్రబాబు అండ్ కో పెత్తందార్లు కాబట్టి అన్నారు. టిడిపి, జనసేన పొత్తులు, జిత్తులు, కుతంత్రతాలను చిత్తు చేయాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. చంద్రబాబు ముఖ్య మంత్రి అయితే ఏ పల్లె బాగుపడదని ఆయన అన్నారు. 2014 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను చంద్రబాబు ఒక్కటీ అమలు పరచలేదని, 2019 ఎన్నికలో మనపార్టీ ఇచ్చిన అన్నీ హామీలను నెరవేర్చి మీ ముందుకు వచ్చాన >>2



### పదేళ్లలో 2వేల

## నిరర్ధక చట్టాలను రద్దు చేశాం: మోడీ

**న్యూఢిల్లీ, జనవరి 27:** చట్టసభల్లో జరిగిన చర్చలను ఒకే డిజిటల్ ప్లాట్‌ఫాం కిందికి తీసుకొచ్చే లక్ష్యం దిశగా దేశ పార్లమెంటు, రాష్ట్ర శాసనసభలు కృషి చేస్తున్నందుకు సంతోషంగా ఉందని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఈ విధాన్, డిజిటల్ సంసద్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా పార్ల >>2

# ప్రధాన రహదారుల విస్తరణ

### వశిష్ట గోదావరిపై వంతెన నిర్మాణం

### రెండు హైవేలను కలుపుతూ కృష్ణపై బ్రిడ్జి

### రూ. 15,592 కోట్ల విలువైన ప్రాజెక్టులు: సిఎం జగన్

**విజయవాడ.జూలై27,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రధాన రహదారుల విస్తరణ, నిర్మాణానికి పూర్తి స్థాయి కార్యచరణ చేపట్టింది. రాష్ట్రంలో రూ.15,592కోట్ల విలువైన రహదారుల ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తున్నాయి. ఇప్పటికే పలు రహదారుల నిర్మాణం పురోగతిలో ఉంది. నిర్దేశిత వ్యవధిలో ఈ ప్రాజెక్టులకు సంబంధిం చిన కార్యచరణకు తీసుకుని రావాలని, నిధుల విషయంతో కేంద్రంతో సమ న్వయం చేసుకోవాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారు. విజయ వాడలో ఎన్‌హెచ్-5, ఎన్‌హెచ్-16ని కలుపుతూ కృష్ణానదిపై వంతెన ఏర్పాటు పనులకు చర్యలు చేప ట్టింది. ఆయా పోర్టులు, రైల్వే స్టేషన్లుకు అనుసం ధానంగా రోడ్లను విస్తరిస్తుంది. పలు రహదారులను ఎగుమతి, దిగుమతి అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి చేయడంతో పాటుగా జాతీయ రహదారులకు లింక్ చేస్తోంది. జాతీయ రహదారులకు సంబంధించి నిధుల సమీకరణ, కేంద్రంనుంచి అనుమతులు, కార్యచరణ విషయంలో అధికారులు చురుగ్గా వ్యవహరించాలని సిఎం జగన్మోహనరెడ్డి ఆదేశాలు జారీ చేసారు. రాష్ట్ర అధికార యంత్రాంగం సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలను అనుసరించి నేషనల్ హైవే అథారిటితో ఎపి ప్రభుత్వ అధికార యంత్రాంగం సమన్వయం చేసుకుంటుంది. రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖనుంచి లభించిన సమాచారాన్ని అనుసరించి, మైదుకూరు-బద్వేలు-నెల్లూరు, మదనపల్లె- పీలేరు-తిరుపతి, అనంతపురం- గుంటూరు, కర్నూలు-దోర్నాల, అనంత పురం-మైదుకూరు రహదారులకు రాష్ట్ర పంపిన ప్రతిపాదనలపై కేంద్రం సుముఖతను వ్యక్తం చేసింది, ఈ దారుల నిర్మాణానికి మంజూరు నిచ్చింద న్నారు. అనంతపురంలో రహదారి విస్తరణ, ఎన్‌హెచ్-42కు అనుసం ధానం, పట్టణంలో ఆర్వోబీతో సహ నాలుగు వరుసల రహదారి కోసం 2020-21 జాతీయ రహదారుల వార్షిక ప్రణాళికలో ఇప్పటికే కేంద్రం రూ.90కోట్లు కేటాయించిందన్నారు. అయితే రూ.220కోట్లు మంజూరు చేయాలన్న రాష్ట్రప్రతిపాదనలను కేంద్రానికి పంపినట్లు వివరించారు, ఉభయగోదావరి జిల్లాలకు మంచి అనుసంధానంగా నిలిచే ఎన్‌హెచ్-216 నరసాపురం బైపాస్ నిర్మాణంలో భాగంగా వశిష్టగోదావరిపై వంతెన నిర్మాణం చేయాల్సి వుందన్నారు. ఇందుకు అవసరమైన నిధులు, ఇతరంశాలపై కేంద్ర సహకారాన్ని కోరుతూ ప్రతిపాదనను పంపినట్లు వివరించారు.

ఎన్‌హెచ్-67లో భాగంగాకావలి, ఉదయ గిరి, సీతారామ పురం మధ్య ఉన్న రెండు వరుసల రహ దారిని అభివృద్ధి చేయాల్సి వుందన్నారు. ఇందుకోసం దాదాపుగా రూ.450కోట్లు వ్యయం అవుతుందని అంచనా వేసినట్లు తెలిపారు. 2020-21 జాతీయ రహదారుల వార్షిక ప్రణాళికలో ఆ మేరకు అదనంగా నిధులు మంజూరు చేయాల్సి వుందన్నారు. ఈ రహదారి వల్ల నెల్లూరు, .వైఎస్సా ఆర్ కడప జిల్లా, ప్రకాశం, చిత్తూరు జిల్లాల మధ్య కనెక్టివిటీ ఏర్పడుతుంద న్నారు. రాష్ట్రంలో కీలకమైన 25 రహదారుల అనుసంధానికి సంబంధించి మొత్తంగా ఎనిమిది ప్రతిపాదనలను రాష్ట్రం నుంచి పంపామన్నారు. వీటికి కేంద్రం అనుమతి లభిస్తే రాష్ట్రంలో దాదాపు అన్ని ప్రాంతాలకు నడుమ కనెక్టివిటి పెరుగుతుందన్నారు. దీని వలన రవాణా వ్యవస్థ మెరుగు పడటంతో పాటుగా రాష్ట్రం ఆర్ధికంగా బలిష్టమవుతుందన్నారు. >>2

## విభజన సమస్యలు అపరిష్కృతం

### జూన్‌తో ముగియనున్న గడువు

### నగదు ఆస్తులపై వీడని పీటముడి

### బడ్జెట్‌తో కేంద్రం బిజీ

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం విభజన హామీలు ఇంకా పెండింగ్‌లోనే ఉండటంతో రాష్ట్ర ప్రభుత్వానికి ఇబ్బందులు ఎదురవుతు న్నాయి. పలుమార్లు కేంద్ర హోంశాఖ మధ్యవర్తిత్వంలో జరిగిన సమావేశాలు అసం పూర్తిగా మిగిలి పోవడంతో విభజన సమస్యలు తీరకుండానే ఉండిపోయాయి. వీటికి ఇంకా ఏడాదే గడువు ఉండటంతో ఇరు తెలుగు రాష్ట్రాలకు చిక్కులు తప్పేలా లేవని రాజ్యాంగ నిపుణులు అంటు న్నారు. పార్లమెంట్ ఎన్నికలు పూర్తై కొత్త ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత కేంద్రంలో పూర్తి స్థాయి బడ్జెట్, పెండింగ్ అంశాలపై ప్రభుత్వ బిజీ అవనుంది. దీంతో చట్టంలో పేర్కొన్న పదేళ్ల గడువు తీరితే చట్ట సవరణ నివార్యమేనని రాజ్యాంగ నిపుణుల భావనగా ఉంది. ఆంధ్రప్రదేవ్ పునర్విభజన చట్టంలోని 9వ షెడ్యూలలోని సంస్థల విభజన, పక్రియ ఇంకా పూర్తికాలేదు. కేవలం 53 సంస్థలకు చెందిన వివాదాలే పరిష్కారానికి నోచు >>2

## 40 మంది ఎంపిడిఒల బదలీ

**విజయవాడ జనవరి 27 ప్రభాతవార్త :** సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా పలువురు అధికారులను ఎన్నికల కమీషన్ ఆదేశాలు జారీ చేసింది. ఆయా శాఖలో బదిలీ పర్వం జరుగుతుంది. ఈ క్రమంలోరాష్ట్రంలో 400 మంది మండల పరిషత్ అభివృద్ధి అధికారులను (ఎంపిడిఒ) ప్రభుత్వం బదిలీ చేసింది. ఎన్నికల సంఘం ఆదేశాలపై ఒకేచోట మూడేళ్లకు పైగా పనిచేస్తున్న వారికి స్థాన చలనం కల్పించింది. 2024 జూన్ 30 నాటికి మూడేళ్లు పూర్తవుతున్న వారిని సైతం బదిలీ చేసింది. ఈ మేరకు పంచాయ తీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ కమిషనర్ సూర్యకుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

**92 మంది పుర కమిషనర్లు బదిలీ**

ఎన్నికల సంఘం ఆదేశాలతో రాష్ట్రంలో 92 మంది పురపాలక కమిషనర్లను ప్రభుత్వం బదిలీ చేసింది.

**ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్లు కూడా :**

ఎన్నికల నిర్వహణతో సంబంధం కలిగి, సొంత జిల్లాల్లో ఒకే చోట మూడేళ్లకు మించి పనిచేస్తున్న 92మంది ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్లను ఆ శాఖ శుక్రవారం బదిలీ చేసింది.

### బిజెపికి జైకొడుతున్న

## వైఎస్సార్సీ, టిడిపి





శనివారం ఒంగోలులో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న షర్మిల

### ఎపి పిసిసి చీఫ్ షర్మిల

**ఒంగోలు, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజలకు మేలు చేయడం కోసమే వైఎస్ రాజశేఖర్‌రెడ్డి బిడ్డ కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిందని, ఇక్కడ టిడిపి, వైఎస్సార్సీలు బిజెపికి అమ్ముడు పోయాయని, కాబట్టే ఎపిలోకి తాను అడుగుపెట్టాల్సి వచ్చిందని ఎపిపిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. శనివారం ఒంగోలులో జరిగిన ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి ఆమె ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఈ సమావేశానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదా సుధాకర్‌రెడ్డి అధ్యక్షత వహిం చారు. ఈ సందర్భంగా వైఎస్ షర్మిల మాట్లాడుతూ వైఎస్ రక్తం ఈ బిడ్డలో >>2

# జగన్ కౌంట్‌డౌన్ షురూ!

### ఉరవకొండలో జరిగిన 'రా కదలిరా' బహిరంగ సభలో చంద్రబాబు

### టిడిపి-జనసేన పొత్తుతోనే జగన్ పతనం ప్రారంభం

### వైఎస్సార్సీ నుండి పోటీ చేయాలంటే అభ్యర్థులకు దడ



శనివారం ఉరవకొండ బహిరంగ సభలో మాట్లాడుతున్న చంద్రబాబు

**ఉరవకొండ, జనవరి 27 ప్రభాతవార్త:** ఎన్నికల్లో ఓడిపోతానని జగన్‌కు తెలిసి పోయిందని అందుకే హ్యాపీగా దిగిపోతానని అంటున్నాడని టిడిపి అధినేత, మాజీ ముఖ్యమం త్రి నారా చంద్రబాబునాయుడు ఎద్దేవా చేశారు. టిడిపి పార్లమెంటరీ నియోజకవర్గాల్లో నిర్వహిస్తున్న 'రా కదలిరా' కార్యక్రమం శనివారం సాయంత్రం అనంతపురం జిల్లా ఉరవకొండలో స్థానిక ఎమ్మెల్యే, పిఎసి ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి అధ్యక్షతన జరుగగా భారీ బహిరంగ సభలో ఆయన గంటపాటు ఉద్వేగభరితంగా ప్రసంగించారు. చంద్రబాబునాయుడు మాట్లాడుతూ జగన్ మొన్ననే ఓటమిని అంగీకరించాడన్నారు. 2021లో ఎవరూ నా వెంట్రుక కూడా పీకలేడన్న జగన్ 2022లో ప్లీజ్..ఫీజ్ అని అన్నాడని, 2023లో నాకు ఎవరూ లేరు మిమ్మల్నే నమ్ముకున్నానని అన్నాడని, 2024లో ఇప్పుడేమో హ్యాపీగా దిగిపోతానంటున్నాడని విమర్శించారు. రాష్ట్రంలో టిడిపి-జనసేన గాలి వీస్తోందన్న చంద్రబాబు జగన్ మీటింగులకు రా కదలిరా మీటింగులకు పోలికే లేదన్నారు. జగన్ విశాఖలో 'సిద్ధం' పేరుతో మీటింగు పెట్టారని ఆయన్ను దించడానికి రాష్ట్ర



శనివారం ఉత్తరాంధ్ర ప్రచార సభకు అసంఖ్యాకంగా హాజరయిన ప్రజానీకం

# కురుక్షేత్ర ఎన్నికల యుద్ధం

>>న్నారు. రుణ మాఫీ చేస్తామని రైతులకు హామీ ఇచ్చి, వారిని నిలువునా మోసం చేశారని ఆయన దుయ్యబట్టారు. రైతుభరోసా అంటే గుర్తుకు వచ్చేది మీ జగన్ కాదా ఆయన అన్నారు. ప్రతి గ్రామంలో సచివాలయంతో ప్రజల వద్దకే సేవలు అందిస్తున్నామన్నాని చెప్పారు. వయస్సు, భవిష్యత్తు ఉండేది మన పార్టీని ఆయన చెప్పారు. ఇప్పటికే గడప గడపకు మన ప్రభుత్వం, వై ఏపీ నీడ్స్ జగన్ వంటి కార్యక్రమాలే కాకుండా ప్రభుత్వం చేపట్టే సంక్షేమ కార్యక్రమాలను ఆయన వివరించారు. గతానికి, ఇప్పటికీ పోల్చి ఓటు వేయాలని ఆయన కోరారు. ప్రజలే నా స్టార్ క్యాంపెయిన్లు, పేదల భవిష్యత్తు మారాలంటే జగన్ మళ్లీ గెలవాలని చెప్పండని ఆయన అన్నారు. ప్రపంచంతో పోటీ పడేలా మీ పిల్లలు చదవా లంటే, జగన్ గెలవాని చెప్పండన్నారు. ప్రతి నెల ఒకటవ తేదీన పెన్షన్ రావాలంటే, జగన్‌కు చెప్పండి అన్నారు. పేదలకు నాణ్యమైన వైద్యం అందాలన్నా, రైతుభరోసా, ఇన్‌పుట్ సబ్సిడీ అందాలన్నా మీ జగన్ సిఎం కావాలని చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికలకు ముందు ప్రతిపక్షాలు మోసపూరిత హామీలు ఇస్తాయి, నాకు అబద్దాలు చెప్పడం రాదు, మోసపూరిత హామీలు ఇవ్వను, మీ బిడ్డ చెప్పా డంటే చేస్తాడంతే ఆయన చెప్పారు. డీబీటీ ద్వారా ప్రజలకు 2.54 లక్షల రూపాయలు, నాన్ డిబిటి ద్వా రా 1.68కోట్లు అందజేశామన్నారు. విద్య, ఆరోగ్యం, పాలనా రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకు వచ్చామన్నారు. సామాజిక న్యాయాని పాటిస్తూ అన్ని వర్గాలకు పదవులు పంపిణీ చేశామన్నారు. వైఎస్సార్ సీపీ కేవలం ఒక వ్యక్తికి చెందినది కాదు, ఇది జగన్‌పార్టీ కాదు, మీ అందరి పార్టీ, ప్రతీ నాయకుడు, ప్రతీ కార్యకర్త పార్టీ అన్నారు. జగన్ ప్రజలకు సేవకుడు మాత్రమేనన్నారు. అన్నింటినీ గుర్తుపెట్టుకొని మరోసారి ఆశీర్వ దించాలని ఆయన కోరారు.

ఇదీ ఇలా ఉండగా, భీమిలి వేదిక నుంచి 2024 ఎన్నికల శంఖారావాన్ని పూరించారు. సిద్ధం పేరుతో నిర్వహించిన ఈ మొదటి సభకు ఉత్తరాంధ్రలో 34 నియోజకవర్గాల నుంచి లక్షలది మంది నాయకులు, కార్యకర్తలు తరలి



శనివారం లక్నోలో ఆసియా క్రీడల విజేతలను సత్కరిస్తున్న యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్, కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్

## చట్టాలను రద్దు చేశాం

>>మెంటు, రాష్ట్ర శాసనసభలు ఈ విధానాన్ని అమలు చేయడానికి ముందడుగు వేయడం అభినందనీయమన్నారు. 84వ ఆల్ ఇండియా ప్రిసైడింగ్ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్‌లో ఆయన ప్రసంగిస్తూ సభా నిబంధనలను ఉల్లంఘించినా కొన్ని రాజకీయ పార్టీలు తమ సభ్యులను సమర్థించుకుంటున్నాయని, ఇది చట్టసభలకు మంచిదికాదని హెచ్చరించారు. చట్ట సభల ప్రతిష్ఠ అందులోని సభ్యుల ప్రవర్తనపై ఆధారపడి ఉంటుందన్నారు. ఒకప్పుడు సభలోని సభ్యులు నిబంధనలను ఉల్లంఘిస్తే సీనియర్లు వారితో మాట్లాడి, ఆ తప్పు పునరావృతం కాకుండా చూసేవారు. కానీ, ప్రస్తుతం కొన్ని రాజకీయ పార్టీలు తప్పు చేసిన వారికి మద్దతుగా నిలుస్తున్నాయి. గతంలో సభ్యుడిపై అవినీతి ఆరోపణలు వస్తే ప్రజా జీవితంలో అతడికి సంబంధాలు తెగిపోయేవి. కానీ, ఇప్పుడు దోషులుగా అవినీతి పరులను కీర్తిస్తున్నారు. ఇది కార్యనిర్వాహక వ్యవస్థ, న్యాయవ్యవస్థ, రాజ్యాంగాన్నీ అవమానించడమే అని మోదీ అన్నారు. నారీ శక్తి వందన్ అధినియం గురించి మాట్లాడుతూ చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెంపొందించడానికి చర్యలు ప్రోత్సహించా లన్నారు. రాష్ట్రాల ఆర్థిక ప్రగతికి శాసన కమిటీలు చాలా కీలకమని, నిర్దేశిత లక్ష్యం కోసం ఇవి ఎంతబా పనిచేస్తే ఆ రాష్ట్రం అంతగా అభివృద్ధి చెందుతుందని మోదీ అన్నారు. తమ ప్రభుత్వం గత పదేళ్లలో 2,000 అనవసర చట్టాలను రద్దు చేసిందని, వాటి తొలగింపు ప్రజలపై సానుకూల ప్రభావాన్ని చూపుతుందని వారికి అర్థమయ్యేలా చెప్పాలని చట్టసభల ప్రిసైడింగ్ అధికారులకు మోదీ సూచించారు.

## రామగుండం యూరియా 50 శాతం తెలంగాణకే

### ఐసిఐ అలోక్ సింఘాల్

హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త: తెలంగాణలోని రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సీఎల్)లో ఉత్పత్తి అయ్యే యూరియాలో 50 శాతం రాష్ట్రానికే సరఫరా చేస్తున్నట్లు ఆ సంస్థ సీఈవో అలోక్ సింఘాల్ స్పష్టం చేశారు. ప్లాంట్‌లో ఉత్పత్తి అయ్యే యూరియాలో 50 శాతం ఇతర రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. మిగిలిని సగం యూరియాను స్థానికంగా రాష్ట్ర అవసరాలకు కేటాయిస్తున్నట్లు తెలియచేశారు. కాగా దేశంలోని ఆరు రాష్ట్రాలకు తెలంగాణ యూరియా పంపిణీ జరుగుతోంది. రాష్ట్రంలోని రామగుండం ఎరువుల కర్మాగారంలో ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబరు నెలాఖరు వరకూ 5.71 లక్షల టన్నుల యూరియా ఉత్పత్తి జరిగింది. ఇందులో తెలంగాణలో 2.22 లక్షల టన్నులను సరఫరా చేసింది.

# అపరిష్కృతం

>>కోగా మిగిలిన వాటి విషయంలో ఏపీ, తెలంగాణల మధ్య ఏకాభిప్రాయం కుదరడం లేదు. ఆస్తుల విషయంలో భిన్నాభిప్రాయాలు సమస్యను జటిలం చేస్తున్నాయి. 10వ షెడ్యూల్‌లోని అంశాలు ఇంకా సయోధ్యకు రాకపోవడంతో వాటిపై కూడా అయోమయం నెలకొంది.

కాగా వచ్చే ఏడాదిజూన్ 2లోగా ఆస్తులు, అప్పులు, ఇతర పంపకాలు పూర్తి కావాలి. చట్టంలోని సెక్షన్ 81 ప్రకారం ఈ విభజనను పూర్తి చేయాల్సి ఉంది. ఏపీ భవన్‌కు సంబంధించి కూడా పూర్తి స్థాయిలో సమస్య పరిష్కారం కాలేదు. షెడ్యూల్ 9లోని 91 సంస్థలలో 68 సంస్థలపై ఏకాభిప్రాయం వ్యకనతమైంది. ఈ సంస్థలను ఒకేసారి విభజించాలన్న ఏపీ కోరిక నేపథ్యంలో జాప్యం నెలకొంది. రెండు రాష్ట్రాలు పరస్పరం సహకరించుకొని ఏకాభిప్రాయం వ్యకనతం చేయని పక్షంలో చట్టం ద్వారా అధికారాల మేరకు ఆదేశం ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వానికి అధికారం ఉంది. ఇలాగే గతంలో హోంశాఖ ఉన్నత విద్యామండలి విభజన విషయంలో ఉత్తర్వులు ఇచ్చింది. విభజన చట్టంలో పొందుపర్చిన అంశాలపై కూడా పీటముడి వీడటంలేదు. ఏపీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్, సింగరేణి కాలరీస్, అప్పుల విభజనతోపాటు ఉమ్మడి సంస్థలలోని వివిధ కేంద్ర ప్రాయోజిత పథకాలకు చెల్లింపులు, నగదు నిల్వల పంపిణీ, విభజన, విదేశీ ఆర్థిక సంస్థల నిధులతో నిర్మించిన ప్రాజెక్టుల రుణాలు, బియ్యం సబ్సిడీలలో భాగంగా తెలంగాణ పౌరసరఫరాలసంస్థ ఏపీ పౌరసరఫరాల సంస్థకు నగదు క్రెడిట్ వంటి అంశాలలో సమస్యలు పరిష్కారానికి నోచడంలేదు. ఆదేవిధంగా పన్ను రాయితీలు, విద్యా సంస్థల ఏర్పాటు, ఇతర ఆర్థికపరమైన అంశాలపై తెలంగాణ ప్రభుత్వం స్పష్టత కోరుతోంది. లేని పక్షంలో గడువు ముగిసే ఎదురయ్యే పరిణామాలపై తాజాగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రధాని మోదీతో చర్చల్లో భాగంగా ప్రస్తావించారు. కాగా గతంలో జరిగిన దక్షిణాది రాష్ట్రాల జోనల్ కమిటీ సమావేశంలో ఎటూ తేలకుండానే ముగించిన ఎజెండాతోపాటు, కొత్తగా పలు అంశాలను చేర్చి సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ కోరుతోంది. అయితే కేంద్రం తాజాగా బడ్జెట్ రూపకల్పన, ఆయోధ్య ఆలయం ప్రారంభోత్సవం, ఆ తర్వాత బడ్జెట్ సమావేశాల బిజీలో ఉంది. దీని తర్వాత పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే పరిణామాలు మెండుగా ఉండటంతో తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే కొంత సమాచారంతో కేంద్ర హోంశాకు నివేదించింది. అయినప్పటికీ ఇప్పట్లో విభజన సమస్యలపై కేంద్రం సమావేశం ఏర్పాటు చేసే పరిస్థితులు లేవని సమాచారం. వచ్చే జూన్‌లోగా సమస్యలు తీరని పక్షంలో చట్ట సవరణ అనివార్యం కానుంది. ఈ నేపథ్యంలో ఇరు తెలుగు రాష్ట్రాలు చొరవ చూపితేనే ఆయా సమస్యలు తీరే అవకాశం ఉందని రాజ్యాంగ నిపుణులు సలహా ఇస్తున్నారు.

# వైఎస్సార్సీ, టిడిపి

>>ప్రభవిస్తుందని, రాష్ట్ర ప్రజలకు న్యాయం జరగాలని విభజన హామీలు నెరవేర్చడానికి తాను అడుగుపెట్టానని అన్నారు. మళ్లీ రైతు రాజ్యాం రావాలన్నా, రైతులకు రుణమాఫీ జరగాలన్నా ఒక కాంగ్రెస్ పార్టీ వల్లనే సాధ్యమవుతుందని ఆమె స్పష్టం చేశారు. అన్ని వైపుల నుండి నాపై దాడి మొదలుపెట్టారని, ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెట్టే పార్టీలో తాను ఎప్పుడు చేరబోనని వైఎస్సార్ ఆశయాలను నిలబెట్టే పార్టీ ఒక కాంగ్రెస్ పార్టీ అని ఆమె తెలిపారు. ఇప్పుడున్నది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కాదని ఆమె పేర్కొన్నారు. నా సొంత వాళ్లు అనుకుని 3200 కిలోమీటర్లు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పాదయాత్ర చేశానని, వైసిపిని నా భుజాల మీద వేసుకుని మనసు పెట్టి పనిచేశానని అన్నారు. వైఎస్సార్ కోసం నా రక్తం, నా చెమటను దారపోశానని అన్నారు. ఇప్పుడు అవేమి కానరాక నేను కాంగ్రెస్ పార్టీలో చేరానని వైసీపీ వాళ్ళు నా మీద దాడి చేస్తున్నారని, నా మీద ఎన్ని రకాలు దాడులు చేసినా భయపడనని నేను రాజశేఖర్‌రెడ్డి బిడ్డనని ఆమె పేర్కొన్నారు. మీకు చేతనైంది చేసుకోండి, నేను రెడీ, యుద్ధానికైనా మా కార్యకర్తలు రెడీ, నేను పోరాటం చేసి అయిన రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులు, హోదా తీసుకురావడానికి శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. విశాఖస్టీల్ ప్లాంట్‌ని కేంద్ర ప్రభుత్వం అమ్మడానికి చూస్తుందని, అందులో ఉద్యోగాలు కూడా ఉండవని, ఆంధ్ర రాష్ట్రానికి పోలవరం రావా లని, వైఎస్సార్ బిడ్డ ఉంటుందని ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో అడుగుపెట్టిందని ఆమె తెలిపారు. జగన్ యువత కోసం నిప్పు కారిడార్ ఇస్తాది వరకు మొదలైంది, వెలిగొండ ప్రాజెక్టు పూర్తి యిందా, జిల్లాకు ఒక ఎయిర్‌పోర్టు అన్నారు.. దానికి ఒక పేరు పెట్టారు.. బోయింగ్ విమానాలు తిప్పుతున్నారా అవి ఏమయ్యాయి, గాలికి పోయాయా అని షర్మిల ఎద్దేవ చేశారు. జగన్ వైఎస్సార్ వారసుడు ఎలా అవుతాడు. వైఎస్సార్ ఉన్నప్పుడు రైతులకు ఎన్నో సబ్సిడీలు ఉన్నాయి, ఇప్పుడు ఉన్నాయా, వైఎస్సార్ పాలనకు, జగనన్న పాలనకు నక్కకి నాగలోకానికి ఉన్నంత తేడా ఉంది. జాబ్ క్యాలెండర్ అన్న జగనన్న మాటలు ఏమ య్యాయి. 30వేల టీచర్ ఉద్యోగాలు ఏమ య్యాయి. ఏపీలో (గ్రూప్)-1 ఉద్యోగానికి ఎవరు అర్హులు కారా, మాట ఇస్తే మాట తప్పని మడమ తిప్పని నేత వైఎస్సార్ అని ఆమె పేర్కొన్నారు. మద్యపాన నిషేధం అన్న జగనన్న పూర్తి మద్యపాన నిషేధం చేయకుండా ఓట్లు ఎలా అడుగుతున్నారు అని ప్రశ్నించారు. గంగవరం పోర్టు ప్రభుత్వం చేతుల్లోకి రాకుండా చేశారని, వైఎస్సార్ ఉంటే 30 ఏళ్లకు ప్రభుత్వం చేతుల్లోకి వచ్చిఉండేదని తెలిపారు. గంగవరం పోర్టు అమ్మగా వచ్చిన 600 కోట్లతో మిగతా పోర్టులు అభివృద్ధి చేశామని సిగ్గు లేకుండా సభల్లో చెప్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో పాలన ఎలా ఉందో చూస్తున్నారని, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని, వైసీపీ, టీడీపీ పార్టీలు బీజేపీ తొత్తులుగా మారాయని అన్నారు. ఒక ఎంపీ సీటు కూడా బీజేపీకి ఏపీలో రాకపోయినా రాష్ట్రప్రజలను బానిసలుగా చూస్తున్నారని ఆమె విమర్శించారు. బీజేపీ మతతత్వ పార్టీ కాబట్టి వైఎస్సార్ బీజేపీని పూర్తి వ్యతిరేకించారని, జగనన్న మాత్రం బీజేపీకి తొత్తుగామారారని ఆమెఆరోపించారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఏపీకి ప్రత్యేక హోదా, విశాఖ స్టీల్ ప్లాంటు, నిరుద్యోగులకు ఉద్యోగాలు, రైతు రాజ్యాం తీసుకొస్తానని ఈ సందర్భంగా ఆమె హామీ ఇచ్చారు. రైతు రుణమాఫీ జరగాలంటే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అని అన్నారు. వైఎస్సార్ పార్టీని, తెలుగుదేశం పార్టీని ఎదుర్కొనడానికి తాను సిద్ధమేనని అన్నారు.

# ప్రధాన రహదారుల విస్తరణ

>> విజయవాడ బెంచి సర్కిల్ వద్ద పశ్చిమ వైపుకు మూడు లైన్ల ఫ్లైవోవరుకు సంబంధించిన ప్రతిపాదనను కేంద్రం దృష్టిలో పెట్టినట్లు తెలి పారు. విజయవాడలో శరవేగంగా పెరుగుతున్న ట్రాఫిక్ కోసం బైపాస్ రోడ్డు నిర్మాణం జరుగ వలసివుందన్నారు. విజయవాడలో 78కిలో మీటర్లుకు రింగ్‌రోడ్డు నిర్మాణం చేపట్టాల్సి వుంద న్నారు. అందులో భాగంగానే ఎన్‌హెచ్-5, ఎన్‌హెచ్-16ని కలుపుతూ కృష్ణానదిపై వంతె నను తొలిదశలో నిర్మించాల్సి వుందన్నారు. వెనుకబడిన రాయలసీమ జిల్లాలలోని ప్రాంతా లకు కనెక్టవిటీని ఏర్పాటుచేసి బెంగుళూరు- విజయ వాడ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌ను భారతీయ మాల తొలిదశలో చేపట్టాల్సి వుందన్నారు. కొడికొండ చెక్‌పోస్టు, పులివెందుల, ముద్దనూరు మీదుగా రహదారి నిర్మాణం జరుగుతుంద న్నారు. రహదారుల అభివృద్ధి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందన్నారు. కేంద్ర సహకారంతో పాటుగా రాష్ట్ర ప్రభుత్వం భాగస్వామ్యమవుతుందన్నారు. కేంద్రానికి జాతీయరహదారుల నిర్మాణానికి సంబంధించి స్థానికంగా ఎదురయ్యే సమస్యల పరిష్కారంతో పాటుగా, భూసేకరణలో రాష్ట్రప్రభుత్వం పూర్తి సహకారాన్నిస్తుందని తెలిపారు. వీలైనంత త్వరగా ఆయా ప్రాజెక్టులు చేపట్టి సకాలంలో పూర్తి చేయాలని కేంద్రాన్ని కోరినట్లు ముఖ్య మంత్రి జగన్ వివరించారు. రహదారుల అభివృద్ధి గత ప్రభుత్వహయంలో మందకొండిగా సాగింది. 2013-14లో రోజుకు 12కిలో మీటర్లు మాత్రమే రహదారుల నిర్మాణం జరిగిందన్నారు. రాష్ట్రంలో 6880కిలో మీటర్లు మేరకు జాతీయ రహదారుల విస్తరణ పెరిగిందని సిఎం జగన్ తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో నాలుగులైన్ల రహదారి కనెక్టవిటీ కోసం రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనకు కేంద్ర ఆమోదం లభించిన క్రమంలో పనుల ప్రారంభానికి అవసరమైన నిధులు, పరిపాలన అనుమతులు తదితరంశాలపై అధికారులు పూర్తి స్థాయిలో శ్రద్ధపెట్టాలన్నారు. ప్రతిపాదిత పనులు టెండరు స్థాయిని దాటి నిర్మాణ పనులు పూర్తి కావాలన్నారు.

రాజమండ్రి - రంపచోడవం- కొయ్యూరు, -అరకు- బౌదారా- విజయనగరం రహదారుల అనుసంధానం చేస్తూ నిర్మించేందుకు కేంద్రం అనుమతించిందన్నారు. తూర్పు గోదావరి, విశాఖ పట్టణం, విజయనగరం జిల్లాలోని సుదూర గిరిజన ప్రాంతాలను కలిపే సుమారు 380కిలో రెండు లైనుల రహదారి నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపిందన్నారు. అధికారులు రోడ్ల నిర్మాణానికి వీలుగా అన్ని పరిస్థితులను చక్క దిద్దుతున్నారు. రాష్ట్రంలో నిర్మాణ ప్రతిపాదనలో వున్న జాతీయ రహదారులు, రవాణా వ్యవస్థ పటిష్ట తదితరంశాలపై సీఎం జగన్ అధికారులకు కీలకాదేశాలను జారీ చేసారు. ప్రతి రోజూ 30కిలోమీటర్లు రహదారుల నిర్మాణం జరుగుతోందన్నారు. ప్రాజెక్టుల కోసం భిన్న మార్గాల్లో నిధులు సేకరించడంతో పాటుగా, టి పి టి (టోల్-నిర్వాహణ-బదిలీ) పద్ధతిలో ప్రాజెక్టులు చేపడుతున్నట్లు వివరించారు. టీఓటీ ప్రక్రియలో తొలుత 682కిలో మీటర్లుకు సంబంధించి 30ఏళ్ళకుగాను రూ.10కోట్లు ఆదాయం లభించడం జరిగింద న్నారు. వీటిల్లో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 442 కిలో మీటర్ల రహదారుల్లో 375కిలో మీటర్లు పొడవైన ఆరు రహదారులు మన రాష్ట్రంలో ఉన్నాయన్నారు. దేశవ్యాప్తంగా నిర్మాణం చేపట్టిన 7600ల కిలోమీటర్లు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేలను రూ.3.3లక్షల కోట్లుతో చేపట్టారన్నారు. అందులో మన రాష్ట్రంలో రోడ్లు ఉన్నాయన్నారు. రహదారుల కనెక్టివిటి వల్ల ఆర్థికరంగం శరవేగంగా అభివృద్ధి చేందుతుందన్నారు.

అయిదు ప్రధాన పోర్టులకు నేషనల్ హైవేలను అనుసంధానించే విధంగా 400కిలోమీటర్లు మేరకు 25 రహదారులను నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలను రూపొందించి నట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వెల్లడించారు. ఈ రహదారుల నిర్మాణం వల్ల పోర్టులకు పారిశ్రామికరంగం ఏర్పడుతుందన్నారు. విశాఖ పట్టణం నుంచి విజయనగరం జిల్లా బోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వరకు బీచ్ రోడ్డును అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. కార్యనిర్వాహక రాజధానిగా అభివృద్ధి చేయాలనుకుంటున్న క్రమంలో ఈ రహదారి నిర్మాణం అవసరమన్నారు, రాష్ట్రంలో జాతీయ రహదారుల అభివృద్ధి, నూతనంగా అనుసంధాన రహదారుల నిర్మాణం తదితరంశాలపై సీఎం జగన్మోహనరెడ్డి అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు. రాష్ట్ర పారిశ్రామికరంగంలో అభివృద్ధి చెందాలంటే పటిష్టమైన రవాణా వ్యవస్థ ఉండాలన్నారు, రాష్ట్రంలో రవాణా వ్యవస్థను తీర్చిదిద్దుకోవడం ప్రాధాన్యతంశంగా ప్రభుత్వం గుర్తించింద న్నారు. గత ప్రభుత్వ హయంలో రాష్ట్రంలో రహదారుల నిర్మాణం విషయంలో పురోవృద్ధి జరుగలేదన్నారు. రవాణా వ్యవస్థపూర్తిగా నిర్లక్ష్యం చేయబడిందన్నారు. తమ ప్రభుత్వ హయంలో జాతీయరహదారుల నిర్మాణం కేంద్ర సహకా రంతో సహకారంతో వేగవంతంగా జరుగుతుంద న్నారు. ఇప్పటికే రాష్ట్రంలో కొత్తగా జాతీయ రహదారుల అభివృద్ధికి సంబంధించిన అనేక ప్రతిపాదనలను కేంద్రానికి పంపినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో సంబంధిత పనులకు అనుమతి, నిధుల

## వారం - వర్జ్యం

తేది : 28-01-2024, ఆదివారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయణం
హేమంత ఋతువు, బహుళపక్షం
ఇ.తదియ ఉ.6.11, మఖ మ.3.52
వ.రా.12.53-2.42
దు.సా.4.33-5.18, రాహు కాల
శుభసమయం ఉ.7.10-7.50
రాహుకాలం-సా.4.30-6.00 వరకు

## వారఫలాలు

**మేషం:** కార్యాలయంలో అధికారుల మందలింపులు తప్పకపోవచ్చు. ఆభరణాల కొనుగోలు చేస్తారు.

**వృషభం:** స్థిరాస్తులకు సంబంధించిన వ్యవహారాలలో అనుకూలమైన వార్తలు వింటారు. వస్త్రకొనుగోలు.

**మిథునం:** మీరు చెప్పిన పనికి ఎదుటి వారి నుండి ప్రతిస్పందన బాగుంటుంది. ధనలాభ సూచన.

**కర్కాటకం:** ప్రకటనలు, మీడియాకు సంబంధించిన అంశాలు అనుకూలంగా ఉంటాయి.

**సింహం:** ఇరుగుపొరుగు వారితో వివాదాలు తప్పకపోవచ్చు. కొన్ని పనులు వాయిదా వేయడం మంచిది.

**కన్య:** నిదానమే ప్రధానమన్న సూక్తిని గుర్తుంచుకోండి. పోదుపు నియమాలు పాటిస్తారు.

**తుల:** పెద్దలతో శ్రమిస్తారు. కార్యాలయంలో ఉన్నతాధికారుల మెప్పు పొందుతారు.

**వృశ్చికం:** సంతాన విద్యా విషయ వ్యవహారాల పట్ల ఎక్కువ ఆసక్తిని కనబరుస్తారు. వైద్యదర్శనం.

**ధనుస్సు:** తల్లితరుపు బంధువులకు సహాయాన్ని అందిస్తారు. ధనం ఖర్చు విషయంలో చాలా జాగ్రత్త.

**మకరం:** అనుకూలమైన వాతావరణంలో ఆనందంగా కాలం గడుపుతారు. వస్తులాభం.

**కుంభం:** నిష్కారణ భయం వేధిస్తుంది. ఐమాత్యులు పరిశీలించుకొంటారు.

**మీనం:** చేసిన చిన్న సహాయాన్ని భూతద్దంలో చూపించే పరిస్థితులు అధికమవుతారు. వాహన యోగం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కౌర, హైదరాబాద్

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:27/01/24

DAY - SINGAM SERIES Dr No:223
1st Prize Rs.100000/- 819715
2nd Prize Rs.7000/- 50778
3rd Prize Rs.3500/-
06444 11834 15766 35885 40717
51927 54542 61506 93254 94493
4th Prize Rs.200/-
0850 1112 2240 4681 4839 5906 6429
6956 9397 9838
5th Prize Rs.100/-
2837 3647 4703 5410 6337 6899 7778
8178 8883 9981
6th Prize Rs.50/-
0060 1524 2850 4594 5733 7930 8806
0072 1740 2969 4596 5636 7933 8867
0095 1818 3126 4732 5880 7946 9103
0391 1827 3174 5095 6023 7970 9177
0477 1889 3405 5114 6347 8055 9260
0493 1993 3607 5211 6383 8082 9309
0581 2081 3632 5224 6443 8122 9390
0657 2103 3750 5275 6445 8176 9420
0715 2186 3811 5333 6716 8324 9492
0896 2198 3851 5397 7066 8386 9751
0998 2308 4005 5537 7227 8463
1078 2313 4274 5663 7348 8475
1091 2525 4379 5681 7675 8698
1209 2635 4392 5685 7726 8727
1214 2833 4508 5730 7866 8798

DAY - KUIL SERIES Dr No:223
1st Prize Rs.100000/- 272797
2nd Prize Rs.7000/- 47709
3rd Prize Rs.3500/-
13824 26109 33222 49285 63729
67056 74360 83415 94214 97513
4th Prize Rs.200/-
1086 2821 3047 4330 4907 5072 5401
5795 7713 7850
5th Prize Rs.100/-
0152 0202 2872 3797 5097 5586 6658
7119 7204 7441
6th Prize Rs.50/-
0130 1959 3793 4791 6155 7422 8992
0214 2124 3946 4798 6386 7853 9085
0412 2353 4161 4807 6422 7855 9304
0462 2387 4178 4862 6572 7864 9312
0566 2570 4183 4879 6608 7970 9588
0637 2743 4185 4935 6627 8043 9681
0641 2970 4196 4956 6790 8064 9731
0787 3044 4312 5172 6886 8387 9772
0948 3121 4395 5226 6896 8437 9960
1056 3226 4448 5325 6941 8482 9968
1413 3252 4454 5581 7005 8545
1415 3330 4562 5600 7109 8662
1426 3507 4682 5735 7131 8805
1760 3525 4763 5988 7253 8812
1818 3693 4764 6052 7401 8865

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:27/01/24

DAY - ROSA SERIES Dr No:223
1st Prize Rs.100000/- 193429
2nd Prize Rs.7000/- 91880
3rd Prize Rs.3500/-
00261 30260 65163 67707 70337
71293 78345 93934 94593 96375
4th Prize Rs.200/-
0557 1161 2471 4281 4779 5020 5270
5533 6585 9758
5th Prize Rs.100/-
1257 2101 2133 4327 5604 5862 6624
8603 8672 9145
6th Prize Rs.50/-
0143 2031 3089 4929 6052 7543 8804
0280 2143 3213 4990 6091 7665 8977
0312 2170 3297 4995 6169 7765 9055
0320 2246 3577 5036 6250 7817 9162
0373 2369 3761 5164 6373 7838 9279
0376 2433 3795 5259 6543 7942 9504
0626 2470 3895 5372 6785 8026 9585
0813 2487 4001 5399 7044 8131 9645
1066 2547 4043 5438 7195 8239 9656
1106 2575 4372 5445 7275 8369 9667
1132 2603 4451 5539 7327 8597
1321 2640 4458 5767 7330 8605
1355 2690 4513 5807 7484 8611
1509 2757 4740 5840 7518 8705
1567 3020 4795 5864 7539 8723

DAY - DEAR SERIES Dr No:223
1st Prize Rs.100000/- 431772
2nd Prize Rs.7000/- 71748
3rd Prize Rs.3500/-
09678 20689 23235 26044 41490
44228 77365 82866 89449 99943
4th Prize Rs.200/-
0431 0621 2243 2849 2904 6914 7659
7671 7983 8672
5th Prize Rs.100/-
0216 0613 0620 3801 4536 4958 6590
6886 7024 8528
6th Prize Rs.50/-
0237 1687 3270 4858 5928 7387 8724
0445 1720 3340 4943 6018 7452 8742
0632 1762 3389 4967 6117 7760 8775
0656 1811 3562 5025 6499 7889 8866
0694 1872 3657 5083 6541 8168 8896
0775 1891 3708 5130 6609 8187 9241
0808 2044 3713 5145 6683 8243 9396
0860 2067 3746 5256 6732 8317 9713
1002 2201 3863 5362 6813 8318 9807
1039 2266 4032 5420 6945 8325 9970
1351 2294 4076 5462 6969 8338
1369 2632 4144 5485 7006 8502
1455 2833 4353 5493 7011 8510
1472 3143 4456 5531 7017 8546
1475 3205 4720 5849 7262 8610

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:27/01/24

DAY - THANGAM SERIES Dr No:223
1st Prize Rs.100000/- 532355
2nd Prize Rs.7000/- 78753
3rd Prize Rs.3500/-
01927 09622 16821 29618 43991
54732 54913 71208 81796 99907
4th Prize Rs.200/-
0219 0925 1538 1871 2806 4040 6298
8401 8902 9120
5th Prize Rs.100/-
2580 4225 4733 5986 6572 6788 7828
8755 8776 9627
6th Prize Rs.50/-
0005 1280 2935 3996 5981 8074 8276
0037 1378 3153 4084 6185 8138 9389
0040 1414 3196 4224 6224 8406 9439
0125 1651 3235 4287 6255 8450 9498
0152 1747 3363 4393 6326 8613 9659
0162 1791 3364 4455 6690 8629 9711
0190 1899 3370 4634 7093 8651 9748
0248 2257 3385 4747 7122 8716 9823
0459 2282 3418 5080 7356 8782 9890
0498 2287 3497 5349 7480 8862 9937
0674 2374 3522 5504 7525 8961
0763 2479 3803 5623 7529 9057
0874 2694 3836 5785 7616 9069
1026 2847 3857 5810 7858 9076
1253 2892 3883 5885 8030 9273

DAY - VAIRAM SERIES Dr No:82
1st Prize Rs.50000/- 697631
2nd Prize Rs.7000/- 10542
3rd Prize Rs.3500/-
07513 23601 30486 39258 57217
71363 74047 86118 88382 90348
4th Prize Rs.200/-
0284 1409 2209 2357 2366 3152 3193
3679 4331 4648
5th Prize Rs.100/-
0101 0819 1617 3740 3892 4615 5816
7929 8189 8980
6th Prize Rs.50/-
0083 1755 3709 4958 5800 6623 8279
0184 1835 3757 4961 5810 6901 8433
0649 1846 3844 5067 5878 6919 8634
0689 1858 3896 5097 5990 6963 8912
0889 2036 3943 5165 6032 6965 8957
0932 2420 3981 5320 6063 6983 9078
1010 2439 3997 5403 6103 7147 9518
1041 2756 4183 5407 6177 7161 9526
1133 2825 4202 5419 6264 7266 9571
1207 2846 4229 5441 6351 7490 9588
1282 3050 4272 5466 6403 7543
1450 3178 4349 5485 6479 7632
1559 3196 4611 5684 6498 7823
1609 3216 4823 5753 6531 8225
1729 3519 4912 5776 6554 8235

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:27/01/24

DAY - NALLANERAM SERIES Dr No:223
1st Prize Rs.50000/- 761473
2nd Prize Rs.7000/- 89631
3rd Prize Rs.3500/-
20488 21209 21368 37209 55653
61715 64042 70517 79056 92351
4th Prize Rs.200/-
1514 1973 2467 3970 5163 6565 6813
7670 7751 8776
5th Prize Rs.100/-
0261 2396 4397 4453 4613 5232 6285
7598 7610 9682
6th Prize Rs.50/-
0010 1654 3538 5028 6625 7775 9386
0026 1849 3604 5060 6710 7852 9412
0137 1965 3665 5158 6763 8004 9572
0257 2007 3701 5283 6768 8093 9604
0372 2023 3733 5497 6789 8615 9616
0530 2157 3862 5583 7036 8639 9856
0563 2325 3897 5731 7108 8722 9864
0569 2536 3999 5826 7215 8742 9902
0629 2567 4139 6060 7254 8839 9915
0632 2648 4157 6155 7336 8896 9930
0764 2788 4198 6201 7384 8912
0776 2846 4529 6265 7386 8926
0819 2924 4681 6429 7432 9102
1162 2934 4830 6543 7586 9123
1480 3173 4828 6596 7679 9346

DAY - MANI SERIES Dr No:82
1st Prize Rs.50000/- 929327
2nd Prize Rs.7000/- 36163
3rd Prize Rs.3500/-
17127 39464 43603 47754 54965
61669 67722 73023 74306 97662
4th Prize Rs.200/-
0636 1252 2754 3085 3252 7556 8675
9188 9329 9881
5th Prize Rs.100/-
1799 2843 3229 4159 4165 5800 7410
8085 8236 9524
6th Prize Rs.50/-
0161 1357 3138 4852 5775 7762 9367
0260 1376 3181 4910 5818 7857 9389
0386 1382 3447 5011 5936 7981 9459
0459 1539 3464 5017 5945 8047 9573
0555 1961 3475 5079 5948 8099 9768
0634 1999 3838 5193 6018 8237 9827
0668 2010 3895 5221 6675 8256 9898
0777 2074 3921 5242 6766 8386 9937
0804 2127 4097 5403 6776 8659 9946
0935 2254 4362 5518 6825 8694 9977
1096 2395 4389 5537 7047 8770
1212 2750 4520 5542 7218 8788
1241 2863 4557 5620 7270 8929
1242 2898 4637 5740 7508 9253
1277 3181 4817 5772 7522 9276

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:27/01/24

DAY - KUMARAN SERIES Dr No:223
1st Prize Rs.50000/- 352944
2nd Prize Rs.7000/- 78137
3rd Prize Rs.3500/-
18760 27011 28255 30053 60532
65595 74891 79641 89196 97379
4th Prize Rs.200/-
3240 3751 4476 5251 5588 6029 7539
9150 9331 9471
5th Prize Rs.100/-
0197 0257 0262 2851 3968 4037 4365
4648 5858 8549
6th Prize Rs.50/-
0024 1797 3076 4603 6282 7512 9317
0192 1831 3137 4783 6435 7584 9330
0314 2039 3256 4902 6473 7699 9336
0633 2161 3280 5114 6479 7712 9581
0720 2277 3306 5387 6795 8005 9630
1051 2291 3312 5389 6919 8108 9645
1189 2341 3721 5556 6991 8352 9725
1359 2348 3776 5717 7025 8354 9750
1467 2444 3814 5796 7049 8500 9798
1514 2609 3866 5883 7076 8765 9988
1580 2762 3900 6074 7166 8787
1624 2780 3949 6092 7244 8917
1648 2798 4185 6101 7290 9037
1769 2994 4243 6197 7341 9145
1793 2996 4298 6274 7404 9245

DAY - VISHNU SERIES Dr No:223
1st Prize Rs.50000/- 643743
2nd Prize Rs.7000/- 75332
3rd Prize Rs.3500/-
07710 37117 39145 56900 60281
60385 72309 74867 77003 99373
4th Prize Rs.200/-
1240 3426 4404 4442 5331 8565 8924
9447 9800 9961
5th Prize Rs.100/-
0181 1018 3417 4293 4509 6171 6751
6826 7172 8773
6th Prize Rs.50/-
0058 1465 2706 3883 5819 7534 9149
0096 1607 2850 3968 5914 7545 9170
0308 1743 2854 3974 5953 7648 9186
0373 1764 2859 4001 6136 7828 9189
0625 1765 3092 4075 6213 8252 9194
0747 1886 3107 4204 6259 8291 9516
0749 1892 3159 4398 6441 8300 9548
0788 1992 3400 4452 6447 8696 9601
0833 2023 3502 4546 6512 8742 9602
0844 2095 3587 4813 6588 8778 9939
0973 2331 3613 4872 6817 8902
1096 2398 3648 5189 6966 8928
1164 2515 3733 5299 7115 8931
1269 2537 3795 5380 7249 9009
1413 2554 3808 5384 7340 9088

SWARNALAKMI LION GOLD SATURDAY
DrawDate on:27/01/24

SWARNALAKMI SERIES Dr No:223
1st Prize Rs.50000/- 843200
2nd Prize Rs.7000/- 65955
3rd Prize Rs.3500/-
15206 19463 21434 32670 43849
54374 54946 76456 87550 98407
4th Prize Rs.200/-
1115 2465 3421 3756 3826 4348 4735
5011 6978 8983
5th Prize Rs.100/-
0067 2122 2259 2447 3482 4002 4740
5900 8406 9853
6th Prize Rs.50/-
0039 1444 3098 4226 5856 7015 8935
0105 1573 3128 4309 5938 7118 9081
0362 1638 3199 4325 5977 7248 9216
0400 1649 3201 4464 5986 7287 9277
0481 1690 3204 4780 6028 7327 9294
0720 1893 3205 4775 6041 7402 9463
0810 1906 3383 4854 6075 7551 9543
0827 2007 3395 4883 6093 8004 9651
0878 2367 3479 5176 6101 8041 9765
0911 2462 3548 5258 6302 8234 9931
1091 2651 3754 5388 6446 8490
1146 2707 3827 5460 6520 8519
1317 2769 3950 5520 6817 8697
1422 2838 3954 5577 6839 8798
1428 2893 4004 5667 6959 8854

DAY - LION SERIES Dr No:82
1st Prize Rs.50000/- 475124
2nd Prize Rs.7000/- 31537
3rd Prize Rs.3500/-
18478 18886 29828 42118 53268
53686 64726 75989 86702 97347
4th Prize Rs.200/-
0346 1162 3258 5586 5931 7069 7377
7798 9612 9958
5th Prize Rs.100/-
2133 2710 2825 4383 4589 4611 6171
6853 8492 9501
6th Prize Rs.50/-
0418 1719 3179 4529 5980 7421 8854
0437 2030 3242 4593 6013 7483 8939
0458 2040 3369 4856 6495 7515 9204
0475 2076 3446 4984 6589 7571 9330
0825 2115 3449 5180 6872 7695 9514
0951 2210 3513 5231 7101 7707 9568
1063 2400 3539 5256 7102 7754 9581
1064 2462 3584 5346 7123 7807 9605
1241 2488 3694 5365 7166 7812 9878
1348 2585 3752 5574 7170 7841 9899
1385 2634 3844 5785 7185 7928
1418 3014 3911 5725 7214 8037
1548 3031 3927 5741 7307 8223
1598 3104 4172 5773 7376 8525
1634 3108 4203 5910 7378 8642

# చారిత్రక సంపదను భవిష్యత్తు తరాలకు అందుబాటులో ఉంచుతాం: మంత్రి రోజా

## బాపు మ్యూజియంలో లేజర్ షో మరియు సౌండ్ అండ్ లైట్ షో ప్రారంభించిన మంత్రి




బాపు మ్యూజియంలో లేజర్ షోను ప్రారంభిస్తున్న మంత్రి రోజా, బాపు మ్యూజియం

**విజయవాడ జనవరి 27 ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రజలకు గత చరిత్రను అత్యంత సాంకేతిక విజ్ఞానంతో వివరించే ప్రయత్నం ఏపీ ప్రభుత్వం ప్రయోగత్మకంగా కృషి చేస్తోందని పర్యాటక, సాంస్కృతిక, యువజన, క్రీడలు మరియు పురావస్తు ప్రదర్శన శాలల శాఖామాత్యులు శ్రీమతి ఆర్ కె రోజా. అన్నారు.అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన మ్యూజియంగా బాపూ పురావస్తు ప్రదర్శనశాల. సందర్శకులకు వారసత్వ విజ్ఞానం, చారిత్రకు అంశాలను వివరించడమే లక్ష్యం, పర్యాటకకులను ఆకర్షించేలా అంబేద్కర్ స్మృతివనం, వాపు మ్యూజియం, భవానీ ఐలాండ్, గతంలో ఎప్పుడూ లేని విధంగా అభివృద్ధి రాష్ట్రంలో ప్రభుత్వం తీర్చిదిద్దిందన్నారు. దేశంలోనే గొప్ప వారసత్వ నిలయంగా ఆంధ్రప్రదేశ్ విరాజిల్లుతోందని. ఇందుకు విజయవాడలోని బాపు మ్యూజియమే నిదర్శనమే పర్యాటక, సాంస్కృతిక, రోజా అన్నారు. రాష్ట్ర పురవాస్తు ప్రదర్శనశాలల శాఖ ఆధ్వర్యంలో శ్రీ పింగళి వెంకయ్య గ్యాలరీ (విక్టోరియా హాల్), బాపు మ్యూజియం నందు లేజర్ షో మరియు సౌండ్ అండ్ లైట్ షోను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఆర్ కె రోజా మాట్లాడుతూ చరిత్ర గొప్పతనాన్ని తెలుసుకోవాలంటే కచ్చితంగా బాపు మ్యూజియానికి రావాలని అన్నారు. సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తోన్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి కనిపిస్తోందన్నారు. అత్యంత ప్రసిద్ధి చెందిన పురావతనమైన బాపు మ్యూజియాన్ని జగనన్న ప్రభుత్వంలోనే అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఘన చరిత్ర కలిగిన బాపు మ్యూజియంలో భావితరాలకు చాలా అవసరమైన గొప్ప చరిత్రను టెక్నాలజీ ఉపయోగించి నిక్షిప్తంచేయడం జరిగిందన్నారు. విజయవాడలో అంబేద్కర్ భారీ విగ్రహం, బాపు మ్యూజియం, భవా ని ఐలాండ్ వంటి పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేశామని మంత్రి చెప్పారు. ఈ సందర్భంగా ఎంపీ నాని మాట్లాడుతూ చారిత్రక వారసత్వ సందపకు విజయవాడ కేంద్రమన్నారు. బాపు మ్యూజియంలో లేజర్ షో మరియు సౌండ్ అండ్ లైట్ షోను ప్రారంభించడం ఆనందంగా ఉందని. రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనలో పార్యటకం మరింత అభివృద్ధి చెందుతోందని తెలిపారు. అనంతరం బాపుమ్యూజియంలో ప్రాక్, చారిత్రక గ్యాలరీ, బుద్ధ జైన్ గ్యాలరీ, హిందూ శిల్పకళా గ్యాలరీ, ఆయుధాలు కవచాలు గ్యాలరీని రోజా పరిశీలించారు. అనంతరం మహాత్మగాంధీ, పింగళి వెంకయ్య విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన లేజర్ షో మరియు సౌండ్ అండ్ లైట్ షోను మంత్రి వీక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా బోర్డు వైస్ చైర్మన్, విజయవాడ సెంట్రల్ శాసనసభ్యులు మల్లాది విష్ణు, విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని నాని, రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారు దేవులపల్లి అమర్, రాష్ట్ర ప్రదర్శనశాల శాఖ కమిషనర్ వాణి మోహన్, డిప్యూటీ డైరెక్టర్లు రామసుబ్బారెడ్డి పి.సురేష్ అసిస్టెంట్ డైరెక్టర్లు ఎస్ వెంకట్రావు శ్రీ కె నరసింహానాయుడు, ఇతర పురావసునత మరియు ప్రదర్శనశాలల శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎపి ఎన్జీఓ పేరు ఎపి ఎన్జీఓ జీఓగా మార్పు

**విజయవాడ జనవరి 27 ప్రభాతవార్త :** ఏపీ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (ఏపీఎన్జీఓ) పేరును ఏపి నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (ఏపీఎన్జీఓ జీఓ) గా మారుస్తూ చేసిన ప్రతిపాదనను ప్రభుత్వం ఆమోదించింది. గతేడాదిలో చేసిన తీర్మానం మేరకు అసోసియేషన్ పేరుమార్పునకు ప్రభుత్వానికి ప్రతిపాదన చేసింది. పేరు మార్పుతో నాన్ గెజిటెడ్ అధికారులే కాకుండా ఇకపై గెజిటెడ్ అధికారులకూ సభ్యత్వం లభించనుంది. విభాగాధిపతులు, దిగువన ఉండే కార్యాలయాల్లోని ఉద్యోగులకూ సభ్యత్వం ఇవ్వొచ్చు.

## ఇంజినీరింగ్ విద్యార్థిని ఆత్మహత్య

**విజయవాడ జనవరి 27 ప్రభాతవార్త ప్రతినిధి:** లక్కిరెడ్డి బాలిరెడ్డిఇంజినీరింగ్ కళాశాలలో ఇసిఇ రెండవ సంవత్సరం చదువుతున్న రోషిని అనే విద్యార్థిని కళాశాల హాస్టల్ గదిలో ఉరి వేసుకొని మరణించింది. కళాశాలకు సెలవును ప్రకటించిన యాజమాన్యం. చందర్లపాడు మండలం ముప్పాళ్ళ గ్రామానికి చెందిన విద్యార్థిని కళాశాల వద్దకు చేరుకున్న విద్యార్థిని తల్లిదండ్రులు, బంధువులు, విద్యార్థిని మృతిదేహాన్ని మైలవరం ప్రభుత్వ ఆసుపత్రికి పోస్ట్ మార్టం నిమిత్తం తరలిస్తుండగా అడ్డుకున్న విద్యార్థిని బంధువులు ఏం జరిగిందో చెప్పాలంటూ కళాశాల యాజమాన్యాన్ని ప్రశ్నించిన బంధువులు ఆత్మహత్య చేసుకుంటే వార్డెన్ పర్యవేక్షణ ఏది అంటూ ప్రశ్న విద్యార్థిని తల్లిదండ్రులు, బంధువుల ఆందోళన దిగారు.విద్యార్థిని ఆత్మహత్య బాధ్యత వహించాలని ఆందోళనకు దిగారు,వారు ఆందోళన కొనసాగుతున్న సందర్భంలో యాజమాన్యం, పోలీసులు వారి నచ్చచెప్పే ప్రయత్నం చేసారు.ఘటనపై పోలీసు కేసు నమోదైంది.

## 31 నుంచి ఫిబ్రవరి 6 వరకు బిఇడి కౌన్సెలింగ్

**విజయవాడ,జనవరి27, ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో ఈనెల31 నుంచి ఫిబ్రవరి 6వరకు బీఈడీ కౌన్సెలింగ్‌ను చేపడుతుంది.ఈ విషయాన్ని ఉన్నత విద్యామండలి కన్వీనర్ రామ్మోహనరావు తెలిపారు. గత ఏడాది జూలై 14న బీఈడీ ప్రవేశాలకు నిర్వహించే ఎడ్‌సెట్ ఫలితాలను విడుదల చేసారు. న్యాయ,సాంకేతిక సమస్యల కారణంగా కౌన్సిలింగ్ జరుగలేదు.ఈ క్రమంలో ఆరు నెలలు గడిచినా కౌన్సిలింగ్ నిర్వహించని దశలో కళాశాలల యాజమాన్యాలు న్యాయస్థానాన్ని ఆశ్రయించాయి. రాష్ట్ర వ్యాప్తంగా 411బీఈడీ కళాశాలలు ఉండగా, వీటిలో 34 వేలకుపైగా సీట్లున్నాయి.

## మెగా డీఎస్సీకోసం యువకుల ధర్నా

**విజయవాడ జనవరి 27 ప్రభాతవార్త ప్రతినిధి:** జగనన్నా మెగా డీఎస్సీ ఎక్కడా? అంటూ విజయవాడలో నిరుద్యోగుల దీక్షను చేపట్టారు మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను తక్షణమే విడుదల చేయాలంటూ విజయవడ ధర్నా చౌక్ వద్ద నిరుద్యోగుల దీక్ష చేపట్టారు.వారు తొలుత రాఘవయ్య పార్కు నుంచి నిరసన ర్యాలీ చేసారు. మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను తక్షణమే విడుదల చేయాలంటూ నినాదాలు చేసారు, స్దానిక అలంకార్ టాకీస్ సమీపంలో ధర్నా చౌక్‌కు చేరుకు న్నారు. ఆ చౌక్ వద్ద నిరుద్యోగులు దీక్ష చేపట్టారు. డీవైఎస్‌ఐ ఆధ్వర్యంలో 36 గంటల నిరసన దీక్షకు పిలుపునిచ్చారు. 10 లక్షల మంది డీఎస్సీ అభ్యర్ధులకు ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నాలుగేళ్లలో నోటిఫికేషన్ విడుదల చేయకపోవడంపై మండిపడ్డారు. జగనన్నా మెగా డీఎస్సీ ఎక్కడ? అంటూ ప్రశ్నించారు.

మంత్రి బొత్స సత్యనారాయణ మాటలు ఎవరూ నమ్మే పరిస్థితుల్లో లేరని ధ్వజమెత్తారు.



రంపచోడవరం ఐటిడిఏ ముందు దీక్షలు చేస్తున్న వెలుగు ఉద్యోగులు

## వైయస్ఆర్ క్రాంతి పథ ఉద్యోగులు నిరవధిక సమ్మె : ఐటిడిఏ ముందు దీక్షలు

**రంపచోడవరం- రాజవొమ్మంగి, జనవరి 27, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం ఐటిడిఏ ముందు వైయస్ఆర్ క్రాంతి పథం (వెలుగు) ఉద్యోగులు చేపట్టిన దీక్షలు శనివారంకురెండో రోజు చేరింది, సెర్ప్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, కారుణ్య నియామకాలను అమలు చేయాలంటూ పలు డిమాండ్లుతో నిరవదిక సమ్మెను చేపట్టారు. ముందుగా ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరేకు వినతిపత్రం ఇచ్చారు. ప్రస్తుతం సర్వే, ఆసరా కార్యక్రమాలు ఎక్కడికక్కడేనిలిచి పోయాయి, ఈకార్యక్రమంలో వెలుగు ఏపిడి శ్రీనివాసరావు, హెచ్ఆర్ ఏపియం అపర్ణ, ఏపియంలు దుర్గాప్రసాద్, ఆదినారాయణ, అప్పారావు, సూరయ్యమ్మ, శ్యాంబాబు, లక్ష్మిసుధాకర్, జేమ్స్, ఏడు మండలాలకు చెందిన సిసిలు పాల్గొన్నారు.

## లక్ష 30ఎకరాల పైచిలుకు భూ దోపిడీకి సిద్ధమైన జగన్

### ఎమ్మెల్యే ఆనం రామ నారాయణరెడ్డి ధ్వజం



**నెల్లూరు, జనవరి, ప్రభాతవార్త-వైద్యం:** రాష్ట్రవ్యాప్తంగా లక్ష ఎకరాలపై చిలుకు భూదోపిడీకి జగనమోహన్‌రెడ్డి సిద్ధమయ్యాడని మాజీమంత్రి, వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి తెలిపాడు. శనివారం శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు నగరంలోని వేణుగోపాలస్వామి కళాశాల మైదానంలో రా కదలి రా బహిరంగసభ ఏర్పాట్లను పరిశీలించేందుకు వచ్చి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటికే ఇసుక, సిలికా, మైనింగ్ క్వాడ్జ్‌లను ఎక్కడా కనిపించకుండా తంలించేశాడని ఆనం ఆరోపించాడు. మరోపైపు చీప్ లిక్కర్ ప్రజల ప్రాణాలు తీస్తూ, సొంత బ్రాండ్లు అమ్ముకుంటూ కోట్లకు కోట్లు దోచేస్తున్నారని, అంత దోచినా ధనదాహం తీరక వైసీపీ నాయకులు, ప్రధానంగా జగన్ ఇప్పుడు భూదోపిడీకీ శ్రీకారం చుట్టాడన్నాడు. 13 జిల్లాల్లో ఒకొక్క జిల్లా నుండి కనీసం 10వేల ఎకరాల ప్రభుత్వభూమిని రీసర్వేలో గుర్తించి,ల్యాండ్ పుల్లింగ్‌లో ఉంచాలని, ఆతరువాత ఆ భూమిని తాము ఇచ్చిన పేర్లపై పూర్తిహక్కులు కల్పిస్తూ బదలాయింపు పత్రాలు అందచేయాలని సీసీఎల్‌ఏను జగన్ ఆదేశించగా అందుకు భయపడి కొంత మంది, ఇంతపెద్ద దోపిడీని అడ్డుకోవాలని మరి కొంతమంది ఐఏఎస్‌లు, సినీయర్ అధికారులు ఆస్థానాల్లో ఉన్న అధికారులు ఆ పని తాము చేయలేమంటూ కొద్దిరోజులు సెలవుపై వెళ్ళగా, వారు తిరిగివచ్చేలోపే వారిని బదిలేచేశాడని ఆరోపించాడు. ఆయా స్థానాల్లో తనకు కొమ్ముకాచే అవినీతి అధికారులను నియమించుకుని భూదోపిడికి సిద్ధమయ్యాడన్నారు. మరికొద్ది రోజుల్లో ఈ దోపిడీ ప్రక్రియ మొదలు పెట్టనున్నట్లు తనవద్ద పక్కా సమాచారం ఉందన్నాడు. జగన్‌కు వంతుపాడుతున్న ఐఏఎస్ అధికారులు ఇప్పటికే రీసర్వేపేరుతో సేకరించిన భూములను తమవద్ద ఉంచుకున్నారని ఆయన వెల్లడించాడు. ఎన్నికల కమిషన్ త్వరలో సార్వత్రిక ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేసే నాలుగురోజుల ముందు జగన్ బినామీలపై పూర్తిహక్కులు కల్పించ నున్నారని రామనారాయణరెడ్డి వివరించాడు. దీనిపై మీడియా తాహాశీల్దార్లపై నిఘా ఉంచాలన్నారు. మీడియా తమవంతు సమాచారాన్ని సేకరించి, ఈ భూభాగోతాన్ని బట్టబయలు చేయకపోతే లక్ష 30వేల ఎకరాలు జగన్ దేగలా తన్నుకుపోతాడని ఆయన అన్నారు.

## ప్రధాని మోడీ పురోహితుడి వేషంలో రాజకీయ జిమ్మిక్కులు


### దేశప్రజలు కాంగ్రెస్‌వైపు చూస్తున్నారు, దుగ్గరాజుపట్నం దు:ఖరాజుపట్నమైంది: మాజీమంత్రి డాక్టర్ చింతామోహన్




**తిరుపతిటౌన్,జనవరి 27ప్రభాతవార్త:** దేశప్రధాని నరేంద్రమోదీ మొదటిసారి పురోహితుడిగా మారాడని, ఇది రాజకీయజిమ్మిక్కుఅని మాజీకేంద్ర మంత్రి, మాజీఎంపి డాక్టర్ చింతామోహన్ విరుచుకుపడ్డారు. దుగ్గరాజుపట్నం నేడు దుఃఖరాజుపట్నంగా మార్చేశారని విమర్శించారు. దానిని అడ్డుకున్నది చంద్రబాబునాయుడు అని గతాన్ని గుర్తుచేశారు. దేశవ్యాప్తంగా బిజెపి పాలకులు జిఎస్‌టితో ప్రజల్ని దోచుకుతింటున్నారని, దేశ ప్రజలు ప్రస్తుతం కాంగ్రెస్ వైపు చూస్తున్నారని, ఈ సారి ఆంధ్రతో పాటు కేంద్రంలో కాంగ్రెస్‌ను గెలిపించుకోవాలని చింతామోహన్ పిలుపునిచ్చారు. శనివారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడుతూ ఆదివారం తిరుపతిలో జరిగే కాంగ్రెస్ రాష్ట్ర చీఫ్‌వైఎస్ షర్మిల సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. కోడికత్తి శీను అమాయకుడని, అలాంటి వ్యక్తిని జగన్ కోడికత్తి పథకంలో ఐదేళ్ళయినా నరకం చూపిస్తున్నారని మండిపడ్డారు. కోడికత్తి శీనును వెంటనే విడుదల చేయించేలా జగన్ చూడాలని, అలాగే దళితులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజల మధ్య మమేకమై, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తిరుగుతున్నామని ,కాంగ్రెస్ టిక్కెట్ ఇవ్వాలని ఎందరో నేతలు తిరుగు తున్నారని, ఇది కాంగ్రెస్‌కు పెద్దవిజయమన్నారు.

ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు యార్లపల్లిగోపీ, పూతలపట్టుప్రభాకర్, శ్రీనివాస్‌రెడ్డి, చంద్రశేఖర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## శనీశ్వరునికి విశేష అభిషేకాలు




**శ్రీకాళహస్తి, జనవరి 27 ప్రభాత వార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన శనీశ్వర స్వామికి శనివారం ఉదయం నుంచి ప్రత్యేక అభిషేకాలు అలంకారాలు నిర్వహించారు. .శ్రీకాళహస్తీశ్వరాలయానికి వారాంతంలో భక్తుల రద్దీ పెరుగుతుంది. నాలుగైదు రోజులుగా భక్తుల్లేక వెల వెల లాడిన ఆలయానికి భక్తుల కళ వచ్చింది.ఈ నేపథ్యంలో శనివారం ఆలయంలో విపరీతమైన రద్దీ ఏర్పడింది. ముఖ్యంగా శనీశ్వరాభిషేకాలకు భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు .శనివారం ఉదయం నుంచి ఆలయంలో భక్తుల రద్దీ విపరీతంగా పెరిగింది. కాలసర్పదోష నివారణ పూజలకు భక్తులుక్యూకట్టారు.ఉదయం నుంచి భక్తుల రద్దీతో పాటు రాహుకాల సమయంలో శనీశ్వరాభిషేకాలకు కదలి వచ్చారు. సాధారణంగా ఏ ఆలయంలో కూడా శనీశ్వరునికి విగ్రహం లేదు.కానీ దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళ హస్తీశ్వరాలయంలో శనీశ్వరునికి విగ్రహాన్ని ఏర్పాటు చేయటమే కాకుండా బంగారు, వెండి ఉరువులు తయారు చేయించారు.

## 'మండలి' నాపై అన్యాయంగా ప్రవర్తిస్తోంది

### సమయం ఇవ్వకుండా, వివరణ కోరకుండా చర్యలకు ఉపక్రమించడం అన్యాయం : మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ సి.రామచంద్రయ్య

**అమరావతి, జనవరి 27, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి శాసన మండలి నుంచి నాకు ఈనెల 8న నోటీసులు అందాయని, వాటిలో మీరు పారీన టమారినట్లు మీ ప్రవర్తన వల్ల తెలిసిందని, వారంరోజుల్లో వివరణ ఇవ్వాలని కోరారని, అందుకు నాలుగువారాల వ్యవధి కావాలని తాను కోరితే, వారం వ్యవధి మాత్రమే ఇచ్చారని ఎమ్మెల్సీ రామచంద్రయ్య పేర్కొన్నారు. శనివారం ఇక్కడి తెదేపా జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.. మండలి నుంచి నాకు నోటీసులు అందినపుడు నా భార్య ఆరోగ్యం కూడా బాగోలేదన్నారు. ఆమె ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా కచ్చితంగా నాలుగువారాల వ్యవధి కావాలని కోరానని తెలిపారు. ఈనెల 24న నా విజ్ఞప్తిని తెలియజేయగానే 25 ఉదయానికి నాకు సమాధానం వచ్చిందన్నారు. నా విషయంలో శాసన మండలి యంత్రాంగం ఎంత త్వరగా స్పందించారో చూడండి అని రామచంద్రయ్య పేర్కొన్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నాపై అమానవీయంగా, అన్యాయంగా , ఆవేశంతో చర్యలకు ఉపక్రమించటం సరైన విధానం కాదన్నారు.. వైకాపాకు రాజీనామా చేయటం నిజమేనని, పార్టీలోని అప్రజాస్వామిక విధానాలను, నియంతృత్వ పోకడలను నిరసిస్తూ రాజీనామా చేస్తున్నట్లు చెప్పానని అన్నారు. మండలి సభ్యుడిగా ఆ సభలో పలు కీలక ఘట్టాల్లో ప్రధాన భూమిక పోషించానని అన్నారు. నా వివరణ అడగకుండా చర్యలు తీసుకోవాల్సిన అత్యవసర పరిస్థితి ఏమొచ్చిందన్నారు.. నన్ను భయపెట్టే ప్రయత్నం చేయటం ఎవరివల్లా కాదన్నారు.. నియంతృత్వంగా అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న సిఎంకు ప్రజలే తగిన సమాధానం చెబుతున్నారని అన్నారు.

**వైకాపాకు విధేయుడిగా ఉండాలా? రాజ్యాంగానికి బద్ధుడినై ప్రవర్తించాలా?:** మండలి చైర్మన్ నా పనితీరుని ప్రశంసించిన సందర్భాలు ఉన్నాయన్నారు.. పెద్దల సభలో ఉన్నంత కాలం నిష్పక్షపాతంగా నిజాయితీగా పనిచేశానని రామచంద్రయ్య పేర్కొన్నారు. తాను వైకాపాకు విధేయుడినై ఉండాలా? రాజ్యాంగానికి బద్ధుడినై వ్యవహరించాలా? అనేది ప్రభుత్వమే నిర్ణయించుకోవాలన్నారు. అరాచక పరిపాలన చేస్తున్న పార్టీలో కొనసాగటం ఎవరికైనా ఇష్టం ఉంటుందా? భజన బృందానికి తప్ప..అని అన్నారు. ప్రజాభిప్రాయానికి విలువ ఇవ్వని చోట మనుగడ సాగించలేమన్నారు. గత ప్రభుత్వం రాజధాని అంశంలో తీసుకున్న నిర్ణయాన్ని తిరస్కరించినందుకు, న్యాయస్థానాల ఆదేశాలు ఖాతరు చేయనందుకు ముందు సిఎం పదవికి జగన్‌రెడ్డి రాజీనామా చేయాలన్నారు.



# తిరుమల సమాచారం



## ఫిబ్రవరి 16న 'మినీ బ్రహ్మోత్సవమ్'

### రథసప్తమిన ఏడువాహనాలపై మలయప్ప


**తిరుమల,జనవరి 27ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో ఫిబ్రవరి 16వతేదీ రథసప్తమి పర్వదినం పురస్కరించుకుని ఒకేరోజు ఏడువాహనాలపై ఏడుకొండలదేవుడు కటాక్షించనున్నారు. మాఘ మాసంలో సప్తమితిథి అత్యంత విశిష్టమైనది. ఆ రోజు దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి ఉదయం సూర్యప్రభవాహనం నుండి రాత్రి చంద్రప్రభవాహనం వరకు ఏడువాహనాలపై అధిరోహించి ఊరేగుతారు. దీనికి మినీబ్రహ్మోత్సవం అని కూడా పేరు. సాధారణంగా ఏడాదిలో వరుసగా తొమ్మిదిరోజులు పాటు 16వాహనాలపై ఊరేగే శ్రీవేంకటేశ్వరుడు రథసప్తమిన ఒకేరోజు ఏడువాహనాలను అధిరోహించి భక్తులకు దర్శనమిస్తాడు. ఆపదమొక్కులవాడు అనాధరక్షకుడు శ్రీవేంకటేశ్వ రస్వామి ఉత్సవమూర్తి మలయప్పస్వామి శ్రీదేవిభూదేవి ఉభయనాంచారులతో కలసి పలువాహనాలపై విహరిస్తారు.ఫిబ్రవరి 16వతేదీ శుక్రవారం ఉదయం 5.30గంటలకు తొలివాహనంగా సూర్యప్రభతో మొదలై వరుసగా పెద్దశేష వాహనం, చిన్నశేషవాహనం, గరుడవాహనం, చక్రస్నానం, సర్వభూపాల వాహనం, అశ్వవాహనం, చంద్రప్రభవాహనంతో ముగుస్తాయి. ఫిబ్రవరి 16వతేదీ వేడుకలకు తిరుమలను సర్వాంగసుందరంగా ముస్తాబుచేస్తారు. భక్తులు అశేషసంఖ్యలో పాల్గొనే అవకాశం ఉండటంతో ఆలయ మాఢవీధుల్లో గ్యాలరీలు, షెడ్లు, తాగునీటి సౌకర్యం, తాత్కాలిక మరుగుదొడ్లు, ఆలయం పరిసరాల్లో రంగవల్లులు తీర్చిదిద్దడం పనులు మొదలుకానున్నాయి. రథస ప్తమి వేడుకలను వైభవంగా జరిపించేందుకు తిరు మల తిరుపతి దేవస్థానం సిద్ధమవుతోంది. టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ అధికారులు ఏర్పాట్లపై నిమగ్నమవుతున్నారు.





## అందరికీ శుభాలు కలగాలి: తిరుమలేశుని దర్శనంలో ప్రముఖులు

**తిరుమల,జనవరి 27ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని, శుభాలు కలగాలని వేడుకున్నట్లు పలువురు ప్రముఖులుతెలిపారు. శనివారం ఉదయం కర్నాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టీస్ లలిత, సుప్రీంకోర్టు న్యాయవాది సిద్ధార్థలూథ్రా, తమిళనటుడు అరుల్నితి, విశాఖ ఎంఎల్‌సి వంశీకృష్ణశ్రీనివాస్‌యాదవ్ కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చారు. శనివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకుని ఇష్టదైవమ్ వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## తెలుగురాష్ట్రాల ప్రజలు సంతోషంగా ఉండాలి

### తెలంగాణ ఎమ్మెల్యే ఇంద్ర కిరణ్‌రెడ్డి

**తిరుమల,జనవరి 27ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగురాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, అందరికీ మంచి జరగాలని కోరుతూ శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థించినట్లు తెలంగాణా మాజీమంత్రి, బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే ఇంద్రకిరణ్‌రెడ్డి తెలిపారు. తెలంగాణలో గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమపథకాలు అమలుచేసిందని, ప్రజలు కూడా లబ్ధిపొందారన్నారు. కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి కరుణాకటాక్షాలు ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. శనివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఆయన ఆలయంలోనికి చేరుకున్నారు. మహాద్వారం వద్ద ఆయనకు టిటిడి అధికారులు స్వాగతం పలికారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.



## ఎస్వీబిసి ట్రస్టుకు విరాళం

**తిరుమల,జనవరి 27 ప్రభాత వార్తప్రతినిధి:** టిటిడి నిర్వహిస్తున్న పలు ట్రస్టులలో ఎస్వీబిసి ట్రస్టుకు దాత విరాళమిచ్చారు. శనివారం అమెరికాకు చెందిన ప్రవాసభారతీయుడు చంద్రశేఖర్ 10లక్షలు రూపాయలు చెక్కును టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డికి అందజేశారు.


**MUNICIPAL CORPORATION: TIRUPATI**

The Commissioner, Municipal Corporation, Tirupati invites Tender on e-Procurement platform from the "eligible contractors" for the following Works.

| IFB No. | Name of the Work | No of Works | ECV Amount in Rupees in Crores |
| --- | --- | --- | --- |
| IFB No: Recall & 507 to 525 /GEN/23-24/To, Date: 01-2024 | Replacement of 1200mm dia damaged out fall from Industrial Estate to Sewerage Treatment Plant, Street Scaping, Supply and Fixing of 170 HP Submersible Pump Sets and Starters, Develop ment of 100ft Road, Greenary Providing Cement Concrete Ramp and Construction of Compound wall, Laying of UDS and CC Road, Providing thermo plastic painting & Special repairs to flash mixer ad Alum tank agitator motors | 30 Works | 1007.04 |
| Total | | 30 Works | 1007.04 |

"For particulars please contact Municipal Engineer during office working hours (or) see e-Procurement market place: https://tender.apeprocurement.gov.in

Sd/- Commissioner, Municipal Corporation, Tirupati

గతంతో పోలిస్తే ఇటీవల కాలంలో అడవుల లో చెట్ల నరికివేత కూడా విపరీతంగా పెరిగింది.అటవీశాఖ ఎన్ని ఉన్నప్పటికీ వాటిని అమలు చేయడంలో విఫలం కావడం తో ఎన్నో సమస్యలు వస్తున్నాయి.అటవీ ప్రాంతాలు, పులులు ఉన్న ప్రాంతాలలో వాటికి రక్షణ కల్పించే విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అటవీ ప్రాంతంతోపాటు పులులు ఉన్న ప్రాంతాలలో కలుపుమొక్కలను తొలగించడం ద్వారా పొదవెన్నగడ్డిని వేసవికాలం పెరిగేలా ఏర్పాటు చేయాల్సి ఉంటుంది.ఇది మంచి మేతగా తయారవ్వడంతో పాటు పులులకు ఆశ్రయాన్ని అందించడంలో సహాయపడుతుందని, ఆ విధంగా చేయాలని కార్యాచరణను అటవీశాఖ అధికారులు చేశారు.ఇప్పుడు అమలుపరిచిపోయారు. చిన్న చిన్న మొక్కల నివారణలో భాగంగా ఏపుగా పెరిగిన వాటిని కాల్చివేస్తున్నారు.ఈ సమయంలో అడవుల్లో మంటలు వస్తున్నాయి. అంతేకాకుండా క్రూరమృగాలకు ఆహారమైన జంతువుల సంఖ్యకూడా అడవులలో తగ్గిపోతోంది. క్రూర మృగాలకు ఆహారమైన జంతువులను మానవులు వేటాడుతున్నారు.దీంతో అక్కడ ఆహారం దొరకకపోవడంతో క్రూరమృగాలు జనాల మధ్యకు రావాల్సిపరిస్థితి నెలకొంది. సాసర్ పిట్స్ వంటి నీటివనరుల కూడా అంతంతమాత్రంగానే ఉన్నాయి. ఇది సరిహద్దు గ్రామాలలో మానవ నివాసాలు ఉన్న ప్రాంతాలలో పులులను నిరోధించేందుకు సహాయపడతాయి.కానీ ఇవి ఎక్కువ లేకపోవడంతో గ్రామాల మీదకు వస్తున్నాయి. అటవీశాఖ అధికారులు క్రూరమృగాలు సంచరించే ప్రాంతాలపై పూర్తిస్థాయిలో నిఘా ఉంచాల్సి ఉంటుంది.ఎప్పటికప్పుడు సిసి కెమెరా ద్వారా పర్యవేక్షించడం ద్వారా మనుషులపై దాడులు నివారించడంతో, వాటికి అవసరమైన ఆహారపదార్థాలను అడువుల్లో అందుబాటు ఉంచాల్సిన బాధ్యత అటవీశాఖపైఉంది. అడవులలో జంతు అక్రమ రవాణా చేస్తున్న వారిపై కఠిన శిక్షలతో పాటు అడవులలో పర్యటనలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# వన్యప్రాణులకు రక్షణ కరవు

**తిరుమలరావు**

అడవులలో ఉన్న వన్యమృగాలకు రక్షణ, ఆహారం కరవైంది. అభివృద్ధి పేరుతో అడవులు అంతమవుతున్నాయి. ఈ పరిస్థితుల వన్యమృగాల పాలిట శాపంగా మారుతున్నాయి. పర్యావరణ మార్పులతో పాటు అడవులలో తిరుగాడాల్సిన జీవాలు జనాల్లోకి వస్తూ మృత్యువాత పడుతున్నాయి. మరోవైపు జనాలను సైతం భయాందోళనలకు గురిచేస్తున్నాయి. ఆహారం కోసం అరణ్యాలను వదిలి జనావాసాల్లోకి రావడంతో ప్రజలు ఇబ్బందులు పడడంతో పాటు ప్రాణాలకు ఇబ్బందులు కలుగుతున్నాయి. జనావాసాల్లోకి వచ్చిన వన్య మృగాలు ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది. ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నాయి. ఇటీవల జరిగిన ఆసిఫాబాద్ జిల్లాలో జరిగిన సంఘటనే ఉదాహరణ. ఆహారం కోసం అడవిలోకి వచ్చిన పశువులను తినడంతో, అక్కడి పశువుల యజమానులు పులులను చంపాల్సిన పరిస్థితినెలకొంది. రెండుపులులు మృత్యువాత పడ్డాయి. మరో పులి ఇంకా జాడదొరకలేదు.అభివృద్ధి, సాంకేతిక పరిజ్ఞానం అంటూ వేస్తున్న వికృత చేష్టలు జంతు,జీవరాశులకు నష్టం చేకూరుస్తున్నాయి. ప్రకృతి విధ్వంసం కావడంతో, అడవుల్లో ఉండాల్సిన జీవరాశులు జనావాసాల మధ్య తిరుగుతున్నాయి. జనావాసాల్లోకి వన్యమృగాలు రావడంతో మానవ మరణాలు, వాటి మరణాలు కూడా సంభవిస్తున్నాయి. గత కొంత కాలం క్రితం తిరుమల సంఘటనతో పాటు, ఇటీవల జరిగిన ఆసిఫాబాద్ ఘటనలు చూస్తే అర్థంఅవుతుంది. ఇటీవల కాలంలో జరుగుతున్న ఎన్నో మానవమరణాలకు కారణం అవుతున్నాయి. గత కొద్దిరోజుల క్రితం తిరుమలలో జరిగిన సంఘటన సమయంలో అధికారుల హాల్‌చల్ అంతా ఇంతాకాదు. తిరుమలకు కాలినడకన వెళ్తున్న చిన్నారిని చిరుత లాక్కెళ్లింది. తిరుమలతో పాటు కరీంనగర్ జిల్లాలో ఓ ఎలుగుబంటి హల్ చేసిన ఘటన, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కింద నిర్మాణాలు చేపట్టడంతో తరుచుగా మొసళ్లు బయటకురావడం ఘటనలు తరచుగా జరుగుతున్నాయి. తాజాగా ఆసిఫాబాద్ కొమురంభీం జిల్లాలో పులులు మరణించాయి.పులులు దాడులు చేస్తున్నాయని, పశువులను చంపేస్తున్నాయన్న కోపంతో కొందరు కాపరులు పులులను హతమార్చాలని నిర్ణయించుకుని ఈ ఘాతుకానికి పాల్పడినట్లు అటవీశాఖ అధికారుల దర్యాప్తులో వెల్లడైంది. కొమరంభీం జిల్లాలోని దరిగాం అటవీ ప్రాంతంలో రెండు పులులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో ఆరుగురిని అదుపులో తీసుకుని అటవీశాఖ అధికారులు విచారిస్తేపులిని మట్టుబెట్టేందుకు విష ప్రయోగం చేసినట్లు వారు అంగీకరించారు.పులి దాడిలో మృతి చెందిన పశువుపై గడ్డి మందును చల్లారని, వేటాడిన పశువును తినేందుకు పులి వస్తుందని వారు అక్కడే



కాపుకాసి ఉన్నట్లు తెలిసింది. ఈ పశువును తినడానికి మూడు పులులు వచ్చాయి. వీటిలో రెండు పులులు మృతి చెందగా మూడవ పులి పరిస్థితి ఏమిటన్న అంశంపై దృష్టి సారించారు. సాధారణంగా పులి విషాహారం తిన్నవెంటనే ఎక్కువ మొత్తంలో నీరు తాగేందుకు ప్రయత్నిస్తుంది. ఈ క్రమంలో సమీపంలోని జలవనరులు ఎక్కడఉన్నాయో అక్కడికి వడివడిగా చేరుకుంటుంది. దీనితో పులులు మృతి చెందిన ప్రదేశానికి నాలుగైదు కిలోమీటర్ల దూరంలో ఉన్న జలవనరుల వద్ద గాలింపు చర్యలు చేపట్టారు. అటవీశాఖ, నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ అధికారులు, పోలీసులు గాలింపు చర్యలను ముమ్మరం చేశారు. 72 బృందాల్లో 380 మందికి పైగా సిబ్బంది సెర్చ్ ఆపరేషన్‌లో పాల్గొన్నారు. దరిగాం, షెర్కపల్లి తదితర ప్రాంతాలకు చెందిన గ్రామస్తులు ఇక్కడిఅడవుల్లో పశువులను మేపుతుంటారు. 2015 నుంచి పులుల కదలికలు గణనీయంగా పెరిగాయి. దరిగాం, షెర్కపల్లి ప్రాంతం కాగజ్‌నగర్, ఆసిఫాబాద్ అటవీ డివిజన్‌లకు సరిహద్దుగా ఉంది. మహారాష్ట్రతో పాటు ఛత్తీస్‌గడ్ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో పులులు ఇక్కడికి వచ్చి ఆవాసం ఏర్పాటు చేసుకుంటున్నాయి. 2015 నుంచి ఇప్పటి వరకు సుమారు 35 పులిపిల్లలు జన్మించినట్లు అటవీ శాఖ రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. ఇక్కడ నుంచి తాడోబా, ఇంద్రావతి అభయారణ్యాలకు రాకపోకలు సాగిస్తుంటాయి. బెజ్జూరు, పెంచికల్‌పేట్, కాగజ్‌నగర్, సిర్పూర్ తదితర మండలాల్లోని అటవీ ప్రాంతంలో సహజ సిద్దంగా ఏర్పడిన జలవనరులు ఉన్నాయి. అదేవిధంగా గుహలు కూడా ఉన్నాయి. ఇక్కడ అనేక జంతువులు జీవనం సాగిస్తున్నాయి. ప్రధానంగా వన్యమృగాలకు అటవీ ప్రాంతం అనుకూలంగా ఉంటే బయటకు వచ్చేందుకు ఏమాత్రం ఆసక్తి చూపించవు.అలా బయటకు వస్తున్నాయంటే ఆహారం దొరకకనే బయటకు వస్తున్నాయన్నది స్పష్టంగా తెలుస్తోంది. పులులకు ఆహారమైన జింకలు, అడవి పందులు ఇటీవల కాలంలో తగ్గిపోయాయి. దీంతో ఆహారం కోసం జనావాసాల్లోకి వస్తున్నాయి.ఒక్క పులులే కాదు కోతుల సంఖ్యకూడా జనవాసాల మధ్య విపరీతంగా పెరిగిపోతున్నాయి. కోతలుకు కావాల్సిన పండ్లతోటలు ఇటీవల కాలంలో కనిపించకుండాపోయాయి. ఇక వీటితో పాటు శ్రీకాకుళంతో పాటు పలు జిల్లాల్లో ఏనుగుల దాడులు కనిపిస్తూనే ఉన్నాయి. ఇలాఒక్కొక్క ప్రాంతాలలో ఒక్కో వన్యమృగాల జనావాసాల మధ్యకు వస్తున్నాయి. అడవుల సంఖ్య తగ్గుతుండడంతో వన్యమృగాలు జనజీవనంలోకి వస్తూ ప్రాణాలు తీస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా 1950 నాటికి భూభాగంలో 14శాతం భూమి అరణ్యాలతో నిండి ఉండేది. అడవిలో దొరికే విలువైన కలప,ప్రకృతి సిద్ధమైన గనుల తవ్వకాలకు చేపట్టిన మైనింగ్ కార్యక్రమాలు, పారిశ్రామీకరణకు అటవీ ప్రాంతాలను ఎంచుకోవడంద్వారా ప్రస్తుతం అటవీ ప్రాంతం 14శాతం నుంచి ఆరుశాతానికి పడిపోయింది. వన్యప్రాణులు సహజసిద్ధంగా ఏర్పరుచుకున్న ఆవాసాలు కూడా ధ్వంసం అయ్యాయి. దీంతోవన్యప్రాణులుజనావాసాల మీదకువచ్చి దాడి చేస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం అందించే వివరాల ప్రకారం దేశంలోన ప్రతి సంవత్సరం ఏనుగులు దాడుల వల్ల 1500మంది మృత్యువాత పడుతుండగా,పులుల దాడులవల్ల 100మంది మరణిస్తున్నారు. వేలాదిపశువులు, పంటల ధ్వంసం కారణంగా రైతులకు కోట్లాది రూపాయల నష్టం వాటిల్లుతుంది. శాస్త్రీయమైన విధానాలతో ఏనుగులు, పలులు వంటి జంతువుల జనారణ్యంలోకి రాకుండా చర్యలు చేపట్టడంలో మన ప్రభుత్వం యాంత్రాంగాలు విఫలం అయ్యాయి. పంటలు, ఆస్తులు నష్టపోయిన వారిని ఎలాఆదుకోవాలి అనేఅంశాలపైకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించలేదు. అడవులలో ఉన్న వన్యమృగాలు బయటకు రావడానికి మనంచేస్తున్న తప్పిదాలే ఇందుకు ప్రధానకారణం. అభివృద్ధి అంటూ చేస్తున్న కార్యక్రమాలు, మైనింగ్ పేరుతోచేస్తున్న దోపిడీలు ప్రధాన కారణాలు. అభివృద్ధి పేరుతో మనం అడవుల విస్తీర్ణంతగిపోతుంది.అడవుల ఆక్రమణలు సైతం పెరిగిపోతున్నాయి.ప్రాజెక్టుల పేరు తో ప్రభుత్వమే అడవులను ధ్వంసంచేస్తుంది. ప్రత్యామ్నాయంగా చెట్లను నాటుతున్నామంటూ, కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నామంటూ ప్రకటనలు చేస్తుంది.అయితే ప్రకృతిసిద్ధంగా ఉన్నఅడవులకు,ప్రభుత్వం అడవుల నిర్మాణాలకు చాలా వ్యత్యాసం కనిపిస్తుంది. క్రూరమైన మృగాలకు సహజసిద్ధమైన అడవుల్లోమాత్రమే భద్రతఉంటుంది. అలాకాకుండా నిర్మితమైన అడువులతో అవి ఉండేందుకు ఆసక్తి చూపించవు.అడవులలో రహదారి మార్గాలు ఏర్పాటుచేసి అడవులను వాణిజ్య, ఆదాయమార్గాలుగా ఉపయోగించుకుంటున్నారు. దీంతో అడువులలో మానవ సంచారం పెరిగిపోతుంది. అక్కడ ఉండాల్సిన జీవాలు బయటకు వస్తున్నాయి. ●

# అయోధ్య.. ఆ తర్వాత!

ఉత్తరప్రదేశ్

**ఎ.వి.వి ప్రసాద్**

అయోధ్య,ఎవరు అవునన్నా,ఎంతమంది కాదన్నా వర్తమానభారత్ చరిత్రలో ఒక మహోజ్వల ఘట్టమే, సాకారమైన ఒక చారిత్రక స్వప్నమే.1992 డిసెంబర్-6ను చరిత్ర నుంచి ఎలా తీసివేయలేమో,2024 జనవరి 22ను కూడా అలాగే విస్మరించలేం. ఒక విధ్వంసానికి ఆ తేదీ సాక్షిగా నిలిస్తే, ఒక అసాధారణ నిర్మాణానికి ఈతేదీ అద్దంపడుతూ కనిపిస్తుంది. ఆ రెండు తేదీల నడుమ ఎంతో న్యాయపోరాటం నడిచింది.మతవాదానికి, లౌకిక విధానానికి మధ్య ఎంతో సంఘర్షణ తలెత్తింది. ఔననే వారున్నప్పుడు వారిపక్కనే కాదనేవారు కూడా ఉంటారు గనుక న్యాయవ్యవస్థ కూడా ఒక దశలో తీవ్ర సందిగ్ధానికి గురైంది.చివరికి గత సోమవారం (22, జనవరి) భవ్యమందిరంలో దివ్వరాముని విగ్రహం కొలువుదీరింది. ప్రధాని మోడీ అడుగడుగునా తానే నిలబడి నిర్వహించినట్లుగా ప్రాణప్రతిష్ట కార్యక్రమం యావత్తు కనిపించింది. ఇంత అట్టహాసంగా, ఇటీవలి కాలంలో నిర్వహించిన ధార్మిక కార్యక్రమం బహుశా ఇదేనేమో! దేశ విదేశాల నుంచి 'వివిఐపి' అతిథులే దాదాపు 7,200 మంది వచ్చినట్లు అంచనా. ఇక వివిపిలు, సాధారణ భక్తులు, సాధుసంతులు, రాజకీయ నేతలు, ఆధ్యాత్మిక వేత్తలు, వివిధ రంగాలకు చెందిన వారు పిలిస్తే వచ్చినవారు, పిలవకపోయినా వచ్చినవారు అసంఖ్యాకం. లక్షలోపు జనాభా కలిగిన చిన్న పట్టణమైన అయోధ్య బాలరాముని ప్రతిష్ఠాపన సందర్భంగా కొన్ని లక్షల మంది రాకతో తీవ్రమైన ఒత్తిడిని చవిచూసింది. వారిని కంట్రోల్ చేయడం పోలీసు విభాగం అదుపు తప్పింది. ప్రవాహంలా వస్తున్న ప్రజలను అదుపు చేయలేక ఒక దశలో పట్టణ సరిహద్దులను పాక్షికంగానైనా మూసివేయవలసి వచ్చింది. ఏ నోటవిన్నా, 'జైశ్రీరామ్' నినాదమే. ఆ ప్రభంజనంలో ఇతర నాయకుల స్వరాలన్నీ మూగబోయాయి. అయోధ్య ఘట్టాన్ని వ్యతిరేకించిన రాజకీయ పార్టీలు, నాయకులు, సంస్థలు చాలా ఉన్నా,ఎవరూ దానిని అడ్డుకొనే ప్రయత్నం మాత్రం చేయలేదు.అంటే పరోక్షంగా వారు సైతం సహకరించినట్లే భావించాలి. సార్వత్రిక ఎన్నికలకు కొద్ది ముందు అయోధ్యఘట్టం ఆవిష్కృతం కావడం, ప్రధాని మోడీ, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ మాత్రమే ఈ ఘట్టంలో కేంద్రీకృతమవడంతో ఎన్నికలపై దీని ప్రభావం ఎంత ఉంటుందనే విశ్లేషణలు జరుగుతున్నాయి. ప్రధాని, యుపి గవర్నర్, ముఖ్యమంత్రి మినహా అధికార హోదాల్లో ప్రధాన కార్యక్రమంలో కనిపించినవారు ఎక్కువలేరనే చెప్పాలి.అంటే కార్యక్రమానికి రాజకీయ రంగును ఎవరూ అద్దకుండా చాలా జాగ్రత్తలు తీసుకొన్నారనే అనిపిస్తుంది. కొందరు రాజకీయ నాయకులను ఆహ్వానించినా వారికి అల్లంత దూరంలోనే ఆసనాలు వేశారు గాని ప్రతిష్ఠాపన వేడుక అంతర్భాగంలోకి గాని, అనంతరం ప్రధాని ప్రసంగించిన వేదికపైగాని వారికి స్థానం లభించకపోవడాన్ని బట్టిచూస్తే ఇది పూర్తి ధార్మిక కార్యక్రమంగా మాత్రమే వారు దీనిని నిర్వహించారనే విషయం స్పష్టమవుతుంది.



ప్రధాని మోడీ

గతంలో కాంగ్రెస్ హయాంలోనే విధ్వంస ఘట్టం జరిగింది గనుక ఇప్పుడు దానిని ఎన్నికలకు ఉపయోగించుకుందామనుకొని ఆ పార్టీ అగ్రనేతలైన సోనియా, రాహుల్, ఖర్గేలలో ఎవరైనా వచ్చిఉంటే వారికి కూడా మిగిలిన అందరి మాదిరిగానే అల్లంత దూరంలోనే ఆసనాలు లభించి ఉండేవి. వారు గాని, 'ఇండియా' కూటమి లోని ఇతర నేతలుగాని ఎవరూ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికి రాకపోవడంతో 'రాజకీయ రంగు'కు చాలా దూరంగా మొత్తం కార్యక్రమమంతా జరిగిందని కూడాచెప్పవచ్చు. ఇలా రాజకీయాలకు చాలాదూరంగా అయోధ్య కార్యక్రమం మొత్తం జరగడంతో తర్వాత జరిగే కార్యక్రమాలపై దీని ప్రభావం ఎక్కువగానే పడుతుందనిపిస్తుంది. సంఘ్‌పరివార్ 38 సంవత్సరాల పాటు జరిపిన పోరాటమేగాక, అసాధారణ రీతిలో ఆలయాన్ని పునర్నిర్మించి, బాలరాముని పునఃప్రతిష్ఠించడంలో కూడా ప్రదర్శించిన శక్తియుక్తులన్నీ ఈ ఘట్టంలో కనిపించాయని చెప్పవచ్చు. రామజన్మభూమి వివాదం 1988లో చాలా స్వల్పస్థాయిలో ఉన్నప్పుడు తొలుత బిజెపి మద్దతివ్వగా, తర్వాత కాంగ్రెస్ కూడా వంతపాడింది. ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఈ రెండు పార్టీలు ఉద్యమానికి మద్దతిచ్చాయి. ధార్మిక సంస్థలు నడుంకట్టి ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్లినా బిజెపి, కాంగ్రెస్‌లు యథాశక్తి సహకరించడంతో గత నాలుగు దశాబ్దాలలో అనేకానేక పరిణామాలు సంభవించాయి. అయితే మందిర ప్రారంభం, విగ్రహ ప్రాణప్రతిష్ఠ జరిగే సమయానికి కాంగ్రెస్‌సహా ఏ రాజకీయ పార్టీ ఆ ఛాయలకు కూడా రాకపోవడం, బిజెపియే అంతా తానై కనిపించడంతో ఆ ప్రభావం ఎన్నికలపై తప్పక కనిపిస్తుందనే చెప్పాలి. దీనికిప్రత్యామ్నాయంగా విపక్షాలవద్ద విడివిడిగా గాని, 'ఇండియా' కూటమిలో ఉమ్మడిగా గానిఎటువంటి కార్యక్రమాలు ప్రస్తుతానికి లేనట్లేకని పిస్తుంది. రాహుల్ నిర్వహిస్తున్న రెండోవిడత జోడోన్యాయ్ యాత్ర అడుగడుగునా అవరోధాలు ఎదుర్కొవడం, అధిక భాగం బస్సుయాత్ర కావడం తగిన ప్రభావం చూపలేవనే అభిప్రాయం వినిపిస్తోంది. 1991లో సోమనాథ్ నుంచి అయోధ్య వరకు అద్వానీ రథయాత్ర చేసినప్పటి నుంచి బిజెపి 'అయోధ్య'లో పూర్తికాలపు భాగస్వామిగా మారిపోవడం,ఆఖరి ఆవిష్కృత ఘట్టంలో ప్రధాని మోడీ ఒక్కరే 'విశ్వరూపం'తో కనిపించడం ఎన్నికల సమయంలో తగినంత ప్రభావం చూపుతా యనే అనిపిస్తుంది. మొదటినుంచి తాను కూడా ఎంతోకొంత పాత్ర పోషించినా, ఆఖరి ఘట్టంలో మాత్రం కాంగ్రెస్ అదృశ్యం కావడంతో ఎన్నికల్లో దానిని ఉపయోగించుకోలేని పరిస్థితి ఏర్పడింది. మిగిలినవన్నీ ఎలాఉన్నా, అయోధ్య, హఠాత్తుగా లక్షకోట్ల వ్యాపారానికి తెరతీసింది. 85వేలకోట్లు వ్యయంకాగలఅయోధ్య పునరాభివృద్ధి బృహత్ప్రణాళిక అమలు జరుగుతోంది. దేశంలో అతి పెద్ద పర్యాటక ప్రాంతంగా మారుతోంది. ఇంత కంటె ఏం కావాలి! ●

# భర్తపదవికి ప్రథమమహిళ ఎసరు!

దక్షిణకొరియా

**గన్ని మోహన్**

అధికారంలో ఉన్న నాయకులను ప్రతిపక్షాలు ఎక్కడ ఏ చిన్నసాకు దొరికినా ఇరుకునపెట్టేందుకు నిరంతరం దేగకళ్లతో ఎదురుచూస్తుంటాయి. ఉప్పు నిప్పుగా కొనసాగుతున్న ఉత్తర దక్షిణకొరియాల్లో ఈపరిస్థితి ఇప్పుడు మరింత ఎక్కువగా ఉంది. ఒకరిపై ఒకరు నిఘాను పెంచుకునే ఉన్నారు. అందులోను అభివృద్ధిపరంగా దూసుకుపోతున్న దక్షిణ కొరియాలో అయితే ఈపరిస్థితి అధికారపక్షానికి ముళ్లబాటగానే ఉంటుంది.ఇప్పుడు దక్షిణకొరియా ప్రథమ మహిళ కిమ్ కియోన్ హీ2250 డాలర్ల విలువైన లగ్జరీ హ్యాండ్‌బ్యాగ్‌ను ముడుపులుగా తీసుకున్నారన్న ఆరోపణలు ఇప్పుడు అధికారంలో ఉన్న పీపుల్ పవర్‌పార్టీకి తలనొప్పిగా మారాయి. కొరియన్ అమెరికన్ పాస్టర్ రెవరెండ్ అబ్రహాం చోయ్ రహస్యంగా తన చేతివాచ్ కెమేరా సాయంతో వీటిని రికార్డుచేసి ఆపై యూట్యూబ్ చానెల్‌కు వదలడంతో ఇప్పుడు ఆ విడియో దేశవ్యాప్తం అయింది. విపక్షాలు డెమొక్రటిక్‌పార్టీ అయితే పాలనా వ్యవహారాల్లో ఆమె జోక్యం ఉందనడానికి ఈ ముడుపులే ఉదాహరణ అని విమర్శల దాడిచేస్తోంది. వచ్చే ఏప్రిల్‌లో సార్వత్రిక ఎన్నికలకు వెళుతున్న నేషనల్ అసెంబ్లీలో మెజార్టీ స్థానాలు తెచ్చుకుని, పార్టీప్రతిష్టను పరిరక్షించుకోవాలంటే ఆమె భర్త దక్షిణకొరియా అధ్యక్షుడు యూన్‌సుక్ ఇయోల్‌కు ఇప్పుడు ఈ దుమారం చిక్కులు తెచ్చిపెట్టింది. దేశ రాజకీయాల్లో ఇప్పుడు ప్రథమ మహిళ కిమ్ కేంద్ర బిందువుగా మారింది. కొరియన్ అమెరికన్ పాస్టర్ ఎందుకు గిఫ్ట్ ఇచ్చాడు. ఏం ఆశించి ఈమెకు లంచం ఎరచూపాడనన్నది ఇప్పుడు పిపిపిలో నిరంతర చర్చగామారింది. రిస్ట్‌వాచ్‌లో ని స్పైకెమేరాతో అంతగోప్యంగా ఎందుకు విడియోగ్రఫీ చేసాడని ప్రశ్నిస్తే ప్రతిపక్షాల కోసమే ఇదంతా చేస్తున్నాడని కొందరు, అమెరికా వ్యతిరేక కూటమి దేశాల కుట్రలేనని మరికొందరు వాదిస్తున్నారు. మొత్తంగా చూస్తే అధ్యక్షుడు యూన్‌సుక్ ఇయోల్ తన సతీమణి కారణంగా ఇప్పుడు ఎన్నికల్లో అప్రతిష్టను మూటగట్టుకుంటున్నారు. దక్షిణ కొరియా చట్టాలప్రకారం ప్రజాప్రతినిధులు,వారి భార్యలు ఎవరైనా సరే ఒక మిలియన్ కొరియన్ వాన్‌లకు మించి తీసుకోకూడదు. అంటే 750 డాలర్లకు మించిన గిఫ్ట్‌లు తీసుకోకూడదు. ఏడాదిలో అయితే మూడు మిలియన్‌ల వాన్‌లు అంటే 2250 అమెరికా డాలర్లకు మించి బహుమతులు ఆశించకూడదు. అంతేకాకుండా వీటిని అవినీతి నిరోధకశాఖ, పౌరహక్కుల కమిషన్‌కు నివేదించాలి. అవినీతిని నిర్మూలించి ప్రభుత్వపరంగా పారదర్శకతను పెంచాలన్న లక్ష్యంతో 2016లో ఈ చట్టం అమలు చేసారు. ప్రభుత్వ ప్రజా ప్రతినిధి లేదా సతీమణికి వచ్చిన బహుమతులు ఇతరత్రా కూడా ప్రభుత్వ హోదాతోనే వచ్చినందున వాటిని ప్రభుత్వ ట్రెజరీకి కూడా అప్పగించాలి. అలా చేస్తే ఆరోపణల నుంచి తప్పించుకోవచ్చు. ఇప్పుడు అధికారపక్షం అదే పనిలో ఉంది. గతంలో పార్క్ గ్యున్‌హై ఇలాంటి అవినీతి ఆరోపణలపైనే పదవీచ్యుతిపొంది, కారాగారవాసం కూడా చేయాల్సి వచ్చింది. తన మిత్రుడు చోసూన్‌సిల్ కారణంగానే గత అధ్యక్షుడు పార్క్ గ్యున్‌హై జైలుకు పోయాడు. ఇప్పుడు అదే రీతిలో ఒకేసారి 2250 డాలర్ల విలువైన గిఫ్ట్‌ను తీసుకోవడం ద్వారా తనభర్తకు పదవీగండం తెచ్చిపెట్టింది ఈ ప్రథమ మహిళ. వాస్తవానికి కిమ్‌కియోన్‌హీకి వివాదాలు కొత్తేమీ కాదు. తన భర్త అధ్యక్షుడిగా రాకముందు నుంచే ఆమెను వివాదాలు చుట్టుముట్టాయి. అత్యంత విలాసవంతంగా జీవించడమే ఆమెకు ఇష్టం. తనను తాను ప్రముఖ ఫ్రెంచ్‌రాణి మేరీ ఆంటోయినెట్టితో పోల్చుకుంటారు. అయితే అదే రాణిని ప్రతిపక్ష నేతలు నెటిజ్ల ఆరోపణలతో విచారణల కారణంగా ఆమెకు మరణశిక్ష కూడా విధించారు. అయితే అధ్యక్షుడి సతీమణి కిమ్‌మాత్రం బయటి ప్రపంచానికి అంతగా తెలిసేందుకు ఇష్టపడదు. సాంస్కృతిక కార్యకలాపాల్లో మునిగి ఉంటుంది. సామాజిక అంశాలపై ఆమె కీలక కృషి చేస్తుందని, స్నేహపూర్వకంగానే ఉంటుందని చెపుతుంటారు. 12ఏళ్లక్రితం స్టాక్ ధరల అవకతవకల ఆరోపణలు ఆమెను చుట్టుముట్టాయి. ఇందుకోసం ఒక ప్రత్యేక ప్రాసిక్యూటర్‌ను నియమించి విచారణచేయించాలని డిమాండ్‌చేస్తే అధికార పిపిపి మాత్రం ఇదంతా ప్రతిపక్షం కుట్రఅని అడ్డుకోవడంతో ఆగిపోయింది. అంతకు ముందు విపక్ష డెమొక్రటిక్‌పార్టీ నాయకుడు లీజాయ్ మ్యుంగ్‌పై ఉన్న అవినీతి అభియోగాలు కప్పిపుచ్చుకునేందుకే ఈ విచారణ అంటూ తెచ్చారని చెపుతూ పార్లమెంటులో వీటోద్వారా బిల్లు అమలుకాకుండా యూన్‌సక్ ఇయోల్ బైటపడ్డారు. మొత్తంగా చూస్తే ఇప్పుడు ప్రథమ మహిళ కిమ్ వ్యవహారంతో వచ్చే ఏప్రిల్ పదో తేదీ జరిగే నేషనల్ అసెంబ్లీఎన్నికల్లో యూన్‌సక్ ఇయోల్ ఆయనపార్టీ బయటపడుతుందా అన్నది సందిగ్ధంగా మారింది.300సీట్ల నేషనల్ అసెంబ్లీలో విపక్ష డెమొక్రటిక్ పార్టీనుంచి గెలిచేందుకు ఈసారి పోరాటం చేయక తప్పదని అంచనా. ఈ కుంభకోణంతో ఇప్పుడు ఓటర్లలో పిపిపిపట్ల నమ్మకం తగ్గుతుందన్న అంచనాలున్నాయి. 2027లో జరిగే అధ్యక్ష ఎన్నికల్లో కూడా ఈ కుంభకోణం ప్రభావం పిపిపిపై ఎక్కువ ఉంటుందని అంచనా. దక్షిణకొరియా ప్రజల్లో ఎక్కువగా నైతిక విలువలు,నీతినియమాలకు యువతపట్టం కడుతుంది. ఇప్పుడు యూన్‌సక్ సియోల్‌కు తన సతీమణి చేసిన నిర్వాకం వల్ల ఆనమ్మకం కోల్పోతామేమోనన్న భయం కూడా వెంటాడుతోంది. గతంలో కూడా కొందరు అధ్యక్షులు ఇలాగే ముడుపులకు ఆశపడి, రహస్య కెమేరాల్లో పట్టుబడి పదవులు కోల్పోయి,కారాగారవాసం చేస్తున్న సందర్భాలు అనేక ఉన్నాయి. దక్షిణకొరియాలో అవినీతికి పాల్పడే రాజకీయ నేతలు, ప్రజాప్రతినిధులకు ప్రజల్లో అంతగా విశ్వాసం ఉండదు. అందువల్లనే ఇప్పుడు యూన్‌సక్ ఇయోల్‌కు రానున్న ఎన్నికలు విషమ పరీక్షగా మారాయని నిస్సందేహంగా చెప్పవచ్చు. ●



కిమ్‌కియోన్‌హీ

# రహదారులపై మృత్యుకేళి ఆగేదెలా?



**డాక్టర్ నీలం సంపత్**

ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాల్లో భాగంగా 2020 నాటికే దేశంలో రహదారి ప్రమాదాలను సగానికి సగం తగ్గిస్తామంటూ బ్రజీలియా ఒప్పందంపై సంతకం చేసిన భారతదేశం సదరు గడువును2024కు పెంచి అది కూడా సాధ్యంకాదనే సత్యాన్ని గ్రహించి చివరిగా 2030 వరకు ఆ లక్ష్యాన్ని చేరుకుంటామని ప్రకటించడం గమనార్హం. నిజానికి వివిధ ప్రపంచ బ్యాంక్ ప్రాధికార రోడ్డు ప్రమాదాల నివారణ పథకాల అమలుతో ప్రపంచంలో రోడ్డు ప్రమాదాలు ఐదు శాతం తగ్గగా, ఐరోపా దేశాలలో మాత్రం రహదారి ప్రమాదాలు 2016 నాటికే ఐక్యరాజ్య సమితి నిర్దేశించిన లక్ష్యమైన యాభైశాతం మేరకు రోడ్డు ప్రమాదాలను తగ్గించగలగడం అభినందనీయమే. అయితే సర్కారు లెక్కల ప్రకారమే ప్రపంచ సరళికి భిన్నంగా మనదేశంలో మాత్రం గతేడాదితో పోల్చినప్పుడు రోడ్డుప్రమాదాలు పదకొండు శాతం, మృతుల సంఖ్య తొమ్మిది శాతం, క్షతగాత్రుల సంఖ్య పదిహేను శాతానికిపైగా పెరగడం నిస్సందేహంగా ఆందోళన కలిగించేదేనని చెప్పకతప్పదు. నిజానికి దేశ రహదారులలో రెండు శాతంగా ఉన్న జాతీయరహదారులపై అరవై రెండు శాతం ప్రమాదాలు జరగడం, దానికి కారణం మితిమీరిన వేగంతో వాహనాలను నడుపుతుండడం, రహదారుల నిర్మాణంలో లోపాలతోపాటు ప్రమాదకరమైన మలుపులు, లోపభూయిష్టమైన రోడ్ సైనేజ్‌లతోపాటు ఇంకా అనేక కారణాలు ఉన్నప్పటికీ కేవలం డ్రైవర్ల తప్పిదాల మూలానే ప్రమాదాలు జరుగుతున్నాయనే ప్రభుత్వవాదనను అఖిల భారత మోటారు ట్రాన్స్‌పోర్టర్‌ల సంఘం తోసిరాజంటోంది. ఈ నేపథ్యంలో సదరు రోడ్డు ప్రమాదాలలో పాలుపంచుకున్న వాహనాలేవో, సదరు వాహనాలను నడిపిన డ్రైవర్లెవరో తెలిసే అవకాశమే లేని హిట్ అండ్ రన్‌వాహనాలు డ్రైవర్లే రోడ్డు ప్రమాదాలలో సింహభాగాన్ని ఆక్రమించుకోవడాన్ని కేంద్ర ప్రభుత్వం సీరియస్‌గా పరిగణించింది. ఈ తరహా ప్రమాదాల్లో గతమూడేళ్ల కాలంలో నుండి యేటా నలభైవేల పైచిలుకు వివిధ రకాల వాహనచోదకులు, రోడ్డు యూజర్లు ప్రాణాలను కోల్పోతున్నారని నేషనల్ క్రైమ్ రికార్డ్సు బ్యూరో గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. మరోవైపు నిజానికి చోదకుల నిర్లక్ష్యంతో తప్పులతో జరిగే ఈ మరణాల ఘటనలతో పోల్చినప్పుడు దేశంలో నేరపూరిత లక్ష్యంతో, ఉద్దేశపూర్వకంగా జరుగుతున్న హత్యలు ఇందులో సగం కూడా లేకపోవడం ప్రభుత్వాన్ని ఆలోచింపచేసిన నేపథ్యంలో నిన్నటికినిన్న భారత శిక్షాస్మృతి నుండి భారత న్యాయ సంహితగా పేరు మార్చబడిన నేర న్యాయచట్టాలలో ఓ కీలక సవరణను ప్రతిపాదించి ఆమోదించడం దేశవ్యాప్త చర్చకు డ్రైవర్ల ఆందోళనకు తెరదీసింది. ఈ చట్టం ఇండియన్ పీనల్ కోడ్ రూపంలో ఉన్నప్పుడు హిట్ అండ్ రన్ కేసుల్లో ఐపిసి సెక్షన్ 304(ఏ) కింద అభియోగంమోపి రెండేళ్లజైలు శిక్షతో పాటు సాధారణ జరిమానా లేదా నేరాన్ని బట్టి రెండింటినీ ఏకకాలంలో విధించేది. అయితే భారత న్యాయ సంహితగా మారిన తర్వాత ఇలాంటి ఘోర ప్రమాదాలను అరికట్టడం కోసం రెండు సెక్షన్ ద్వారా శిక్షలను ఖరారు చేయాలనే సవరణను తీసుకురావడం గమనార్హం.మొదటిది సెక్షన్104(1) ప్రకారం ప్రమాదాన్ని చేసిన వారు మానవతా దృక్పథంతో ప్రమాదాల బాధితులను, క్షతగాత్రులను తక్షణమే ప్రమాద స్థలం నుండి హాస్పిటల్‌కు చేర్చడం, ఒకవేళ అలా చేయడానికి ప్రయత్నిస్తే సంఘటన స్థలంలో ప్రజలు తమపై దాడి చేసి గాయపరుస్తారేమోనని భయపడినప్పుడు వంద డయల్ ద్వారా పోలీసులకు సమాచారమిచ్చినప్పుడు లేదా నేరుగా పోలీసులకు లొంగిపోయినప్పుడు, మెజిస్ట్రేట్ ఎదుట హాజరై ప్రమాద సంఘటన విషయాన్ని తెలియచేసినప్పుడు సదరు రోడ్డు ప్రమాదాల ఘటనలో గాయపడిన వారు ప్రాణాలు కోల్పోయినా ఆ నేరం బెయిలబుల్ నేరంగా భావించబడి గరిష్ఠంగా ఐదు సంవత్సరాల జైలుశిక్షతోపాటు తక్కువ జరిమానాలే విధించబడతాయి. రెండోది



సెక్షన్ 104(2)ప్రకారం ప్రమాదాలు చేసిన డ్రైవర్లపై చర్యలకు పూనుకోకుండా ప్రమాదస్థలం నుండి పారిపోయి అజ్ఞాతంలోకి వెళ్లినప్పుడు వారు చేసిన నేరం నాన్ బెయిలబుల్ నేరంగా గుర్తించబడి సదరు నేరానికి పాల్పడి పారిపోయిన వారికి గరిష్ఠంగా పది సంవత్సరాల జైలుశిక్షతోపాటు ఏడు లక్షల రూపాయల వరకు జరిమానా విధించడం జరుగుతుంది.ఓ మనిషి సాటి మనిషి మరణానికి కారకుడై ప్రమాద స్థలాల నుండి పారిపోతున్న క్రమంలో ప్రమాదాల బారినపడినవారు గోల్డెన్ అవర్‌లో తక్షణ వైద్య సహాయం అందక మరణిస్తున్నారు.ప్రమాదాలను చేసిన వాహనాల వివరాలు తెలియక చట్టబద్ధంగా మరణించినవారికి, క్షతగాత్రులకు అందాల్సిన థర్డ్‌పార్టీ బీమా సదుపాయాలు అందడం లేదు. రోడ్డు యూజర్ల ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యతలో భాగంగానే భారత న్యాయసంహిత లోని సెక్షన్ 104(2) నిబంధనను చేర్చి అందులో భాగంగానే భారీ జరిమానాలు, కఠిన శిక్షలకు తెరదీయాల్సివచ్చిందని ప్రభుత్వంవాదిస్తోంది. ఈ వాదనని తోసిపుచ్చుతున్న లారీ, ట్రక్ డ్రైవర్లు మాత్రం అత్తెసరు జీతంతో ఆరుగాలం తమ కుటుంబాలకుదూరంగా భిన్న వాతావరణ పరిస్థితులలో వాహనాలను నడుపుతున్న మేము మా నియంత్రణలో లేనికారణాలతో రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు పదేళ్ల జైలు శిక్షతోపాటు భారీ జరిమానాలు మా కుటుంబాలకు తీరని నష్టాన్నికలిగిస్తాయి.కాబట్టి గతంలోలాగే రెండేళ్లకు మించకుండా జైలుశిక్షను విధించాల్సిందే. అలాగే స్వల్ప మొత్తం జరిమానాలతో సరిపెట్టే విధంగామళ్లీ చట్టాన్ని మార్చాల్సిందేనంటూ దేశవ్యాప్త ఉద్యమానికి తెరదీయడంతో దేశంలోసాధారణ జనజీవనం స్తంభించడంగమనార్హం.ఈ ఆకస్మాత్ పరిణామంతో దిగొచ్చిన కేంద్ర ప్రభుత్వం సవరించిన సదరు చట్టనిబంధనల అమలును తాత్కాలికంగా నిలిపి వేయడంతోపాటు మీతో సమగ్రచర్చల తర్వాతనే అమలు చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో సమ్మె విరమణతో దేశంఊపిరిపీల్చుకుందని చెప్పకతప్పదు. ఈ దేశ రహదారులపై హిట్అండ్ రన్ రూపంలో ఘోరప్రమాదాలు చోటు చేసుకోవడంతోప్రజాప్రభుత్వం సదరు దురదృష్టకర సంఘటనలను నివారించడానికి అవసరమైన చట్టపరమైన చర్యలను అనివార్యంగా తీసుకోవాల్సిందే. అందులో భాగంగానే భారత న్యాయసంహితలో సెక్షన్104(2)ద్వారా ప్రమాదాలను చేసి పారిపోతున్న వారిపై కఠిన శిక్షతోపాటు భారీ జరిమానాలను ప్రతిపాదించడం జరిగిందనీ, తద్వారా హిట్ అండ్ రన్ దుర్ఘటనలు గణనీయంగా తగ్గుతాయని న్యాయ నిపుణుల నిశ్చితాభిప్రాయం.మరోవైపు ప్రభుత్వాలు సైతం రోడ్డు, రవాణాశాఖలతోపాటు పోలీసుశాఖలకు హిట్ అండ్ రన్ ప్రమాదాలను నిరోధించడానికి అవసరమైన సిసి సర్వేయిలెన్స్‌తో కూడిన నిఘా నేత్రాల ఏర్పాటు, మితిమీరిన వేగాన్ని రికార్డు చేసే స్పీడ్ గన్‌లతో కూడిన రోడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ని అభివృద్ధి చేసి అందించడంతోపాటు, వాహనాల ఫిట్‌నెస్‌ని ఎప్పటికప్పుడు తనిఖీచేయడానికి అవసరమైన సంఖ్యలో రవాణాశాఖ సిబ్బందిని నియామకం చేయడంతో పాటు వారికవసరమైన అన్ని అవస్థాపనాసౌకర్యాలను తక్షణమే సమకూర్చాలి.మెజార్టీ రోడ్డు ప్రమాదాలు మానవ తప్పిదాలతోనే జరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వాలు ప్రభుత్వేతర సేవాసంస్థలతో సమన్వయంతో అన్ని రకాల వాహన చోదకులకు,రోడ్డు యూజర్లకు రోడ్డు భద్రతలపై భద్రతతో కూడిన ప్రయాణాన్ని కొనసాగించడానికి అవసరమైన అవగాహనను కల్పించడం ద్వారారోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చు.అదే విధంగా మారుతున్న వాహనాల ఫీచర్లను, రహదారుల స్థితిగతులను, సిగ్నలింగ్ వ్యవస్థను దృష్టిలో పెట్టుకుని డ్రైవర్లకు ఎప్పటికప్పుడు డ్రైవింగ్‌లో పునశ్చరణ శిక్షణను ఇప్పించడం ద్వారా మాత్రమే వారిని ఉత్తమ వాహన చోదకులుగా మార్చవచ్చు. అది జరిగినప్పుడే ఐక్య రాజ్యసమితి ఆశించిన మేరకు ఈ దేశంలో రోడ్డు ప్రమాదాలను యాభైశాతం తగ్గించాలనే ప్రభుత్వలక్ష్యం కూడా నెరవేరుతుంది. ఈ నేపథ్యంలోనే దేశంలో ప్రతి యేటా మోర్త్ నేతృత్వంలో కొనసాగే 35వ నేషనల్ రోడ్ సేఫ్టీ ఉత్సవాలను ఈ నెల 15 నుండి ఫిబ్రవరి 14వరకు జరపాలని అన్ని రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాల్లో ఉన్న స్టేక్ హోల్డర్లందరికీ మోర్త్ విస్తృతమైన ఆదేశాలను జారీ చేయడం జరిగింది. నెల రోజులపాటు జరిగే ఈ అవగాహన కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించడం కోసం జిల్లాకు ఒకలక్ష నుండి మూడు లక్షల రూపాయల నిధులను కేటాయించడం అభినందనీయమే. ●

# దేశంలో 96 కోట్ల మంది ఓటర్లు



## వీరిలో 47 కోట్ల మంది మహిళా ఓటర్లు

**న్యూఢిల్లీ, జనవరి 27:** దేశంలో ఓటు హక్కును వినియోగించుకునేందుకు అర్హులైన ఓటర్ల సంఖ్య 96 కోట్లకు చేరిందని కేంద్ర ఎన్నికల కమిషన్ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. వీరిలో మహిళా ఓటర్లు 47 కోట్ల మంది ఉన్నారని ఇసి తెలిపింది. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో 96 కోట్ల మంది ఓటు హక్కు వినియోగించుకునేందుకు అర్హులని పేర్కొంది. ఈ సంఖ్య 2019 సార్వత్రిక ఎన్నికల్లో 91 కోట్లు ఉండగా ప్రస్తుతం దానికంటే 5 కోట్ల అధికం కావడం విశేషం. అలాగే, అర్హులైన ఓటర్లలో 1.73 కోట్ల మంది 18,19 యేళ్ల వయసువారు ఉన్నట్లు తెలిపింది. దేశవ్యాప్తంగా 18వ లోక్‌సభ ఎన్నికల నిర్వహణ కోసం 12 లక్షల పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసే అవకాశం ఉందని, దాదాపు 1.5 కోట్ల మంది సిబ్బందిని విధుల్లో నియమించనున్నట్లు ఇసి వర్గాలు వెల్లడించాయి. గతేడాది రాజకీయ పార్టీలకు ఎన్నికల కమిషన్ పంపిన ఓ లేఖ ప్రకారం దేశంలో 1951లో 17.32 కోట్ల మంది నమోదిత ఓటర్లు ఉండగా 1957 నాటికి 19.37 కోట్లు ఉన్నారు. ఇక 2019 నాటికి ఈ సంఖ్య 91.20 కోట్లకు చేరింది. తొలి సాధరణ ఎన్నికల్లో 45 శాతం పోలింగ్ నమోదయింది. గత పార్లమెంట్ ఎన్నికల్లో ఇది 67 శాతంగా ఉంది. మొత్తం ఓటర్లలో 18 లక్షల మంది దివ్యాంగులు ఉన్నారు. కాగా 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కేంద్ర ఎన్నికల కమిషన్ పనితీరుపై ప్రశంసలు కురిపించారు. మన ప్రజాస్వామ్యం విశాలత, ప్రయాణంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నందుకు ఇసిని అభినందించారు. ఇసి ఇప్పటివరకు 17 పార్లమెంట్ ఎన్నికలు, 400కి పైగా అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించిందని ఆమె పేర్కొన్నారు. కాగా, పార్లమెంట్ ఎన్నికలకు ముందు ఇసి ఓటర్ల అవగాహన ప్రచారాన్ని ప్రారంభించింది. ఎన్నికల పండుగ దేశానికి గర్వకారణం అనే ట్యాగ్‌లైన్‌తో దీనిని చేపట్టింది. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్ రాజకీయ పార్టీలు విభజన కంటే ప్రేరణ కల్పించే చర్చల్లో పాల్గొనాలని కోరారు. దేశంలోని అన్ని ప్రాంతాల్లో నివసిస్తున్న ఓటర్లకు ఏర్పాట్లు చేయడం అంత సులభం కాదు. అన్ని రకాల సవాళ్లు ఉన్నప్పటికీ, ఎన్నికల కమిషన్ బృందం ఈ కష్టమైన పనిని నిర్వహిస్తుంది. ఇది మన ప్రజాస్వామ్యం సాధించిన గొప్ప విజయం అని రాష్ట్రపతి అన్నారు. కాగా, మరో నెల రోజుల్లో ఎన్నికలకు షెడ్యూల్ వెల్లడి కానుంది.



## 11 సీట్ల ఫార్ములా ప్రకటించిన

# సమాజ్‌వాదీ పార్టీ

## చర్చలు కొనసాగుతున్నాయన్న కాంగ్రెస్

**లక్నో, జనవరి 27:** బీహార్ రాజకీయాల్లో తలెత్తిన హైడ్రామా లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిపై పోరాటానికి ఏర్పడిన ఇండియా కూటమికి గట్టి దెబ్బగా విశ్లేషణలు వెలువడుతున్న నేపథ్యంలో ఉత్తరప్రదేశ్‌లోని సమాజ్‌వాదీ పార్టీ, కాంగ్రెస్ మధ్య సీట్ల ఒప్పందంపై అవగాహన కుదిరిన సంకేతాలు వెలువడుతున్నాయి. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో 11 స్థానాల్లో కాంగ్రెస్ పోటీ చేస్తుందని సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్‌యాదవ్ ప్రకటించారు. 'కాంగ్రెస్‌తో మా స్నేహపూర్వక కూటమి 11 బలమైన సీట్లతో శుభారంభమైంది. గెలుపు ఈక్వేషన్లతో ఈ ట్రెండ్ ముందుకు సాగుతుంది. ఇండియా కూటమి, పిడిఎ వ్యూహం చరిత్రను మారుస్తుంది'అని అఖిలేష్ ట్వీట్ చేశారు.

**కాంగ్రెస్ స్పందన..**

అఖిలేష్ ట్వీట్ వెలువడిన కొద్దిసేపటికే కాంగ్రెస్ స్పందించింది. డీల్ ఇంకా కుదరలేదని కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్ రమేశ్ తెలిపారు. ఉత్తర ప్రదేశ్‌కు సంబంధించిన అఖిలేష్ యాదవ్, అశోక్‌గెహ్లోట్ మధ్య చర్చలు జరుగుతున్నాయని, త్వరలోనే వారు కలుసుకుంటారని, చర్చలు ముగిసిన తర్వాతే ఫార్ములా (సీట్ల పంపకం) ఏమిటనేది చెప్పగలమని ఆయన అన్నారు. కాగా, తనకు ఇంకా ఎలాంటి సమాచారం లేదని యుపి కాంగ్రెస్ అధ్యక్షుడు అజయ్‌రాయ్ తెలిపారు. సీట్ల పంపకాలపై సమాజ్‌వాదీ పార్టీతో కాంగ్రెస్ అగ్రనాయకత్వం చర్చలు కొనసాగుతున్నాయని తెలిపారు.

ఉత్తరప్రదేశ్‌లో మొత్తం 80 లోక్‌సభ స్థానాలు ఉండగా.. రాష్ట్రీయ లోక్‌దళ్ (ఆర్ఎల్‌డి)తో ఇప్పటికే సీట్ల పంపకాన్ని సమాజ్‌వాదీ పార్టీ ఖరారు చేసింది. ఆ ప్రకారం ఆర్ఎల్‌డి 7 సీట్లలో పోటీ చేయనుంది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి 71 సీట్లు గెలుచుకోగా, సమాజ్‌వాదీ పార్టీ 5 సీట్లు, కాంగ్రెస్-2, ఆర్ఎల్‌డి ఒక సీటు గెలుచుకున్నాయి.

కాగా, పశ్చిమబెంగాల్‌లో 'ఇండియా' కూటమితో పొత్తు లేదని మమతాబెనర్జీ ఇటీవల ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీకి పలు ప్రతిపాదనలు ఇచ్చినప్పటికీ వాటిని నిర్ద్వంద్వంగా ఆ పార్టీ తోసిపుచ్చినందున టిఎంసి ఒంటరిగానే ఎన్నికలకు వెళ్తుందని ఆమె తెలిపారు. మరోవైపు, పంజాబ్‌లోనూ కాంగ్రెస్‌తో పొత్తు లేకుండా ఒంటరిగానే పోటీ చేస్తామని 'ఆప్' ముఖ్యమంత్రి భగవంత్ మాన్ ఇటీవల తెలిపారు.

## పాకిస్థాన్‌లో న్యుమోనియా విజృంభణ

### మూడువారాల్లో 200 మంది చిన్నారుల మృతి!

**ఇస్లామాబాద్, జనవరి 27:** పాకిస్థాన్‌లో న్యుమోనియా విజృంభిస్తోంది. ఈ ఏడాది ప్రారంభం నుంచి ఇప్పటి వరకు సుమారు 10వేలకు పైగా న్యుమోనియా కేసులు నమోదయ్యాయి. ఈ మూడు వారాల్లో న్యుమోనియా కారణంగా పంజాబ్ ప్రావిలో 200మందికిపైగా చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. ప్రావిన్సు జనవరి తేదీ నుంచి ఇప్పటి 10,520 కేసులు నమోదైనట్లు పంజాబ్ ప్రభుత్వం తెలిపింది. మొత్తం 220మంది చిన్నారులు మరణించినట్లు పేర్కొంది. ఐదేళ్ల లోపు వారే. పంజాబ్ రాజధాని లాహోర్‌లో అతిశీతల కారణంగా ఈ మరణాలు సంభవించినట్లు తెలిపింది. ప్రాణాలు కోల్పోయినవారు పోషకాహార లోపంతో చనిపోయినట్లు న్యూమోనియా వాక్సిన్ తీసుకోని వారేనని స్పష్టం చేసింది. దీనికారణంగా ఆపధర్మ ప్రభుత్వం ఉదయం పాఠశాలలు తెరుచుకోవడంపై నిషేధం విధించింది.

## ఒక్కో ఆప్ ఎమ్మెల్యేకు

# రూ.25 కోట్లు ఆఫర్ చేసింది



### బిజెపిపై కేజ్రీవాల్ సంచలన ఆరోపణలు

**న్యూఢిల్లీ, జనవరి 27:** తమ ప్రభుత్వాన్ని కూల్చేయడానికి బిజెపి కుట్రలు చేస్తోందని ఆప్ అధినేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సంచలన ఆరోపణలు చేశారు. ఏడుగురు ఆప్ ఎమ్మెల్యేలకు ఒక్కొక్కరికి రూ.25 కోట్లు ఆఫర్ చేసిందని కేజ్రీవాల్ ఆరోపించారు. తమ ఎమ్మెల్యేలతో బిజెపి చర్చలు జరుపుతోందని, ఢిల్లీ మద్యం పాలసీ కేసుకు సంబంధించి ముఖ్యమంత్రిని త్వరలో అరెస్టు చేస్తామని బెదిరించిందని కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఢిల్లీలోని ఆప్ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు వ్యూహరచన చేస్తోందని ఈ మేరకు కేజ్రీవాల్ ట్వీట్ చేశారు. ఢిల్లీలో ఆప్‌కు చెందిన ఏడుగురు ఎమ్మెల్యేలతో బిజెపి ఇటీవల సంప్రదింపులు జరిపింది. కొద్ది రోజుల్లో కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేస్తామని తర్వాత ఎమ్మెల్యేలను చీల్చి తమ వైపు తిప్పుకుంటామని చెప్పారు. ఇప్పటికే 21 మంది ఆప్ శాసన సభ్యులతో మాట్లాడాం. మరికొంత మందితోనూ టచ్‌లో ఉన్నాం. అనంతరం ఆమ్ ఆద్మీ ప్రభుత్వాన్ని కూల్చివేస్తాం. మీరు కూడా మా వెంట రావాలి రూ.25 కోట్లు ఇస్తాం, బిజెపి టికెట్‌పై పోటీ చేయాల్సి ఉంటుంది అని చెప్పినట్లు కేజ్రీవాల్ ఆరోపించారు.

21 మంది ఎమ్మెల్యే లను సంప్రదించినట్లు ప్రచారం జరుగుతున్నప్పటికీ కేవలం ఏడుగురు ఎమ్మెల్యేలను మాత్రమే సంప్రదించారని ఆప్‌కి అందుబాటులో ఉన్న సమాచారం సూచిస్తోందని, వారందరూ వారి ఆఫర్‌ను గట్టిగా తిరస్కరించారని కేజ్రీవాల్ చెప్పారు. మద్యం కుంభకోణంలో నన్ను అరెస్టు చేయలేక ఢిల్లీలోని మా ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు బిజెపి కుట్ర పన్నుతోంది. కానీ వారి ప్రయత్నాలు ఏ మాత్రం సఫలం కావు. దేవుడు, ప్రజలు ఎల్లప్పుడూ మాకు మద్దతుగా ఉంటారు.

మా ఎమ్మెల్యేలంతా కూడా గట్టిగానే కలిసి ఉన్నారు. ఈసారి కూడా ఈ వ్యక్తులు తమ దుర్మార్గపు కుట్రల్లో విఫలమవుతారు అని కేజ్రీవాల్ వ్యాఖ్యానించారు. ఆప్ చేస్తున్న మంచి పనులను చూసి ఓర్వలేక తన ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని కేజ్రీవాల్ దుయ్యబట్టారు. అనేక అడ్డంకులు ఉన్నప్పటికీ ఢిల్లీ ప్రజలు ఆప్ పట్ల అపారమైన ప్రేమను కలిగి ఉన్నారని, ఎన్నికల్లో బిజెపిని ఓడించారని అన్నారు. అయితే గతంలోనూ కేజ్రీవాల్ ఇటువంటి ఆరోపణలు చేయడం గమనార్హం.



## తండ్రి కాబోతున్న ముఖ్యమంత్రి

**చండీగఢ్, జనవరి 27:** రిపబ్లిక్ వేడుకల్లో భాగంగా పంజాబ్ సిఎం భగవంత్‌మాన్ తన వ్యక్తిగత విషయానికి సంబంధించిన గుడ్ న్యూస్ చెప్పారు. త్వరలో తాను తండ్రి కాబోతున్నట్లు చెప్పారు. తన భార్య గురుప్రీత్‌కౌర్ ప్రస్తుతం ఏడు నెలల గర్భిణీ అని వెల్లడించారు. రిపబ్లిక్ డే సందర్భంగా లూథియానాలోని పంజాబ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో మాన్ పతాకావిష్కరణ చేశారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ప్రజలనుద్దేశించి ప్రజలనుద్దేశించి ప్రసంగించిన భగవంత్‌మాన్ తన భార్య డాక్టర్ గురుప్రీత్‌కౌర్ గర్భవతి అని మార్చిలో బిడ్డకు జన్మనివ్వబోతున్నట్లు ప్రకటించారు. మార్చిలో ఒక శుభవార్త వస్తుంది.

నా భార్య డాక్టర్ గురుప్రీత్ కౌర్ 7 నెలల గర్భవతి. ఒక సామాజిక సమస్యపై అవగాహన కల్పించేందుకు ఈ ప్రకటన చేస్తున్నా అని మాన్ ప్రకటించారు. కొందరు లింగనిర్ధారణ పరీక్షలు చేసి ఆడపిల్ల అని తెలిస్తే అబార్షన్లు చేయడాన్ని వ్యతిరేకించాలన్నారు. ఆరోగ్యం ప్రకృతిప్రసాదించిన అతి పెద్ద వరమన్న మాన్ అబ్బాయి అయినా అమ్మాయి అయినా సరి సమానంగా ప్రేమించాలన్నారు. అబ్బాయిలు, అమ్మాయిలు అనే తేడాలు వద్దని ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

పుట్టబోయే బిడ్డ లింగాన్ని గుర్తించేందుకు ప్రయత్నించవద్దని ప్రజలకు విజప్తి చేశారు. దేవుని ఆశీర్వాదం ఏ రూపంలో వస్తుందో ఎవరికీ తెలియదు. తాము కూడా ఇప్పటి వరకు పుట్టేది ఆడ, మగ అనేది తెలుసుకోలేదని తెలుసుకోవాలనుకోవటం లేదని అన్నారు. కాగా భగవంత్‌మాన్ పంజాబ్ సిఎంగా బాధ్యతలు చేపట్టాక డాక్టర్ గురుప్రీత్ కౌర్‌ను జులై 2022లో వివాహం చేసుకున్నారు. ఆమె మాన్‌కి రెండవ భార్య. అంతకుముందే అతను మరో పెళ్లి చేసుకుని విడాకులు తీసుకున్నారు. వీరి వివాహానికి ఆప్ అధ్యక్షుడు అరవింద్ కేజ్రీవాల్ సహా పలువురు సన్నిహితులు హాజరయ్యారు.

## నేడు సుప్రీంకోర్టు వజ్రోత్సవ వేడుకలు

### హాజరుకానున్న ప్రధాని మోడీ

### ఒకే వేదికపై 34 మంది సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, 25 హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులు

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త :** సుప్రీంకోర్టును 1950 జనవరి 28 న ప్రారంభించి 75 సంవత్సరాలు అయిన సందర్భంగా వజ్రోత్సవ వేడుకలను రంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా (సిజేఐ) వైవి చంద్రచూడ్ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు. ఈ వేడుకలకు న్యూ ఢిల్లీలోని సుప్రీంకోర్టు ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. విద్యుద్దీపాల ధగధగలతో క్యాంపస్ వెలిగిపోతోంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆదివారం వేడుకలను సుప్రీంకోర్టు అడిటోరియంలో ఘనంగా నిర్వహించనున్నారు. వేడుకలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు జరిగే చారిత్రక వేడుకలకు 34 మంది సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, దేశంలోని 25 హైకోర్టులకు చెందిన ప్రధాన న్యాయమూర్తులు సైతం ఒకే వేదికను పంచుకోవడం విశేషం. ఈ సందర్భంగా 75 సంవత్సరాల సావనీర్‌ను ప్రధాని ఆవిష్కరిస్తారు. ఎన్నెన్నో చారిత్రక సన్నివేశాలు, సందర్భాలు, తీర్పులు సావనీర్‌లో అందుబాటులోకి తెచ్చారు. అంతేగాక సర్వోన్నత న్యాయస్థానానికి సంబంధించిన డిజిటల్ సుప్రీంకోర్టు రిపోర్ట్స్, డిజిటల్ కోర్టులు 2.0 కొత్త వెబ్‌సైట్‌ను లాంచ్ చేస్తారు. ఈ వెబ్‌సైట్ లో సుప్రీంకోర్టు తీర్పులను ఉచితంగానే చూసే అవకాశం ఉంది. 1950 నుంచి ఇప్పటి వరకు 519 వాల్యూమ్స్, 36,308 కేసుల రిపోర్టులను గూర్చి వెబ్‌సైట్‌లో అందుబాటులోకి తెచ్చారు.


## దేశంలో ఒక్కరోజులో కరోనా కేసులు 159

### ఒకరు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి27:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 159 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ఒక్కరు మరణించారు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,24,894కు చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,89,827మంది కోలుకోగా 1623మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,444కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,75,035కి చేరగా, 80,26,127 మంది వరకు కోలుకున్నారు.

## నిజ్జర్ హత్య కేసులో భారత్ నుంచి పూర్తి సహకారం

### కెనడా మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ కీలక వ్యాఖ్యలు




**ఒట్టావో, జనవరి 27:** ఖలిస్తానీ ఉద్యమ నేత హర్దీప్‌సింగ్ నిజ్జర్ హత్య కేసు విచారణలో భారత్ నుంచి పూర్తి సహకారం అందుతోందని కెనడా తాజా మాజీ నేషనల్ సెక్యూరిటీ అండ్ ఇంటెలిజెన్స్ అడ్వైజర్ జోడీ థామస్ తెలిపారు. శుక్రవారం ఆమె తన పదవి నుంచి పదవీవిరమణ పొందారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. 'నిజ్జర్ హత్య కేసు విచారణలో భారత్ పూర్తిగా సహకరిస్తోంది. రెండు దేశాల మధ్య సంబంధాలు మళ్లీ బలోపేతమయ్యే దిశగా ముందుకు వెళుతున్నాయి. నిజ్జన్ హత్య కేసులో ఇంటిగ్రేటెడ్ హోమిసైడ్ ఇన్వెస్టిగేషన్ టీమ్ విచారణ చేస్తోంది. విచారణ సాఫీగా సాగేందుకు భారత్ మాతో కలిసి పనిచేస్తోంది' అని థామస్ చెప్పారు. కెనడాలోని బ్రిటిష్ కొలంబియాలో ఉన్న సర్రే నగరంలో 2023 జూన్ 18న నిజ్జర్ హత్య జరిగింది. ఈ హత్యకు భారత్ రీసెర్చ్ అండ్ అనాలిసిస్ (రా) వింగ్‌కు చెందిన ఏజెంట్లకు ఉన్న లింకుపై విచారణ చేపట్టామని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో అప్పట్లో ఆ దేశ హౌజ్ ఆఫ్ కామన్స్‌లో చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. ఈ వ్యాఖ్యల తర్వాత ఇరు దేశాలు రాయబారులను పరస్పరం బహిష్కరించాయి. ట్రూడో వ్యాఖ్యలు అభ్యంతరకరమని అప్పట్లో భారత్ ఖండించింది.

## కేరళ గవర్నర్‌కు ఎస్ఎఫ్ఐ నిరసన సెగ

**తిరువనంతపురం, జనవరి 27:** తన కాన్వాయ్ వెళ్తుంగా ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు నిరసన తెలపడంతో కేరళ గవర్నర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కెరళ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ అనూహనయంగా వ్యవహరించారు. తన కారు దిగి, రోడ్డుపక్కన ఒక షాపు ముందు బైఠాయించారు. తనపై నిరసన తెలిపిన ఎస్ఎఫ్ఐ కార్యకర్తలను అరెస్టుచేయాలంటూ డిమండ్ చేస్తూ అలా అభ్యంతరం వ్యక్తం చేశారు. కొల్లాం జిల్లాలో ఈ ఘటన జరిగింది. గవర్నర్ ఓ కార్యక్రమానికి వెళ్తుండగా, అధికార సిపిఎం అనుబంధ సంస్థ ఎస్ఎఫ్ఐకు చెందిన కార్యకర్తలు నిబంధనలు విరుద్ధంగ నల్లజెండాలను ప్రదర్శించి నరసన తెలపడం ఆయన ఆగ్రహానికి కారణమైంది. ఆయన వెంటనే కారుదిగి, దగ్గర్లోని షాపు నుంచి కుర్చీతీసుకుని రోడ్డు పక్కన వేసుకుని కూర్చున్నారు. పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నా దృశ్యాలు టీవీ ఛానెళ్లలో ప్రసారం అయ్యాయి. కేరళలో గవర్నర్, సీఎంలమధ్య చాలా కాలంగా వివాదం నెలకొన్న విషయం తెలిసిందే. ప్రభుత్వం పంపించిన ఏ బిల్లులను గవర్నర్ ఆమోదించకపోవడం, యూనివర్సిటీ నియామకాల్లో ప్రభుత్వ జోక్యం వంటి అంశాలపై ఇద్దరి మధ్యా గవర్నర్ ఆమోదించకపోవడం, యూనివర్సిటీ నియామకాల్లో ప్రభుత్వ జోకనయం వంటి అంశాలపై ఇద్ద మధ్యా బేధాభిప్రాయాలు నెలకొన్నాయి. ఈక్రమంలోనే తాజా ఘటన చోటు చేసుకుంది.

## 'ఆమెకు రూ. 692 కోట్లు చెల్లించాల్సిందే'

### ట్రంప్‌నకు భారీ జరిమానా



**న్యూయార్క్, జనవరి 27:** అమెరికా అధ్యక్ష పీఠంపై రెండోసారి కూర్చోవాలని కలలు కంటున్న మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు కోర్టు కేసుల్లో వరస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. అమెరికన్ మాజీ కాలమిస్ట్ జీన్ కరోల్ దాఖలు చేసిన పరువు నష్టం కేసులో న్యూయార్క్‌లోని మాన్‌హటన్ ఫెడరల్ కోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఈ కేసులో ట్రంప్ ఆమెకు 83.3 మిలియన్ డాలర్లు (భారత కరెన్సీలో దాదాపు రూ.692 కోట్లకు పైమాటే) చెల్లించాలని ఆదేశించింది. కొన్నేళ్ల క్రితం తనపై లైంగిక వేధింపులకు పాల్పడిన ట్రంప్ .. ఇప్పుడు పరువు భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేశారంటూ కరోల్ ఇటీవల దావా వేశారు. దీనిపై విచారణ జరిపిన కోర్టు తాజాగా ట్రంప్‌నకు ఏ భారీ జరిమానా విధిస్తూ తీర్పు నిచ్చింది. ఆమెకు నష్టపరిహారం కింద 18.3 మిలియన్ డాలర్లతో పాటు భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు చేయకుండా ఉండేలా మరో 65 మిలియన్ డాలర్లు చెల్లించాలని న్యాయస్థానం ఆదేశించింది. ఈ కేసుపై ఫెడరల్ కోర్టులో విచారణ జరుగుతుండగా ట్రంప్ అనూహ్యంగా కోర్టుహాలు నుంచి బయటకు వెళ్లి పోయాడు. కాగా .. ఈ వ్యవహారంలో ట్రంప్‌నకు ఇప్పటికే మరో కోర్టు జరిమానా విధించింది. కరోల్ ట్రంప్ లైంగికంగా వేదించారని గతేడాది మే నెలలో కోర్టు నిర్ధారించింది. అందుకు గాను ఆమెకు 5 మిలియన్ డాలర్లు చెల్లించాలని ఆదేశించింది. అయితే, కరోల్ తన రచనలను విక్రయించుకోవడం కోసం అసత్య ఆరోపణలు చెస్తున్నారని ట్రంప్ విమర్శించడంతో పరువునష్టం కేసు దాఖలైంది. దీనిపైనే తాజాగా మాన్‌హటన్ ఫెడరల్ కోర్టు విచారించి.. అమెకు అదనంగా మరో 83.3 మిలియన్ డాలర్లు చెల్లించాలని తీర్పు వెలువరించింది. ఈ జరిమానాపై ట్రంప్ స్పందిస్తూ బైడెన్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. 'ఈ తీర్పు హాస్యాస్పదం. మన న్యాయవ్యవస్థ నియంత్రణ కోల్పోయింది. దీన్ని రాజకీయ ఆయుధంగా వాడుతున్నారు' అని మండిపడ్డారు. దీనిపైకోర్టులో అప్పీలు చేయనున్నట్టు తెలిపారు. 1996లో మాన్‌హటన్‌లోని ఓ డిపార్ట్‌మెంట్‌స్టోర్‌లో కరోల్‌కు ట్రంప్ పరిచయమయ్యారు. అప్పుడు వేరే మహిళకు లోదుస్తులను బహుమతిగా ఇవ్వాలంటూ ట్రంప్ తనతో మాట కలిపారని ఆమె తెలిపారు. ఆ సమయంలో ఒంటరిగా ఉన్నతనపై లైంగిక దాడికి పాల్పడానదరని ఆరోపించారు.

దాంతో తాను షాక్‌కు గురయ్యానని.. అత్యాచార బాధితురాలిగా తనను తానుచూసుకోలేకపోవడం వల్లనే అప్పట్లో పోలీసులకు పిర్యాదు చేయలేదన్నారు. అయితే, ఈ ఘటన జరిగిన కొన్నేళ్ల తర్వాత ఓ పుస్తకంలో ఆమె వెల్లడించిన వివరాలను న్యూయార్క్ మ్యాగజైన్ 2019లో ప్రచురించింది. వాటిపై ట్రంప్ స్పందిస్తూ. ఆమెనుద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దీంతో ఆమె న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.

## మళ్లీ రాఘవేంద్రనే ఎంపిగా గెలిపించండి

### శామనూరు ఎమ్మెల్యే శివశంకరప్ప సంచలన వ్యాఖ్యలు

**బెంగళూరు, జనవరి 27, ప్రభాతవార్త ప్రతినిధి :** ఆయన సాక్షాత్తు దావణగెరె జిల్లా ఇంఛార్జి మంత్రి తండ్రి. ఆరుసార్లు కాంగ్రెస్ ఎంఎల్ఏగా గెలుపొంది మూడుసార్లు మంత్రిగా పనిచేసిని సీనియర్ నాయకుడు. ఆయనే శామనూరు శివ శంకరప్ప.

సంచలన వ్యాఖ్యలకు పేరుమోసిన శివశంకరప్ప కాంగ్రెస్‌లో పెద్దాయనగానే చెలామణి అవుతున్నారు. 92 సంవత్సరాల వయస్సున్న ఈయన అఖిలభారత వీరశైవలింగాయత మహాసభకు అధ్యక్షుడు. లింగాయత నాయకులంటే ఒకింత ప్రీతి జాస్తి. ఇటీవల ఈయన కర్ణాటక ప్రభుత్వం జరిపిన కులగణన నివేదికను ఎట్టి పరిస్థితుల్లోను ప్రకటించకూడదని డిమాండ్ చేసి సిద్దరామయ్యను ఇరుకున పెట్టారు. ఆ నివేదిక ప్రకటిస్తే లింగాయతులకు అన్యాయం జరుగుతుందని బాహాటంగానే సర్కారుపై ధ్వజమెత్తిన వ్యక్తి. ఆయనే సాక్షాత్తు శివమొగ్గలో జరిగిన లింగాయత మఠం సమావేశంలో ముఖ్యఅతిధిగా పాల్గొని అక్కడ మాజీ సిఎం యడ్యూరప్ప తనయుడు తాజా బిజెపి ఎంపీ బివై. రాఘవేంద్రను పొగడ్తలతో ముంచెత్తారు. రాఘవేంద్ర మాబాగా శివమొగ్గ జిల్లాను అభివృద్ధి చేస్తున్నారని ఈయనే వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బిజెపికి ఓటువేసి గెలిపించాలని సభలో పిలుపిచ్చారు. దీంతో కంగుతినటం కాంగ్రెస్ నాయకుల వంతయ్యింది.

శివమొగ్గ సీటును ఎలాగైనా గెలవాలని ఆజిల్లా ఇంఛార్జీ మంత్రి మాజీ సిఎం ఎస్. బంగారప్ప తనయుడు మధు బంగారప్ప రేయనకపగలనక కృషి చేస్తుంటే తమ పార్టీ సీనియర్ నాయకుడు శివశంకరప్ప కాంగ్రెస్ నాయకత్వాన్ని ఇరుకున పెట్టే వ్యాఖ్యలు చేసి ఇబ్బందికి గురి చేశారని అన్నారు. దీనిపై హోం మినిస్టర్ జి. పరమేశ్వర స్పందిస్తూ పెద్దాయన అలా మాట్లాడటం తగదని చెప్పారు. ఆయన కాస్తంత ముందు వెనకా చూసుకుని మాట్లాడితే బాగుండేదని అభిప్రాయపడ్డారు. సిఎం మాత్రం దీనిపై ఎటువంటి స్పందన చూపలేదు. ఒకవంక కాంగ్రెస్ కర్ణాటకలో కనీసం 20 సీట్లను గెలవాలని కృతనిశ్చయంతో ఉంటే శివశంకరప్ప వ్యాఖ్యలు వీరికి ముళ్లగా పరిణమించాయి.



అంబాజీపేటలో జరిగిన బీసీ సదస్సులో మాట్లాడుతున్న హారీష్‌మాధూర్

## నిధులు లేని కార్పొరేషన్‌లు..కుర్చీలు లేని పదవులు

### బీసీలను మోసం చేస్తున్న వైఎస్సార్సీ

### అధికార పార్టీపై మండిపడ్డ టిడిపి,జనసేన పార్టీల నాయకులు

**అంబాజీపేట,జనవరి 27, ప్రభాతవార్త:** రాజకీయంగాను, ఆర్థికంగాను ఎదిగేందుకు బీసీలకు అధిక ప్రోత్సాహమందించామని గొప్పలు చెప్పుకుంటున్న అధికార వైసీపీ నిధులు లేని కార్పొరేషన్‌లు.కుర్చీలు లేని పదవులు కట్టబెట్టి బీసీలను మోసం చేస్తుందని అమలాపురం పార్లమెంట్ టీడీపీ ఇన్‌చార్జి,పి. గన్నవరం నియోజకవర్గ కన్వీనర్ గంటి హారీష్‌మాధూర్ ఆరోపించారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేటలో టీడీపీ మండలశాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ' జయహో బీసీ' సదస్సుకు హారీష్ మాధూర్‌తో పాటు ఉమ్మడి తూర్పు జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు శిరిగినీడి వెంకటేశ్వరరావు,నియోజకవర్గ సమన్వయకర్త మద్దా చంటిబాబు,ఇరుపార్టీల బీసీ నాయకులు పాల్గొన్నారు.స్థానిక వాసవీ కన్యకాపరమేశ్వరీ దేవీ కళ్యాణమండపంలో జిల్లా టీడీపీ బీసీ కార్యదర్శి బొంతు గంగాధరరావు ( పెదబాబు) అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో హారీష్ మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వంలో స్థానిక సంస్థల్లో బీసీలకు ఉన్న 34 శాతం రిజర్వేషన్లను వైసీపీ పాలనలో 24 శాతానికి తగ్గించి 16,800 పదవులను బీసీలకు దూరం చేసిందన్నారు.తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి బీసీలకు అధిక ప్రాధాన్యతను కల్పిస్తూ రాజకీయంగాను,ఆర్థికంగాను ఎదిగేందుకు ఎన్నో అవకాశాలు కల్పించిందన్నారు. రాజకీయంగాను, ఆర్థికంగాను ఎదిగేందుకు బీసీలకు టీడీపీ ఎక్కువ అవకాశాలు కల్పించిందన్నారు.బడుగు, బలహీన వర్గాలు,బీసీ కులాలతో తెలుగుదేశం పార్టీకి విడదీయరాని బంధమని,బీల అభ్యున్నతి,సాధికారత టీడీపీకే సాధ్యమన్నారు. తెగువ, త్యాగానికి మారుపేరైన బీసీలు టీడీపీ,జనసేన పార్టీల కూటమికి మద్దతునివ్వాలని కోరారు.జనసేనపార్టీ నాయకులు మాట్లాడుతూ టీడీపీతో పాటు జనసేనపార్టీ బీసీలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తోందని,పార్టీ పదవుల్లో 65 శాతం బీసీకే కట్టబెట్టామన్నారు. జనసేనాని పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు,ఆదర్శాలు నచ్చి వైసీపీకి చెందిన బీసీ నాయకులు జనసేనపార్టీ వైపు అడుగులు వేస్తున్నారన్నారు.పి.గన్నవరం నియోజకవర్గంలో ఉమ్మడి అభ్యర్థి ఎవరైనా సరే అత్యదిక మెజార్టీతో గెలిపించి టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, జనసేనాని పవన్‌కళ్యాణ్‌లకు బహుమతిగా అందిద్దామన్నారు.బీసీ కులానికి చెందిన సంచారజాతుల్లో ఉన్న 32 ఉప కులాలను తెలుగుదేశం పార్టీ ఆదరించి,తగిన గుర్తింపునిచ్చిందని రాష్ట్ర బీసీ సాధికార ఎంబీసీ కన్వీనర్ పెంద్ర రమేష్,డైరక్టర్ యడ్లపల్లి తుక్కియ్యలు అన్నారు.మహిళలకు అధిక ప్రాధాన్యతను కల్పిస్తూ రాజకీయంగా ఉన్నత పదవులు కట్టబెట్టిన టీడీపీకి మహిళలంతా మద్దతుగా నిలవాలని జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి అన్నారు.ఈ కార్యక్రమంలో శెట్టిబలిజ, నాయీబ్రాహ్మణ, రజక, గౌడ,కమ్మరి, కుమ్మరి, దేవాంగ కులాలతో పాటు టీడీపీ,జనసేన పార్టీల నాయకులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# నోట్లతో..ఓట్ల వరదను అడ్డుకోలేరు

### దోచుకున్న సొమ్ముతో మళ్లీ గెలవాలన్న జగన్ ఆశ అడియాశే..

### పులివెందులలో కార్యకర్తకు 'జగనన్న భరోసా' పేరుతో విచ్చలవిడిగా డబ్బు పంపిణీ

### ఎంపి సారధ్యంలో ఒక్కో కార్యకర్తకు రూ.30 వేలనుంచి రూ.10లక్షలు

### మీడియా సమావేశంలో మాజీ మంత్రి ప్రత్తిపాటి



**అమరావతి, జనవరి 27, ప్రభాతవార్త ప్రతినిధి:** నోట్ల వరదతో ఓట్ల వరదను అడ్డుకోలేరని, అవినీతి సొమ్ముతో ప్రజాభిప్రాయాన్ని మార్చలేరనే సత్యాన్ని సిఎం జగన్‌రెడ్డి గ్రహించాలని టిడిపి సీనియర్ నేత, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. పులివెందుల ప్రజలు కూడ తన సీటును చించుతారన్న భయంతోనే జగన్‌రెడ్డి తాడేపల్లి ప్యాలెస్‌లో నిద్రలేని రాత్రుళ్లను గడుపుతున్నారన్నారు. శనివారం ఇక్కడి పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు.. కారకర్తలకు జగనన్న భరోసా పేరుతో పులివెందులలోడబ్బు పంపిణీకి జగన్‌రెడ్డి అవినాష్‌రెడ్డిలు తెరతీశారన్నారు.. అధికారం అడ్డుపెట్టుకుని దోచేసిన అవినీతి సొమ్ముతో ఎన్నికల్లో గెలవటానికి జగన్‌రెడ్డి అతని పార్టీ సిద్ధమయ్యారన్నారు.. ఎంపి అవినాష్‌రెడ్డి నిర్వహిస్తున్న ' కార్యకర్తలకు జగనన్న భరోసా' కార్యక్రమానికి నిధులు ఎక్కడ నుంచి వచ్చాయో సమాధానం చెప్పాలన్నారు.. అధికార పార్టీ ఎంపి మార్గదర్శకత్వంలో నేరుగా ఓటర్లకు డబ్బులివ్వటం, అవినీతి సొమ్మును ప్రజలకు పంచటం నిజం కాదా? అని అన్నారు.వైనాట్ 175 అన్న జగన్‌రెడ్డి చివరకు మద్యం, డబ్బు, ఇతర ప్రలోభాలతో ఎన్నికల్లో గెలవటానికి కుట్రలు పన్నుతున్నారన్నారు.. ఇన్నేళ్ల అధికారంలో ఉండి ఇసుక, మద్యం, ఖనిజ సంపద, భూదోపిడీతో కొట్టేసిన లక్షల కోట్ల సొమ్మును జగన్‌రెడ్డి, ఆయన పార్టీ నేతలు నేరుగా ప్రజలకు పంచుతున్నారని ప్రత్తిపాటి విమర్శించారు.. పులివెందులలో ఇప్పటికే కార్యకర్తకు జగనన్న భరోసా ద్వారా ఒక్కో వ్యక్తికి రూ.30 వేల నుంచి రూ.10 లక్షల వరకు పంచుతున్నారని ప్రత్తిపాటి ధ్వజమెత్తారు. ఈ విధంగా డబ్బుతో ప్రజాభిప్రాయాన్ని మార్చేందుకు జగన్‌రెడ్డి ప్రయత్నించటం ప్రజాస్వామ్యానికే పెనుప్రమాదంగా పరిగణించాలన్నారు.డబ్బు ఉందన్న అహంకారంతోనే జగన్‌రెడ్డి ఇన్నేళ్ల సొంత పార్టీ నేతలకు ముఖం చూపించలేదని, దోపిడీ సొమ్ముతో అధికారంలోకి రావాలనుకుంటున్న జగన్‌రెడ్డి ఆశ ..అడియాసే అవుతుందన్నారు.

**ఇతర పార్టీల వైపు వైకాపా నేతల చూపు:** సిఎంగా జగన్‌రెడ్డి ప్రజలకు, రాష్ట్రానికి చేసిన అన్యాయం, ద్రోహం ఎప్పటికీ మాసిపోవని అన్నారు. జగన్‌రెడ్డి అవినీతి, నియంతృత్వాన్ని సొంతపార్టీ నేతలే భరించలేక ఇతరపార్టీలవైపు చూస్తున్నారని అన్నారు. ఇక ప్రజలు ఆయన్ని నమ్ముతారా? అని అన్నారు. రాష్ట్రంలో త్వరలోనే తెలుగుదేశం-జనసేన ప్రభుత్వం ఏర్పాటు కావటం ఖాయం అని అన్నారు. ఇరుపార్టీల మధ్య సీట్ల వ్యవహారంపై మీడియా లేవలెత్తిన అంశాలపై ప్రత్తిపాటి స్పందిస్తూ.. టిడిపి -జనసేన పార్టీల మధ్య ఎలాంటి పొరపొచ్చాలు లేవని, ఇరుపార్టీల అధినేతలు కూర్చొని మాట్లాడుకుంటే సీట్ల వ్యవహారం త్వరలోనే సమసిపోతుందన్నారు. రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఇప్పటికే జనసేన వ్యాఖ్యలపై తమ అధినేత చంద్రబాబుతో మాట్లాడారని అన్నారు. కాగా ఎంపిలు, ఎమ్మెల్యే లను కలవని జగన్‌రెడ్డి ఇపుడు సిద్ధం' అంటూ కార్యకర్తల ముందుకొస్తే.. వారెవరూ జగన్ మాటలను నమ్మే పరిస్థితిలేదని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు.

## రాష్ట్రంలో సమగ్ర కులగణన చేస్తున్నాం: మంత్రి వేణుగోపాల్



**విజయవాడ జనవరి 27 ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రంలో కులగణన ఎటువంటి రాజకీయ ప్రయోజనాలు ఆశించి చేస్తోంది కాదని మంత్రి వేణుగోపాల్ కృష్ణ స్పష్టం చేసారు.ప్రజల ప్రయోజనం కోసం, వారికి సంక్షేమ ఫలాలను అందించేందుకు చేస్తున్న కార్యక్రమం అన్నారు.మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన జనగణన కార్యక్రమం అత్యంత ప్రయోజనకర ఫలితాలను ఇస్తుందన్నారు. ఇంతకీ పవన్ కళ్యాణ్ కులగణనకు అనుకూలమా? వ్యతిరేకమా స్పష్టం చేయాలన్నారు. అవగాహన రాహిత్యంతో పవన్ కళ్యాణ్ కులగణనపై వ్యాఖ్యలు చేసారు. రాష్ట్రంలో సమగ్ర కులగణన చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. బీహార్ లో కులగణనపై అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పుకు అనుగుణంగానే కులగణన జరుగుతుంది. రాష్ట్రంలో పౌరులు ఏవిధంగా జీవిస్తున్నారు. వారి అవసరాలపై కులగణన జరుగుతుంది. సామాజిక, విద్యా, నివాస స్థితి తెలుసుకోవడంలో తప్పేముంది అని మంత్రి వేణుగోపాల్ కృష్ణ ప్రశ్నించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కులగణనతో భయపడుతున్నారని మంత్రి వేణుగోపాల్ కృష్ణ ఎద్దేవా చేశారు. అందుకే ఇలాంటి ప్రశ్నలు చేస్తున్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కులగణన ఎక్కడ జరగలేదు. ఏపీలో మాత్రమే సాహసోపేతంగా చేస్తు న్నాం సామాజిక న్యాయ, రూప శిల్పం అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ సందర్భంగా రాష్ట్రంలో కులగణన చేపట్టాం అని ఆయన చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో 67 శాతం కులగణన పూర్తైంది. 1,26,000/- కుటుంబాలను నేరుగా చూశాం. 2 కోట్ల జనాభాతో మాట్లాడాం. కులగణన జరిగితే బీసీలు టీడీపీకి దూరమవుతారని చంద్రబాబు భయపడుతున్నారు అని మంత్రి చెల్లుబోయిన వేణు అన్నారు. చంద్రబాబు జనసైనికులను మోసం చేయడానికే టికెట్లు ముందు ప్రకటించారు అని మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ పేర్కొన్నారు. చంద్రబాబు ఎనౌన్స్ చేసే సీట్ల సంఖ్యకు తగ్గట్టు పవన్ కళ్యాణ్ అదే సంఖ్య ప్రకటించే ధైర్యం ఉందా? రేపొద్దున చంద్రబాబు 150 అంటే పవన్ కళ్యాణ్ 150 అనగలడా? అని ఆయన ప్రశ్నించారు. 15 లేదా 20 సీట్లలో పవన్ కళ్యాణ్ దిగజారి పోటీ చేస్తారు, తప్పా అంతకు మించి ఏమీ లేదు. జగన్ మోహన్ రెడ్డిని ఓడించడమే లక్ష్యంగా పవన్ కళ్యాణ్ పని చేస్తున్నాడు. తప్పితే ప్రజలపై చిత్తశుద్ధి లేదు అని మంత్రి వేణుగోపాల్ కృష్ణ తెలిపారు.

## విద్యార్థి దశలోనే వికసించిన పద్మం

### ఎంకె శ్రీధర్‌కు పద్మశ్రీ పురస్కారం



**హిందూపురం, జనవరి 27 ప్రభాతవార్త:** శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం పట్టణంలో బాల్యం, విద్యాభ్యాసం చేసి ప్రస్తుతం బెంగుళూరులో స్థిరపడిన ఎంకె శ్రీధర్‌ను పద్మశ్రీ అత్యున్నత అవార్డుకు ఎంపిక చేస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించడంతో ఈ ప్రాంతంలో హర్షం వ్యక్తమవుతోంది. భారతదేశంలో నూతన విద్యా విధానం పాలసీని రూపొందించడం కోసం 2019లో కేంద్ర ప్రభుత్వం మాజీ ఇస్రో చైర్మన్ కస్తూరి రంగన్ నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేయగా అందులో సభ్యులుగా వున్న ఎంకె శ్రీధర్ చేసిన విశేష కృషిని గుర్తించిన కేంద్రం ఈ అత్యున్నత పురస్కారానికి ఎంపిక చేసింది. వివరాలు ఇలా వున్నాయి. హిందూపురం పట్టణంలోని వాసవి ధర్మశాల రోడ్డులో నివసించిన మాకం కృష్ణమూర్తి, సుమిత్రమ్మ దంపతులకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె సంతానం కాగా శ్రీధర్ మూడవ కుమారుడు, స్థానిక మెయిన్ బజార్‌లో మాకం కృష్ణమూర్తి క్లాత్ స్టోర్‌ను అప్పట్లో నిర్వహించేవారు. పోలియో కారణంగా అంగవైకల్యంతో జన్మించి వీల్‌చైర్‌కే పరిమితమైనప్పటికి ఆయన కొండంత ఆత్మ విశ్వాసానికి చదువులతల్లి సరస్వతిదేవి కటాక్షించడంతో అపార మేధా సంపత్తు కలిగి కర్ణాటక, కేరళ కేంద్ర ప్రభుత్వ విద్యా విధానాల రూపకల్పనలో కీలక భూమిక పోషించి నేడు భారతదేశ వ్యాప్తంగా అభినందనలు అందుకుంటున్నారు.



జస్టిస్ కిరణ్మయిని సత్కరిస్తున్న ఆలిండియా ఫెడరేషన్ ఆఫ్ టాక్స్ ప్రాక్టీషనర్ సంఘు నాయకులు

## దేశ ఆర్థిక పురోగతిలో టాక్స్ ప్రొఫెషనల్స్ పాత్ర ప్రశంసనీయం

### ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కిరణ్మయి

**విజయవాడ జనవరి 27 ప్రభాతవార్త ప్రతినిధి:** టాక్స్ ప్రొఫెషనల్స్ చట్టాల పట్ల అవగాహన కలిగి వుండాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎం కిరణ్మయి అన్నారు. .దేశ ఆర్థిక పురోగతిలో టాక్స్ ప్రాక్టీషనర్స్, ట్యాక్స్ అడ్వొకేట్స్, ఛార్టర్డ్‌ఎకౌంటెంట్ పాత్ర ప్రశంసనీయమని . స్థానిక తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో శనివారం జరిగిన ఆలిండియా ఫెడరేషన్ ఆఫ్ టాక్స్ ప్రాక్టీషనర్స్(సదరన్ జోన్) నూతన కార్యవర్గప్రమాణ స్వీకారానికి జస్టిస్ కిరణ్మయి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ప్రాక్టీషనర్ నిబద్ధతతో తమ వృత్తిని నిర్వహిస్తూ వ్యాపార వర్గాలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తూ వ్యాపారస్తుల సమస్యలను తగురీతిలోపరిష్కరించాలని కోరారు. వ్యాపార వర్గాల సమస్యలను పరిష్కరించటమే కాకుండా వారు నిజాయితీగా ప్రభుత్వానికి పన్నులు చెల్లించేలా చూడవలసనిన బాధ్యతను తీసుకోవాలన్నారు. నూతనంగా ఎన్నికైన ఛైర్మన్ రామరాజు శ్రీనివాసరావు మాట్లాడుతూ సోదర సభ్యుల సహకారంతో అమలులో వున్న చట్టాలలోని ఇబ్బందులను తొలగించటంలో తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. మరో అతిధి ప్రముఖ న్యాయవాది డా ఎమ్వీకే మూర్తి మాట్లాడుతూ ప్రాక్టీషనర్స్ చట్టాల పట్ల పూరినత అవగాహన కలిగి తమ క్లయింట్కు తగిన రీతిలో సరైన సలహాలు ఇవ్వాలని కోరారు. ప్రముఖ న్యాయవాది, వాణిజ్య పన్నుల శాఖ పూర్వ జాయింట్ కమిషనర్ పి వి సుబ్బారావు మాట్లాడుతూ టాక్స్ ప్రొఫెషనల్స్ వృత్తిపట్ల నిబద్ధతతో చట్టాల పట్ల అవగాహనతో తమ క్లయింట్స్కు సేవ చేయాలని కోరారు. హైకోర్టు న్యాయవది ఎం వి జె కె కుమార్ మాట్లాడుతూ సౌత్జోన్కు ఈ రోజు బాధ్యతలు చేపట్టిన వారు జోన్‌లోని సమస్యల్ని ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేస్తూ ప్రాక్టీషనర్స్ చట్టం పట్ల అవగాహన కలిగించేందుకు సెమినార్లు నిర్వహించాలని కోరారు. కార్యదర్శిగా ప్రమాణం చేసిన చక్ర రమణ వందన సమర్పణ చేశారు. కార్యక్రమంలో ఆంధ్ర తెలంగాణ, కర్ణాటక, కేరళ, తమిళనాడు, పాండిచ్చేరి నుండి 600లకుపైగా సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందు జరిగిన రామరాజు లక్ష్మి శ్రీనివాస్ వీణ కచేరి సభికుల్ని విశేషంగా అలరించింది.జస్టిస్ కిరణ్మయిని సభలో నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.

## రాజకీయాలనుంచి విఆర్ఎస్ తీసుకుంటున్నా: మాజీ ఎంపీ ఉండవల్లి

### సిద్ధాంత విభేదాలు కారణంగా మనుష్యులను బూతులు తిట్టడం సరికాదన్న లోక్‌సత్తా జయప్రకాశ్ నారాయణ

### విజయవాడలో దేవులపల్లి అమర్ మూడుదారులు" పుస్తకావిష్కరణ

**విజయవాడ,జనవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** రాజకీయాల పట్ల తనకు ఆసక్తి లేదని,స్వచ్ఛంద విరమణ(వీఆర్ఎస్) చేస్తున్నానని సీనియర్ రాజకీయనాయకుడు,సామాజిక విశ్లేషకుడు మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్ స్పష్టం చేసారు.తన రాజకీయ భవిష్యత్తుపై ఆయన విజయవాడలో కీలక ప్రకటన చేసారు.విజయవాడ హోటల్ ఐలాపురంలో సీనియర్ జర్నలిస్టు కెబిజి తిలక్ అధ్యక్షతన జరిగిన సభలో రిటైర్ట్ ఐఎఎస్ అధికారి లోక్‌సత్తా డాక్టర్ జయప్రకాశ్‌నారాయణ ప్రఖ్యాత జర్నలిస్టు దేవులపల్లి అమర్ రచించిన మూడుదారులు పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ సభలో ఉండవలి అరుణ్‌కుమార్ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగిస్తూ తాను వాలంటరీ రిటైర్మెంట్ తీసుకోవడానికి ప్రత్యేకించి కారణాలు లేవన్నారు.సమకాలీన పరిస్థితులపై తనకు ఒక స్పష్టత ఉందన్నారు.పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రాజమండ్రితో తన ఇంటికి వచ్చిందన్నారు.దివంగత ముఖ్యమంత్రి, తాను ఎంతగానో అభిమానించే వైఎస్ రాజశేఖరరెడ్డి కుమార్తెగా ఆమెను స్వాగతించానన్నారు. బీజెపికి షర్మిల చెప్పిన నిర్వచనం బాబు,జగన్, పవన్ బాగుందన్నారు.అమర్ మంచి అవగాహన, వాస్తవికంశాలపై పట్టున్న పాత్రికేయుడుగా మంచి రచన చేసారన్నారు.

దేశంలో మోడీ వ్యతిరేక ఓటింగ్ ఉందన్నారు. ఇది ఇండియా కూటమికి కలిసివస్తోం దన్నారు.జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చెబుతున్న సమస్య పెద్ద విభేదం ఏమీ చూపద న్నారు.నేనేమి పెద్ద కష్టాలు చూస్తాననుకోవడం లేదన్నారు.వైఎస్సార్ చాలా జాగ్రత్తగా ఉండేవారు అన్నారు.రాజకీయాల్లో తాను రావడానికి కారణ వేరు అన్నారు.దేవులపల్లి అమర్‌కి రాజశేఖరరెడ్డి అంటే లవ్వు,జగన్ అంటే పిచ్చ అన్నారు.ఆయనకు జగన్ అంటే పడదన్నారు. మూడుదారులను ఆవిష్కరించిన జయప్రకాశ్ నారాయణ్ మాట్లా డుతూ యుక్తాయుక్త విచక్షణ లేకుండా సమాజం ఉందన్నారు.మధ్యయుగ పైశాచికాన్ని ఇవాళ రాజకీయాలలో చొప్పించారు.నిజమైన రాజ్యాంగం పవిత్రమైన వ్యాసాంగం,రాజకీయాన్ని వ్యతిరేకించే తీరు ప్రమాదకరమన్నారు.రాజకీయ పార్టీల ద్వేషం,ఆ ఇంటి మీద కాకి ఈ ఇంటిమీద వాలకూ డదా అన్నారు,. ఏ పార్టీ అయినా,ఏ కులం అయినా, ఏ సమాజమైనా పార్టీల మధ్య ద్వేషం సిగ్గుచేటు అన్నారు.సిద్ధాంత విబేధాలు కారణంగా మనుషులను బూతులు తిట్టడం కుసంస్కారం అన్నారు.వైఎస్ రాజశేఖరరెడ్డి సంక్షేమాన్ని, అభివృద్ధిని కొంత వరకు సమన్వయం చేసారన్నారు.నేటితరం రాబోయే రోజుల్లో ముఠాలుగా చీలిపోయిన పెద్దవారికి బుద్ధి చెబుతారని ఆశిస్తున్నా అన్నారు. సీనియర్ సంపాదకులు ఆర్వీ రామారావు, విశ్రాంత న్యాయశాస్త్ర అధ్యాపకులు ఏ సుబ్రహ్మణ్యం తదితరలు ప్రసంగించిన ఈ కార్యక్రమానికి సీనియర్ .జర్నలిస్టు బుద్ధవరపు రామకృష్ణ సమన్వయకర్తగా వ్యవహరించారు.

## నర్సింగ్ అభ్యర్థులకు జర్మనీలో ఉద్యోగావకాశాలు : కలెక్టర్ డిల్లీరావు

**విజయవాడ(గన్నవరం), జనవరి 27, ప్రభాతవార్త :** నర్సింగ్ చదివిన అభ్యర్థులకు జర్మనీలో ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నట్లు ఎన్‌టిఆర్ జిల్లాకలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. బిఎస్సీ నర్సింగ్ పూర్తి చేసిన వారికి ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధిసంస్థ ఆధ్వర్యంలో జర్మనీలో అసిస్టెంట్ నర్స్‌గా అవకాశం కల్పిస్తున్నట్లు శనివారం ఒక్రప్రకటనలో ఆయన పేర్కొన్నారు. అభ్యర్ధుల వయసు 20-35సంవత్సరాల మధ్య ఉండాలని, సాదారణ అసుపత్రులలో కనీస అనుభవం ఉండటంతోపాటు, జర్మన్ బాష నేర్చుకునేందుకు ఆసక్తికలిగి ఉండాలన్నారు. అభ్యర్ధులకు విజయవాడ భవానిపురంలోని ఏపిఎస్ఎస్‌డిసీ స్కిల్ కాలేజిలో బి1 స్థాయి వరకు జర్మన్‌బాష శిక్షణ కోసం నిర్భంధ ఆన్‌లైన్ తరగతులకు హాజరుకావాలని సూచించారు. బి1 ఉత్తీర్ణత సాధించిన తరువాత జర్మనీలో పనిచేసేందుకు ఆఫర్‌లెటర్ ఇస్తామన్నారు. ఈనెల 30వతేదీ నుండి జరిగే శిక్షణకు హాజరయ్యే విద్యార్ధులకు ఉచిత హాస్టల్ వసతి కల్పిస్తున్నట్లు ఆయన తెలియచేసారు. ఆసక్తికల అభ్యర్ధులు ఎపిఎస్ఎస్‌డిసి వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని, లేదా 99888 53335, 9885047939లో సంప్రదించాలన్నారు.



## 'యువగళం' పాదయాత్ర యేడాది వేడుక

### కేక్ కట్‌చేసిన రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

**అమరావతి, జనవరి 27, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్' యువగళం' పాదయాత్ర ప్రారంభించి శనివారంతోఏడాది పూర్తయిన సందర్భంగా పార్టీశ్రేణులు వేడుక జరిపారు.. పార్టీ జాతీయ కార్యాలయంలోని ఎన్టీఆర్ నిలువెత్తు విగ్రహం వద్ద భారీ కేక్ కట్‌చేశారు. రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు, టిడి జనార్ధన్, ఏవీ రమణ, హసన్ భాషా, తదితరులు పార్టీ ముఖ్యనేతలు పాల్గొన్నారు.

## చంద్రబాబు సిఎం అయితేనే ప్రజలకు మంచి భవిష్యత్'

### -అచ్చెన్నాయుడు, కన్నా సమక్షంలో టిడిపిలో చేరిన సత్తెనపల్లి వైఎస్సార్సీ, మైనార్టీ నేతలు

**అమరావతి, జనవరి 27, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర టిడిపి అధయక్షుడు అచ్చెన్నాయుడు సమక్షంలో సత్తెనపల్లి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి, కన్నా లక్ష్మీనారాయణ నేతృత్వంలో పలువురు పార్టీలో చేరారు. శనివారం తెదేపా జాతీయ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయా నేతలకు అచ్చెన్నాయుడు తెదేపా కండువాలోకప్పి పార్టీలో సాదరంగా ఆహ్వానించారు..సత్తెనపల్లి నియోజకవర్గం నుంచి పలువురు వైకాపా నేతలు, మైనార్టీలో టిడిపిలో చేరారు.. ప్రముఖ వైద్యుడు శింగరాజు సాయికృష్ణ, ఉమ్మడి గుంటూరుజిల్లా వైకాపా మైనార్టీ సెల్ మాజీ అధ్యక్షుడు సయ్యద్ మహబూబ్, వైకాపా యువజన విభాగం పల్నాడు జిల్లా కార్యదర్శి అంకాళ్ల రాంబాబు, వైకాపా కౌన్సిలర్ గుజ్జర్లపూడి సతీష్, మాజీ ఎంపిటిసి మిరియాల వెంకటేశ్వర్లు, వైకాపా సీనియర్ నేతలు రాయ చంద్రశేఖర్‌రెడినడ, గంటా సత్యనారాయణ, కాళహస్తి ఆదామ్, మర్రి శ్రీలక్ష్మితోపాటు 200 మంది వైకాపా నేతలు, కార్యకర్తలు తెదేపాలోచేరారు..అనంతరం పార్టీలో చేరిన మైనారిటీ నాయకులు అచ్చెన్నాయుడును సత్కరించారు.

## బిజెపి అవకాశం ఇస్తే..హిందూపురం ఎంపిగా పోటీ

### మీడియాతో పరిపూర్ణానందస్వామి




చారుకీర్తి నివాసంలో మాట్లాడుతున్న పరిపూర్ణానందస్వామి

**హిందూపురం, జనవరి 27 ప్రభాతవార్త:** భారతీయ జనతాపార్టీ అవకాశం ఇస్తే హిందూపురం పార్లమెంట్ అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధంగా వున్నానని కాకినాడ శ్రీపీఠం పీఠాధిపతి శ్రీపరిపూర్ణానందస్వామి ప్రకటించారు. శ్రీసత్యసాయి జిల్లా హిందూపురంలో శనివారం సరస్వతి విద్యా మందిరం పూర్వ విద్యార్థుల సదస్సులో పాల్గొనేందుకు వచ్చిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. బిజెపి కేంద్ర, రాష్ట్ర పార్టీ అధిష్టానంతో ఇప్పటికే తాను మాట్లాడానని, పార్టీ సానుకూల నిర్ణయం తీసుకుంటుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. భారతదేశంలో హిందూ పేరుతో వున్న హిందూపురం అంటే తనకు ఎంతో మక్కువని, ఈ ప్రాంతం నుండి పోటీ చేయాలని తనను కోరుతున్నారని అందుకే ఇక్కడి నుండి పోటీ చేస్తానన్నారు. పురాతన కట్టడాలు, దేవాలయ భూముల పరిరక్షణ, హిందూపురం అభివృద్ధిపై దృష్టి పెడతానన్నారు. టిడిపి, బిజెపి పొత్తు ఇంకా ఖరారు కాలేదు కదా అని అనగా ఆ విషయం పార్టీ చూసుకుంటుందన్నారు. ఇక్కడి నుండి బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి పోటీ చేయనుందని వార్తలు వస్తున్న విషయాన్ని ప్రస్తావించగా ఆమెతో కూడా తాను పోటీ చేసే విషయం మాట్లాడానన్నారు.

**స్వామీజీకి పూర్ణకుంభస్వాగతం :** శ్రీఛత్రపతి శివాజీ సేవా ట్రస్ట్ అధ్యక్షులు, బిజెపి నాయకులు కెవి చలపతి నివాసానికి ఈ రోజు ఉదయం విచ్చేసిన స్వామీజీకి పూర్ణ కుంభ స్వాగతము లభించింది. అల్పాహార విందు అనంతరం వివిధ కుల సంఘాల ప్రతినిధులు స్వామీజీతో కలిసి మాట్లా డారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి జగదీష్, రిటైర్డ్ ఉద్యోగ సంఘం నాయకులు శంకరప్ప, ఆదిత్య, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

**విహెచ్‌పి నేత ఇంటిలో బిజెపి, ఆర్ఎస్ఎస్ నేతలు :** విశ్వహిందూపరిషత్ ఉమ్మడి జిల్లా గౌరవాధ్యక్షులు ఆర్ఎ చారుకీర్తి నివాసంలో మధ్యాహ్నం భోజనం అనంతరం బిజెపి జిల్లా అధ్యక్షులు శేఖర్, మేడికుర్తి హరి, తదితరులతో పాటు ఆర్ఎస్ఎస్ నాయకులు శ్రీపరిపూర్ణానందస్వామితో చర్చలు జరిపారు. తదుపరి భక్తులకు ఆశీర్వాద కార్యక్రమం నిర్వహించారు. దండు రోడ్డు ప్రాంతంలో 33 అడుగుల శ్రీహనుమాన్ ఏకశిలా విగ్రహం ఫిబ్రవరి నెలలో ప్రారంభించనున్నందున స్వామి హాజరు కావాలని కమిటి ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

## రూ.12కోట్లతో అభివృద్ధి చేసిన ఆసుపత్రి భవనాలు ప్రారంభం



శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో రూ.12కోట్లుతో నిర్మించిన అదనపు భవనాలను ప్రారంభిస్తున్న ఎంఎల్‌ఏ మధుసూదన రెడ్డి

**శ్రీకాళహస్తి,జనవరి 27 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని 35 సంవత్సరాల పాటు ఏకచ్ఛత్రాధిపత్యంగా పరిపాలించిన తెలుగుదేశం నాయకుడు 1999లో ప్రపంచ బ్యాంకు నిధులు రూ.5కోట్లతో ఆసుపత్రిని నిర్మించి అభివృద్ధిని పట్టించుకోకుండా గాలికి వదలిపెడితే తాను ఎంఎల్‌ఏగా గెలిచిన తరువాత రూ.12కోట్లు నిధులు సాధించి అభివృద్ధి చేసామని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు. శనివారం ఆసుపత్రి ఆవరణలో నిర్మించిన అదనపు భవనాలను ఎంఎల్‌ఏ ప్రారంభించారు.కార్పొరేట్ స్థాయి వైద్యసదుపాయాలను అందించాలనే మహోన్నత లక్ష్యంతో జగనన్న ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందన్నారు.నిరుపేదలకు అందుబాటులో వైద్య సదుపాయాలు కల్పించుటకు ప్రభుత్వం ఆరోగ్యసురక్షను ప్రవేశ పెట్టిందన్నారు.అంతేకాక ప్రతి ఇంటిలో ఆరోగ్యంగా ఉండాలనే మహోన్నత లక్ష్యంతో 40రోజుల పాటు కార్యక్రమాలను రూపొందించి అమలు చేస్తున్నట్లు ఎంఎల్‌ఏ వివరించారు.గతంలో ఏ ప్రభుత్వం అందించని రీతిలో ఆరోగ్యశ్రీ పథకంలో రూ.25లక్షల వరకు ప్రభుత్వం ఖర్చు భరించుటకు నిర్ణయించిందన్నారు.

**దేవస్థానం నుంచి భోజనాలు:** శ్రీకాళహస్తిలోని ఏరియా ఆసుపత్రికి దూర ప్రాంతాల నుంచి ప్రమాద వశాత్తు వస్తున్న రోగులకు వారి అటెండర్లకు భోజన వసతి కల్పిస్తున్నామని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి వివరించారు. శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి ప్రతి రోజూ వంద మందికి భోజన వసతి కల్పిస్తున్నామని వివరించారు. కరోనా కష్ట కాలంలో బాధితుల సౌకర్యార్థం ఆక్సిజన్ సదుపాయం కల్పించామన్నారు.అంతేకాక రాబోవు రోజుల్లో ఏరియా ఆసుపత్రిలోని ప్రతి పడకకు ' ఆక్సిజన్ సదుపాయం' కల్పిం చనున్నట్లు వివ రించారు.నాలుగున్నర సంవత్సరంపాటు దాక్కున్న తెలుగుదేశం నాయకులు ఎన్నికల వస్తుందనగా తగుదనమ్మా అంటూ ప్రచారాలకు దిగుతున్నారని నమ్మితే మోసపోతారన్నారు.ఈ కార్యక్రమాల్లో డిసిహెచ్‌ఎస్ ఆనందమూర్తి,జగన్ సురక్ష నోడల్ అధికారి డాక్టర్ తేజస్విని, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి,శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, చింతామణి పాండు, బోర్డు సభ్యులు సుమతి, భాస్కర్, కొండూరుసునీత, మాజీ ట్రస్టుబోర్డు సభ్యులు చిట్టివేలు జయగోపాల్, నాయకులు ఫఠాన్ ఫరీద్‌ఖాన్, మునిరెడ్డి, సునీతసింగ్, మునిరత్నం, గరటారెడ్డి, పిఎంచంద్ర, చందమామల కోటయ్య, శివకుమార్‌యాదవ్, డాక్టర్ శంకర్, సాగిరాబీ, ప్రమీలమ్మ, శ్యామల, లక్ష్మి, మహబూబ్ బాషా, మొగరాలగణేష, తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణాజిల్లాను అభివృద్ధిపథాన నిలిపేందుకు కృషి : జడ్‌పి ఛైర్‌పర్సన్

**గన్నవరం(కృష్ణా), జనవరి 27, ప్రభాతవార్త :** కృష్ణాజిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నిలిపేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నట్లు జిల్లాపరిషత్ ఛైర్‌పర్సన్ ఉప్పాల హారిక పేర్కొన్నారు. శనివారం మచిలీపట్నంలోని జిల్లాపరిషత్ కన్వెన్షన్‌హాలులో హారిక కృష్ణాజిల్లా కలెక్టర్ రాజబాబు, ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావు, ఏలూరుజిల్లా కలెక్టర్ ప్రసన్నవెంకటేష్‌లతో కలిసి ఉమ్మడిజిల్లాపరిషత్ సర్వసభ్యసమావేశం నిర్వహించారు. ఈసమావేశం అనంతరం హారిక సమావేశం వివరాలను విలేకర్లకు వెల్లడించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో జిల్లాలను అభివృద్ధి పథంలో నడుపుతున్నట్లు చెప్పారు.

2024-25 ఆర్ధికసంవత్సరానికి రూ.226.32కోట్ల మిగులు బడ్జెట్‌ను అమోదిస్తూ తీర్మానం చేసామన్నారు. జిల్లాపరిషత్ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదవతరగతి విద్యార్ధులకు రూ.18లక్షల ఖర్చుతో స్టడీమెటీరియల్‌ను అందించినట్లు చెప్పారు.

# రాయలసీమను పండ్ల తోటల హబ్‌గా తయారు చెయ్యాలి

### టమోటా రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తాం

### యువతకు వర్క్‌ఫ్రమ్ హోమ్ కల్పిస్తాం

### రాయలసీమ ద్రోహులుగా జగన్ మిగిలిపోయారు

### టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు



**పీలేరు, జనవరి 27 ప్రభాతవార్త:** రాజంపేట పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని పీలేరులో తెలుగుదేశం జాతీయనేత, పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం పీలేరు- మదనపల్లె మార్గంలో రా.. కదలిరా.. సభ నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ సీఎం చంద్రబాబునాయుడు ముఖ్య అతిధిగా విచ్చేసి మాట్లాడుతూ ఎరో 70 రోజుల్లో యుద్ధం ప్రారంభం కానుందన్నారు. 2019 ఎన్నికల్లో జగన్ నేను రాయలసీమ బిడ్డను ఈప్రాంతం అభివద్ధి చేసింది నేనే , జగన్ అభివద్ధి మరచి దోచుకోవడం దాచుకోవడం చేస్తున్నాడు, రాయలసీమకు నీళ్ల తెచ్చింది నేను కాదా అని మాజీ సీఎం ప్రశ్నించారు. రాయలసీమ ద్రోహులుగా జగన్ మిగిలిపోయారు. గోదావరి నీళ్లను 120 టీఎంసీ నీటిని తెచ్చింది తెలుగుదేశంతో సాధ్యం అయ్యిందన్నారు. రాయలసీమను పండ్లతోటల హబ్‌గా తయారు చెయ్యాలని అది తెదేపాతోనే సాధ్యమన్నారు. అన్నమయ్య ప్రాజెక్టుకు గ్రీస్ వేయలేని వాళ్ల మూడు రాజధానులు ఎలా కడుతారని ప్రశ్నించారు. ఇప్పటికి తెదేపా నిబద్ధతోనే పనిచేస్తుందన్నారు. మద్యంలో కూడా రక్తం తాగే వ్యక్తి జగన్ అని విమర్శించారు. తెదేపా ప్రభుత్వంలో ఇసుక ఉచితం ఇప్పుడు ఇసుక బంగారంతో సమానంగా ఎందుకు ఉందని ప్రశ్నించారు. సీఎం రాజకీయ వ్యాపారి అని విమర్శించారు. మాట తప్పిన జగన్‌కు ప్రజలను ఓటు అడిగే హక్కు లేదన్నారు. వైనాట్ పులివెందుల అని చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించే బాధ్యత తెదేపాతోనే సాధ్యమన్నారు. యువత తలచుకుంటే ఇతర పార్టీలను డిపాజిట్‌లు కూడా రావన్నారు. యువతకు వర్క్‌ఫ్రమ్‌హోమ్ కల్పిస్తామన్నారు. 74 రోజులు సైకిల్ ఎక్కండి తెలుగుదేశం పార్టీని గెలిపిం చండి 5సంవత్సరాలు మేము మీకు సేవ చేస్తామన్నారు. రైతు పండించే పంటలకు టమోటా రైతులకు గిట్టుబాటు ధరలు కల్పిస్తామన్నారు. పాపాల పెద్దిరెడ్డి వచ్చి చూడవయ్యా నీపాపు లారిటీ, బకాసురుని మించిపోయారు ఈపెద్దిరెడ్డి అని విమర్శించారు. పుంగనూరులో పెద్దిరెడ్డి ఓడిపోతాడని తెలిపారు. పెద్దిరెడ్డి నిన్ను శిక్షించే బాధ్యత తెలుగుదేశం పార్టీదే అని అన్నారు. మంగళంపేట గనులు ఖాళీ చేసింది మీరుకాదా అని ప్రశ్నించారు. తెలుగుదేశం అధికారం లోకి రాగానే పీలేరు, మదనపల్లె, తంభళ్ళపల్లె, పుంగనూ రలను కలిపి ఒక జిల్లాగా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో 7 నియోజక వర్గాల తెదేపా, జనసేన పార్టీల ప్రజా ప్రతినిధులు రాష్ట్ర ప్రజా ప్రతినిధులు నియోజకవర్గ ఇన్‌చార్జిలు, అత్యధిక సంఖ్యలో తెదేపా, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉరవకొండలో చంద్రబాబు సభ సక్సెస్‌తో తెలుగు తమ్ముళ్లలో హుషారు

**అనంతపురం, జనవరి 27 ప్రభాతవార్త బ్యూరో :** అనంతపురం జిల్లా ఉరవకొండలో శనివారం సాయంత్రం జరిగిన బహిరంగ సభకు జనం భారీగా తరలివచ్చారు. ఉరవకొండ సభకు ఉవ్వెత్తున జనం వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చారు. జనం భారీగా రావడం ఒక ఎత్తు అయితే టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ప్రసంగానికి కూడా ప్రజల నుంచి మంచి స్పందన రావడం విశేషం. ఉరవకొండ ఎమ్మెల్యేపయ్యావుల కేశవ్‌తోపాటు అనంతపురం పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు, అనంతపురంపార్లమెంట్ పరిధిలోని ఇతర నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, ఇతర నేతలు తీవ్రంగా కృషి చేసి చంద్రబాబు సక్సెస్ బాబు సభ సక్సెస్‌తో తెలుగు తమ్ముళ్లలో ఆనందం వెల్లి విరుస్తోంది. ఇదే సమయంలో ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ అధ్యక్షతన శనివారం సయంత్రం ఉరవకొండలో జరిగిన సభలో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అనంతపురం జిల్లా వైసీపీ ఎమ్మెల్యేలపైన, ఉరవకొండ వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ విశ్వేశ్వర్‌రెడ్డిపైన తన ప్రసంగంలో పలు ఆరోపణలు చేయడం చర్చనీయాంశంగా మారింది. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు వైసీపీ ఎమ్మెల్యేలపై చేసిన ఆరోపణలు ఆయన మాటల్లోనే ఇలా ఉన్నాయి..

అక్రమాల్లో విశ్వరూపం చూపిస్తాడు..ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి ఎక్కడ లే అవుట్ వేసినా ఆయనకు కప్పం కట్టాల్సిందే. చివరకు సెక్యూరిటీ జీతాల్లో కూడా ఆయనకు వాటా ఇవ్వాల్సిందే. తప్పుడు ఎన్‌ఓసిలు సృష్టించి ఆడబిడ్డల భూములను విశ్వేశ్వర్‌రెడ్డి కుమారుడు కొట్టేశారన్నారు. అలాంటి వ్యక్తిని ఇప్పుడు ఇన్‌చార్జ్‌గా జగన్‌రెడ్డి నియమించారు. ఈ నియోజకవర్గానికి ఏదైనా అభివృద్ధి జరిగిందంతే అది టిడిపి ఎమ్మెల్యే కేశవ్ వల్లే. మంత్రి ఉషాశ్రీ చరణ్ కరప్షన్ క్వీన్, 30 కోట్ల విలువైన సుజలాన్ విండ్ పార్క్‌కు చెందిన భూములను డ్రైవర్ పేరుతో పెట్టుకుంది. పెన్నానదిలో ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారు. అక్రమ లేఅవుట్‌లు వేసి ఇష్టాను సారంగా అమ్ముకున్నారు. పేద వారికి ఇచ్చే ఇంటి జాగాల్లో 100 ఎకరాలను రూ.6 లక్షల చొప్పున కొని 25 లక్షల చొప్పునప్రభుత్వానికి అమ్ముకుంది. అందుకే మంత్రి ఉషాశ్రీ చరణ్‌ను కళ్యాణదుర్గం నుంచి పెనుకొండకు ఇన్‌చార్జ్‌గా మార్చారన్నారు. ఈ ఊర్లో ఉన్న చెత్త ఏ ఊర్లోను బంగారమవ్వదు. చెత్తను డంప్ యార్డుకు పంపిస్తాం అన్నారు. ప్రశాంతంగా ఉన్న తాడిపత్రిలో మరలా ఫ్యాక్షన్ ఇజాన్ని తీసుకు వచ్చారన్నారు. శింగనమలనియోజకవర్గాన్ని ముక్కలు ముక్కలు చేసిన ఎమ్మెల్యేకు సీటే లేకుండా పోయింది. రాయదుర్గం ఎమ్మెల్యే కాపు జగన్‌రెడ్డికి కాపు కాశాడు. ఇప్పుడు టికెట్ లేదు పోమంటే తాడేపల్లి ప్యాలెస్‌కు సెల్యూట్ పెట్టి బాయ్‌బాయ్ చెప్పాడన్నారు. గుంతకల్లులో స్టాక్ పాయింటింగ్ పెట్టి ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి ఇసుక అమ్ముతున్నారు.ఎవరు గాలి పీల్చినా కప్పం కట్టాలంటాడు. అనంతపురం ఎమ్మెల్యే రిటైర్‌మెంట్‌కి వచ్చేసి చిల్లర కొట్టుల్లు కొట్టుకుంటున్నారన్నారు.




గన్నవరంలో నిరసనదీక్షలో నియోజకవర్గ టిడిపి ఇన్‌-చార్జీ యార్లగడ్డ వెంకట్రావ్ జనసేన నాయకులు

# టిడిపి నాయకుడిపై దాడిచేసిన నిందితులను అరెస్ట్ చేయాలి : యార్లగడ్డ డిమాండ్

**గన్నవరం(కృష్ణా), జనవరి 27, ప్రభాతవార్త :** టిడిపి నాయకుడిపై దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన కిరాయి హంతకులను తక్షణమే అరెస్ట్ చేయాలని గన్నవరం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జీ యార్లగడ్డ వెంకట్రావ్ పోలీసులను డిమాండ్ చేసారు. ఇటీవల గన్నవరం పిఏసిఎస్ మాజీ అధ్యక్షులు కాసర్నేని రంగబాబుపై కిరాయి గుండాలు దాడిచేసి హత్యాయత్నం చేసారు. తీవ్రంగా గాయపడిన రంగబాబు ప్రస్తుతం వైద్యశాల్లో చికిత్స పొందుతున్నాడు. ఇతనిపై దాడికి పాల్పడిన నిందితులను అరెస్ట్ చేయకుండా పోలీసులు మీనమీషాలు లెక్కిస్తుండటంతో శనివారం యార్లగడ్డ వెంకట్రావ్ ఆధ్వర్యంలో గన్నవరంలో టిడిపి నాయకులు నిరసనదీక్ష చేపట్టారు. ఈసందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ గన్నవరంలో టిడిపి నాయకులపై దాడులు అధికం అయ్యాయని ఆందోళన వ్యక్తం చేసారు. టిడిపి కార్యాలయాన్ని ధ్వంసం చేయటం, టిడిపి నాయకులు కార్లు ధ్వంసం చేసిన ఘటనలపై పోలీసులు ఉదాసీనంగా వ్యవహరించటంతో ఇప్పుడు హత్యాయత్నాలకు తెగబడుతున్నారని తక్షణం పోలీసులు నిందితులను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేసారు. సిసిపుట్టేజి, కార్లు నెంబర్లు ఇచ్చినా పోలీసులు స్పందించకపోవటం దారుణమన్నారు. కేసు నమోదు చేసేందుకే పోలీసులు వెనకంజవేసారని దీనిని బట్టి చూస్తే దాడులు చేయించింది ఎవరో అందరికీ అర్థం అవుతుందన్నారు. దాడులు చేసి టిడిపి నాయకులని బెదిరించాలని చూడటం అవివేకమన్నారు. ఇటువంటి ఘటనలకు బెదిరే ప్రసక్తేలేదని, రెట్టించిన ఉత్సాహంతో పనిచేసి గన్నవరంలో అరాచకశక్తుల ఆట కట్టించి తెలుగుదేశం జెండా ఎగురవేస్తామని వెంకట్రావ్ ధీమా వ్యక్తం చేసారు. ఈకార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్‌బాబు, టిడిపి నాయకులు పాల్గొనగా, మాజీ యంపి కోనకళ్ళ నారాయణరావు, మాజీ ఎమ్మెల్యేలు బోడే ప్రసాద్, రావి వెంకటేశ్వరావు తదితరులు దీక్షాశిబిరానికి వచ్చి సంఘీభావం తెలిపారు.

# పర్చూరు ఎమ్మెల్యే సాంబశివరావుపై రెవెన్యూ' కక్షపూరిత చర్యలు

## కేంద్ర ఎన్నికల సంఘానికి అచ్చెన్నాయుడు ఫిర్యాదు

**అమరావతి, జనవరి 27, ప్రభాతవార్త ప్రతినిధి:** పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుపై రెవెన్యూ అధికారులు కక్షపూరిత చర్యలకు పాల్పడతున్నారని పేర్కొంటూ రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు కేంద్ర ఎన్నికల సంఘానికి శనివారం ఫిర్యాదుచేశారు. అధికార పార్టీ ఓట్ల అక్రమాలపై ఎమ్మెల్యే న్యాయ పోరాటం చేస్తున్నారని, ఫామ్-7, ఫామ్ -6ల నమోదుపై కేంరద, రాష్ట్ర ఎనినకల సంఘాలకు ఎమ్మెల్యే సాంబశివరావు ఫిర్యాదలు చేశారని తెలిపారు. దీంతో అధికార పార్టీ నాయకుల ఆదేశాలతో ఎపి స్టేట్ డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెనన్స అధికారులు ఎమ్మెల్యేపై కక్షసాధింపులకు దిగారని పేర్కొన్నారు. సాంబశివరావు వ్యాపారాలపై, ఆస్తులపై దాడులు మొదలుపెట్టి తప్పుడు కేసులు , తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. సాంబశివరావు కంపెనీలో పనిచేసిన ఉద్యోగి నోట్‌బుక్‌లో2019 ఎన్నికల్లో సాంబశివరావు నగదు పంపిణీ చేసినట్టుగా ఆధారాలు దొరికాయని డిఆర్ఐ అధికారులు చెబుతున్నారని , దీనిపై ఓ ఆంగ్ల పత్రిక కథనం ప్రచురితమైందన్నారు. సాంబశివరావు కంపెనీ సేల్స్ టాక్స్ చెల్లించలేదనే నెపంతో ఆయన కంపెనీపై అన్యాయంగా దాడులు చేశారన్నారు. ఈ దాడులు ఎమ్మెల్యే సాంబశివరావు ప్రతిష్టను దిగజార్చటమేనన్నారు.. గతంలో ఇదే రెవెన్యూ అధికారులు సాంబశివరావు కంపెనీలో పనిచేసిన ఉద్యోగులపై ఒత్తిడి చేసి ఎమ్మెల్యే అక్రమ మార్గంలో నగదు సంపాదించినట్టు చెప్పాలన్నారన్నారు.. దీనిపై కోర్టులోకేసు కూడ ఉందన్నారు. రెండు, మూడు నెలల్లో ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే సందర్భంలోఎమ్మెల్యేపై రెవెన్యూ అధికారుల దాడులు అధికార దుర్వినియోగమే అవుతాయని అచ్చెన్నాయుడు తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

# తెలుగు రాష్ట్రాల మీదుగా తిరిగే ప్రత్యేక రైళ్లు మార్చి వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 27 ప్రభాతవార్త:** .తెలుగు రాష్ట్రాల ప్రజల సౌకర్యార్థం, ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని దక్షిణ మధ్య రైల్వే ప్రస్తుత నడుపుతున్న పలు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను మార్చి వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ప్రతి శుక్రవారం తిరుపతి నుంచి అకోలాకు బయల్దేరే నెంబర్ 07605 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును మార్చి 29 వరకు పొడిగించగా, తిరుగు ప్రయాణంలో ప్రతి ఆదివారం అకోల నుంచి తిరుపతికు బయల్దేరే నెంబర్ 07606 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను మార్చి 31 వరకు, ప్రతి సోమవారం పూర్ణా నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 07608 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను మార్చి 25 వరకు, ప్రతి మంగళవారం తిరుపతి నుంచి పూర్ణాకు బయల్దేరే నెంబర్ 07610 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను మార ఇచ 26 వరకు, ప్రతి శనివారం హైదరాబాద్ నుంచి న ర్సాపూర్‌కు బయల్దేరే నెంబర్ 07631 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను మార ఇచ 30 వరకు, ప్రతి ఆదిఆవారం నర్సాపూర్ నుంచి హైదరాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07632 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను మార్చి 31 వరకు, ప్రతి ఆదివారం తిరుపతి నుంచి సికింద్రాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07481 ప్రత్యేక ఎక్ స్ప్రెస్‌ను మార్చి 31 వరకు, ప్రతి సోమవారం సికింద్రాబాద్ నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 07482 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఏప్రిల్ 1 వరకు, ప్రతి సోమ, బుధ, శుక్రవారాల్లో కాకినాడ టౌన్ నుంచి లింగంపల్లికు బయల్దేరే నెంబర్ 07445 ప్రత్యేక త్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను మార్చి 29 వరకు, ప్రతి మంగళ, గురు, శనివారాల్లో లింగంపల్లి నుంచి కాకినాడ, టౌన్‌కు బయల్దేరే నెంబర్ 0 7446 ప్రత్యేక త్రై వీక్లీ ఎక్ స్ప్రెస్ రైలు సర్వీసులను మార్చి 30 వరకు పొడిగించామన్నారు.

# వచ్చే నెలలో రూ.500 గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్

### మార్గదర్శకాల రూపకల్పనపై తెలంగాణ సర్కార్ కసరత్తు

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త :** తెలంగాణలో వచ్చే నెల నుండి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మరో రెండు గ్యారెంటీలను అమలు చేయాలని నిర్ణయించుకుంది. ప్రధానంగా 500 రూపాయలకే వంట గ్యాస్ సిలెండర్ సరఫరాతో పాటు, మరో హామీ అయిన గృహ జ్యోతి కింద 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ సరఫరాకు సంబంధించి అమల చేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలియవచ్చింది. దీనికి సంబంధించి అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ రెండు పథకాలను అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో వీటి అమలుకు మార్గదర్శకాలను రూపొందిస్తూ కార్యాచరణను సిద్ధం చేసే పనిలో సంబంధిత అధికారులు నిమగ్నమయ్యారు. కాగా ప్రజా పాలన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తుల నుండి తొలి విడతగా అర్హులను గుర్తించనున్నారు. దరఖాస్తుల్లో ఈ రెండు పథకాలకు నమోదు చేసుకున్న వారి జాబితాలను రూపొందించి, వాటిలో ఎవరిని ఏ ప్రాతిపదికన ఎంపిక చేయాలనే దానిపై కసరత్తు జరుగుతోంది. ఇప్పటికే దరఖాస్తుల డేటా ఎంట్రీ చివరి దశకు రాగా, ఈ రెండు పథకాల అర్హతలను గుర్తించేం దుకు రెండు మూడు రోజుల్లో మార్గదర్శకాలు కూడా ఫైనల్ కానున్నట్లు సమాచారం. వాటి ప్రకారం దరఖాస్తు నుండి రూపొందించిన జాబితాలో అర్హులైన వారిని ఎంపిక చేయనున్నారు. గ్యాస్ సిలిండర్, ఉచిత విద్యుత్ రెండు పథకాలనూ మహిళల పేరుమీదనే అమలు చేయనున్నట్లు అధికారవర్గాల ద్వారా వెల్లడైంది.

# నెల్లూరు కాంగ్రెస్‌లో జోష్ నింపిన వైఎస్ షర్మిల

**నెల్లూరు రూరల్, జనవరి 27, ప్రభాతవార్త**

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు నగర కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఇందిరా భవన్‌లో రాష్ట్ర అధ్యక్షురాలుగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత మొట్టమొదటి సారిగా విచ్చేసిన వైఎస్ షర్మిలకు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. వైఎస్ షర్మిల రాకతో నెల్లూరు కాంగ్రెస్‌లో కొత్త జోష్ కనిపించింది. ఎన్నో ఏళ్లుగా వెలవెలబోతున్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అభిమానులు, కార్యకర్తలతో కిక్కిరిసింది. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా అధ్యక్షులు చేవూరు దేవ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఉనికి కోల్పోతున్న కాంగ్రెస్‌కు నూతన ఉత్తేజంగా రాజశేఖర్‌రెడ్డి బిడ్డ మన ముందుకు వచ్చిందని జిల్లా ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాజశేఖర్‌రెడ్డి అభిమానులు ఆమె అండగా నిలవాలని కోరారు. జిల్లా ప్రజలకు అభివాదం తెలిపిన షర్మిల ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అండగా ఉండేందుకే కాంగ్రెస్ పార్టీలో చేరానని అన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయ సాధనకు తన వంతు కృషి చేస్తానని ఆమె తెలిపారు. రాష్ట్ర ప్రజలకు టీడీపీ పార్టీ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామంటూ గ్రాఫిక్స్ చేసి చూపిస్తే మరో ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ జగనన్న ప్రభుత్వం రాష్ట్రంలో మూడు ముక్కలాట ఆడిందని ఆమె ఎద్దేవ చేశారు. జగనన్న ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రత్యేక హోదా నేను రాగానే తెస్తానన్నాడు.

గెలిచాక ఆ ఊసే లేదని కనీసం రాష్ట్రాభివృద్ధిలో భాగంగా పోలవరం పూర్తి చేయలేపోయాడని, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇచ్చే పరిస్థితుల్లో జగనన్న లేదని ఆమె అన్నారు. బీజేపీకి ఆమె కొత్త అర్థం చెప్పారు. బి అంటే బాబు అని, జే అంటే జగన్ అని, పి అంటే పౌనని బీజేపీ మూడు అక్షరాలకు వీళ్ల ముగ్గురు అమ్ముడుపోయారని ఆమె అన్నారు. రాష్ట్రంలో బీజేపీ లేకపోయినా వీళ్ళ ముగ్గురు ఉంటే బీజేపీ ఉన్నట్టే అని బీజేపీ వల్ల రాష్ట్రానికి ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. దేశం రాష్ట్రం అభివృద్ధి పథంలో సాగాలంటే అది కాంగ్రెస్‌తోనే సాధ్యమని, ఇకనైనా ప్రజలు రాష్ట్ర ప్రయోజనాల కోసం కాంగ్రెస్‌ని గెలుపించుకుందా మని ఆమె పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, మాజీ కేంద్ర మంత్రి పల్లంరాజు, మాజీ కేంద్ర మంత్రి జేడీ శీలం, మాజీ మంత్రి రఘువీరారెడ్డి, సీని యర్ నాయకులు మాజీ శాసనసభ్యులు సివి శేషారెడ్డి, నగర అధ్యక్షులు ఉడత వెంకటరావు, ఫయాజ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# భానూ ఆరోగ్యం పాడుచేసుకోవద్దు

### ఎన్నికల్లో విజేతగా నిలిచి నీకు షేకెండ్ ఇస్తా

### మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, జనవరి 27, ప్రభాతవార్త :** రాజకీయాలను స్పోర్టివ్‌గా తీసుకోవాలేగాని ఫ్రెస్టేషన్‌కు వెళ్లి ఆరోగ్యం పాడుచేసుకోకూడదని, రానున్న ఎన్నికల్లో ఎవరు దద్దమ్మలో ప్రజలు తీర్పుచెపుతారని, అభివృద్ధి గురించి చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణం లోని తన నివాసంలో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పార్టీ నాయకులతో కలిసి రాజగోపాల్ పాల్గొన్నారు. ప్రభుత్వవిప్ ఉదయ భాను శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ అభివృద్ధి జరిగిందంటే అది తన వల్లనేనని, మాజీ ఎంఎల్‌ఏ తాతయ్యకు అభివృద్ధి చేతకాలేదని, దద్దమ్మలు అంటూ ఇందుకు చర్చకు రావాలని తాను సవాల్ చేస్తున్నట్లు వ్యక్తిగతంగా ఆహ్వానిస్తున్నట్లు చేసిన వ్యాఖ్యలకు శ్రీరాం తాతయ్య ప్రతిసవాల్ విసిరారు. కూల్‌గా మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో గెలిచి షేకెండ్ ఇస్తాను ఉదయభాను అంటూ ఈప్రభుత్వంలో మీరుచేసిన అవినీతి అక్రమాల గురించి కూడా చెప్తున్నానంటూ పలు ఆరోపణాస్త్రాలు సంధించారు. సహజంగా డీలర్లను ప్రభుత్వ నియమిస్తుందని, కాని ఉదయభాను డీలర్లను నియమించుకుని రేషన్ బియ్యాన్ని ఆయన కుటుంబ సభ్యులు కాకినాడకు ఎగుమతిచేసి సంపాదించుకుంటున్నారని, అదే రేషన్ బియ్యాన్ని పేద ప్రజలకు అందించామేగాని అలా మేము సంపాదించుకోలేకపోయామని వ్యంగ్యంగా విమర్శించారు. పశువుల సంతను కూడా వదల కుండా కుటుంబ ఆదాయంగా మార్చుకుని సంపాదిస్తున్నారని, అక్రమ మైనింగ్‌లో మట్టి అమ్ముకుని సంపాదిస్తూ ఇసుక ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తూ సంపాదించుకున్నారని, అలా తాము సంపాదించలేదు కాబట్టి దద్దమ్మలేనని అన్నారు. సిగ్గు, దమ్ము గురించి మాట్లాడుతున్న ఉదయభాను గురించి దద్దమ్మలు ఎవరో కూడా ప్రజలకు తెలుసునని ఇది ఆయన విజ్ఞతకే వదిలివేస్తున్నానని అన్నారు. తన హయాంలో రూ.242 కోట్లతో నందిగామ మండలం మాగల్లు, పెనుగంచిప్రోలు, జగ్గయ్యపేట మండలం తక్కెళ్ళపాడు, వత్సవాయి మండలం పెంట్యాల వారి గూడెంలో ఎత్తిపోతల పథకాలు నిర్మించామన్నారు. వేదాద్రి, అనిగండ్లపాడు, మంగొల్లు గ్రామాల్లో లెవెన్ కెవి విద్యుత్ సబ్‌స్టేషన్లు నిర్మించామన్నారు. జగ్గయ్యపేట పట్టణంలో ఇండోర్ స్టేడియం, ప్రభుత్వవైద్యశాలలో డయాలసిస్ సెంటర్, రూ.103 కోట్లతో బలుసుపాడు రోడ్‌లో 3424 టిడ్కో ఇండ్ల ఏర్పాటు, ముక్త్యాల కృష్ణానది నుండి జగ్గయ్యపేటకు కృష్ణాజలాలు, బూదవాడ-రెడ్డినాయకతండలను కలుపుతూ పాలేటిపై బ్రిడ్జి నిర్మాణం, జగ్గయ్యపేట ఊరచెర్వు పక్కన మిని బైపాస్‌రోడ్డు, బుద్ధవిహార్, ఫుట్‌పాత్‌ల ఏర్పాటు, గురుకుల పాఠశాల, కాలేజీలకు భవనాల ఏర్పాటు, అగ్నిమాపక కేంద్ర నిర్మాణం, వంటి అసంఖ్యాక అభివృద్ధి పనులు చేయటం తోపాటు నియోజకవర్గంలో 4530 మందికి రూ.44.60 కోట్ల ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వైద్యసహాయానికి నిధులు అందించామన్నారు. ఇది అభివృద్ధిగా మీకు కన్పించటం లేదా అంటూ ప్రశ్నించారు. హైదరాబాద్ రోడ్ లోగల జెడ్‌పి స్థలంలో 72 సెంట్ల స్థలాన్ని ఏడాది క్రితం ముస్లింలకు షాదీఖానా కోసం కేటాయిస్తున్నామని, రూ.75 లక్షల నిధులు తెచ్చానని రంజాన్‌రోజున ఈద్గాలో 5 వేల మంది ముస్లిం సోదరుల సాక్షిగా అల్లాహ్ సాక్షిగా మంజూరయ్యిందని ప్రగల్భాలు పలికి కాగితాన్ని గాల్లో చూపిస్తూ నమ్మబలికి చివరికి ఈస్థలం కాకుండా మున్సిపాల్టీకి సంబంధించిన 29 సెంట్ల స్థలాన్ని షాదీఖానాగా చూపుతూ మోసం చేస్తున్నది ఎవరు అంటూ నిగ్గదీశారు. మున్సిపల్ చైర్మన్, అధికారపార్టీ కౌన్సిలర్లు ఇది సామూహిక/సామాజిక భవనమని కౌన్సిల్ సమావేశంలోనే ప్రకటించారని, ఎన్నికల స్టంట్‌గా వాడుకుని ముస్లిం సోదరుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని ఆరోపించారు.

మైనార్టీ నాయకులు సయ్యద్ అన్వర్ మాట్లాడుతూ షాదీఖానా నిర్మాణం జరుగనీయకుండా కోర్టుకు వెళ్ళింది వైఎస్ఆర్‌సిపికి చెందిన వారేనని దాన్ని టిడిపి మీదకు తోస్తున్నారని అన్నారు. కాగా సమావేశంలో పార్టీ నాయకులు మేకా వెం కటేశ్వర్లు, షేక్ సత్తార్, షేక్ సయ్యద్ అన్వర్, షేక్ మదార్‌సాహెబ్, షేక్ అస్లాం, షేక్ ఇంతియాజ్, షేక్ ఫయాజ్, పితాని శ్రీనాథ్, షేక్ పాషా తదితరులు పాల్గొన్నారు. కాగా పట్టణంలో శ్రీరాం తాతయ్య నిర్వహిస్తున్న అన్నక్యాంటీన్ శనివారానికి 572వ రోజుకు చేరుకోగా 1246 మంది భోజనాలుచేసి తమ ఆకలి తీర్చుకున్నారు.

# వైఎస్సార్సీకి కొత్త అర్థం చెప్పిన షర్మిల

### ప్రాజెక్టులను పట్టించుకోరు.. డాన్సులే వచ్చు : అంబటిపై షర్మిల సెటైర్లు



**ఒంగోలు, ప్రభాతవార్త :** ఏపీసీసీ అధ్యక్ష రాలు వైఎస్ షర్మిల వైసీపీ ప్రభుత్వంపై మాటల యుద్ధాన్ని మరింత పెంచారు. నేరుగా తన అన్న ఏపీ సీఎం జగన్‌నే టార్గెట్ చేస్తూ విమర్శనాస్త్రలు సంధిస్తున్నారు. తాజాగా జలవనరుల శాఖామంత్రి అంబటి రాంబాబుపై సెటైర్లు వేసి ఏపీలో పొలిటికల్ హిట్‌ను మరింత పెంచారు. శనివారం ప్రకాశం జిల్లా మద్దిపాడు సమీపంలో గుండ్లకమ్మ ప్రాజెక్టును వైఎస్ షర్మిల పరిశీలించారు. షర్మిల వెంట మాజీ మంత్రి ఎన్.రఘువీరారెడ్డి, కేంద్ర మంత్రి పల్లంరాజు, పీసీసీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదా సుధాకర్‌రెడ్డి, మరికొందరు కాంగ్రెస్ నేతలు ఉన్నారు. వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం వలనే ఈ ప్రాజెక్టు గేట్లు కొట్టుకుపోయాయని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తన తండ్రి రాజశేఖర్‌రెడ్డి నిర్మించిన గుండ్లకమ్మ ప్రాజెక్టును వైసీపీ సర్కారు గాలికి వదిలేసింది. ప్రాజెక్టు నిర్వాహణకు ఏడాదికి రూ.కోటి రూపాయలు కూడా కేటాయించడం లేదని ఆమె ఆరోపించారు. వైఎస్ ప్రారంభించిన ప్రాజెక్టును పట్టించుకోని మీరా వైఎస్ రాజశేఖరెడ్డి ఆశయాలను నిలబెట్టేవాళ్లు అని ఆమె ఆరోపించారు. ఏపీ తాగునీటి ప్రాజెక్టుల పరిస్థితిపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఆ శాఖ మంత్రి అంబటి రాంబాబుపై ఘాటు విమర్శలు గుప్పించారు. అంబటి సంక్రాంతి డాన్సులు చేస్తున్నారు తప్ప ప్రాజెక్టుల బాగోగులను చూడటం లేదని షెటైర్లు వేశారు. వైఎస్సార్‌సీపీలో వైఎస్సార్ లేదని, వైఎస్సార్ అంటే వైవీ సుబ్బారెడ్డి(వై), సాయిరెడ్డి(ఎస్),(రామకృష్ణారెడ్డి సజ్జల)(ఆర్) అని షర్మిల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి కొత్త




# రాష్ట్రంలో కార్మిక సంక్షేమానికి ప్రభుత్వం కొండంత అండ

### ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, జనవరి 27, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పలు రంగాల్లో పనిచేస్తున్న కార్మికులందరి సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రభుత్వం కొండంత అండగా ఉంటుందని ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని ఏపిఎస్ ఆర్టీసి డిపో వద్దగల ప్రైవేట్ ఎలక్ట్రీషియన్స్ అసోసియేషన్ కార్యాలయంలో శనివారం జరిగిన ఎలక్ట్రీషియన్స్ డే కార్యక్రమంలో ఉదయభాను పాల్గొని వారందరికి శుభాకాంక్షలు తెలిపారు. తొలత విద్యుత్ బల్బ్ కనిపెట్టిన థామస్ అల్వా ఎడిషన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ ఉమ్మడి కృష్ణాజిల్లాలో ఎక్కడా లేనివిధంగా ఆర్టీసి బస్‌డిపో ఎదురుగా 11 కార్మిక సంఘాల వారికి భవన నిర్మాణాలకు స్థలాలను మంజూరు చేయించటమే కాకుండా యూనియన్ కారా ్యలయాల ఏర్పాటుచేశామన్నారు. సొంతిల్లులేని కార్మికులెవరైనా దరఖాస్తు చేసుకుంటే వారికి ఇంటి స్థలం, నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేస్తామన్నారు. కార్మికులంతా తను చేసిన కృషిని గుర్తించి వైఎస్ఆర్‌సిపికి అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో ప్రైవేట్ ఎలక్ట్రీషియన్స్ అధ్యక్షులు యోహాన్, పలువురు యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# ఈతల పోటీల్లో స్వర్ణపతకం సాధించిన ఉపాధ్యాయుడు లక్ష్మణరావుకు సన్మానం

**జగ్గయ్యపేట, జనవరి 27, ప్రభాతవార్త :** ఇటీవల కర్నూల్‌లో జరిగిన రాష్ట్రస్థాయి ఈతల పోటీల్లో పాల్గొని స్వర్ణపతకం సాధించిన సెకండరీగ్రేడ్ ఉపాధ్యాయుడు పర్చా లక్ష ్మణరావును సహ ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, పేరెంట్స్ కమిటి సభ్యులు ఘనంగా సత్కరించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని ధర్మవరప్పాడుతండ పాఠశాలలో శనివారం ఈ అభినందన, సన్మాన సభ నిర్వహించారు. పాఠశాల హెచ్‌ఎం మంగతాయారమ్మ సుజాత, ఆరోగ్యమేరి, దయామణి, వసంత, పల్లవి, బాలాజీ, గ్రామ సర్పంచ్ మణి హుస్సేన్, పేరెంట్స్ కమిటి సభ్యులు తావురియ, రవీంద్రనాయక్, సీతారామయ్య తదితర గ్రామ పెద్దలు పాల్గొని లక్ష ్మణరావును అభినందిస్తూ, పూలమాలలు, శాలువాలతో సత్కరించారు.



# విశాఖలో బీచ్ పర్ఫెక్ట్ విత్ 'మిస్ ఫర్ఫెక్ట్' క్యాంపెయిన్

పరిశుభ్రతపై అవగాహన కల్పించే ఓ ప్రత్యేక కార్యక్రమంలోభాగమయ్యేందుక హీరోయిన్ లావణ్యా త్రిపాఠిముందుకు రాబోతున్నారు.డిస్నీ ప్లస్ హాట్ స్టార్ కొత్త వెబ్‌సిరీస్ మిస్ పర్ఫెక్ట్‌లో కీ రోలన చేసిన అభిజ్ఞ పుతలూరుతోకలిసి లావణ్య త్రిపాఠి ఆదివారం వైజాగ్ వైఎంసిఏ బీచ్‌లో బీచ్ పర్ఫెక్ట్ విత్ మిస్ పర్ఫెక్ట్ క్లీనింగ్ క్యాంపెయిన్‌లో పాల్గొననున్నారు.. ఈనెల 30 జాతీయ పరిశుభ్రత దినోత్సవం పురస్కరించుకుని ఆదివారం ఉదయం 7.30 గంటలకు ఈ కార్యక్రమాన్ని లోకల్



ఎన్జీఓ, వైజాగ్ వలంటీర్స్‌తోకలిసి లావణ్యాత్రిపాఠి ప్రారంభించనున్నారు. ఈనెల 30నుంచి నాలుగు వారాలపాటు ఈ క్లీనింగ్ క్యాంపెయిన్ కొనసాగనుంది.. ఫిబ్రవరి 2న నుంచి డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ కానున్న మిస్ పర్ఫెక్ట్ వెబ్‌సిరీస్‌లో మిస్ లావణ్య క్యారెక్టర్‌లోనటించింది లావణ్య త్రిపాఠి.. మిస్ లావణ్యకు క్లీన్ నెస్ అంటే ఇష్టం. ఇల్లు నీట్‌గా లేకుంటే ఆమె ఊరుకోదు.. వెంటనే రంగం లోకి దిగి మొత్తం శుభ్రం చేస్తుంది. కేవలం రీల్ లైఫ్‌లోనేకాదురియల్ లైఫ్‌లోనూ పరిశుభ్రతపై అవగాహన కల్పించేలా ఆమె ఈ కార్యక్రమంలో పాల్గొనబోతున్నారు.

# 'అంబాజీపేట మ్యారేజి బ్యాండు'లో కొత్తదనం....

యంగ్ ప్రొడ్యూసర్‌గా టాలీవుడ్‌లో మంచి పేరు తెచ్చుకుంటున్నారు ధీరజ్ మొగలినేని.. ఆయన సుహాస్ హీరోగా జీఏ2 పిక్చర్స్ , మహాయన మోషన్‌పిక్చర్స్ , ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లు నిర్మిస్తున్న లేటెస్ట్ మూవీ అంబాజీ పేట మ్యారేజీ బ్యాండు.. ఈసినిమాకు దుశ్యంత్ కటికినేని దర్శకత్వం వహించారు. అంబాజీ పేట మ్యారేజి బ్యాండు సినిమా ఫిబ్రవరి 2న థియేటర్లలో విడుదల కానుంది.. ఈసందర్భంగా నిర్మాత ధీరజ్ మొగిలినేని మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..

లాక్‌డౌన్ తర్వాత దర్శకుడు దుశ్యంత్ నాకు ఈ సినిమా కథను చెప్పాడు.. తన జీవితంలో జరిగిన కొన్ని రియల్ ఇన్సిడెంట్స్‌తో రాసుకున్నాడు.. స్టోరీ చాలా బాగుందని అన్పించింది.. దుశ్యంత్ చెప్పిన కథలోని ఎలిమెంట్స్ సహజంగాఉండి ఆకట్టుకున్నాయి.. ఈసినిమా కథ ఎలా సహజంగా ఉందోఅలాగే కాస్టింగ్ ,లొకేషన్స్ ఉండాలని ప్లానింగ్ చేసుకున్నాం.. ప్రీప్రొడక్షన్ పనులకుకావాల్సిన టైమ్ తీసుకుని సినిమా షూటింగ్ బిగిన్ చేశాం.. ట్రైలర్ చూసి మా సినిమాలో కులాల గురించి డిస్కషనన ఉంటుందేమో అనుకుంటున్నారు. కానీ అలాంటిదేమీ ఉండదు.. ఊరిలో జరిగే కథ కాబట్టి సహజంగా పెద్ద కులాలు, చిన్న కులాలు ఉంటాయి.. అంతేగానీ ఒక కులాన్నికించపరచటం గానీ, మరోకులాన్ని గొప్పగా చూపించటం గానీ చేయలేదు. మొదట్లో ఇది కామెడీ మూవీ అనుకున్నారు. పాటలు రిలీజ్ చేశాక ఇది లవ్‌స్టోరీ కావొచ్చని అన్నారు. ట్రైలర్ చూశాక సీరియస్ సబ్జెక్టు అని రివీల్ అయ్యింది, సుహాస్ కలర్ ఫొటో లాంటిమూవీ చేశాడు.. పెద్ద హీరోల సినిమాల్లో కమెడియన్‌గా, విలన్‌గా, క్యారెక్టర్ నటుడిగా చేశాడు.. తన నెక్స్ట్ మూవీ అంబాజీపేట మ్యారేజి



బ్యాండు అవ్వాలని సుహాస్‌కోరకున్నాడు.. అలాగే ఎంతో కమిట్‌మెంట్‌తోకష్టపడి నటించాడు. సుహాస్ పెర్ఫామెన్‌న ఎంత బాగుంటుందో స్క్రీన్ మీద చూస్తారు.. మేం కూడ అతన్ని ఓ సీరియస్ సబ్జెక్టులోనే చూపించాలని అనుకున్నాం.

మా సినిమా ద్వారా ఎలాంటి సందేశం చెప్పటం లేదు. ఇలా ఉండాలని సూచించటం లేదు. ఒక ప్రాంతంలో జరిగిన రియల్ ఇన్సిడెంట్స్‌ను అలాగే సినిమాగా తెరకెక్కించి చూపిస్తున్నాం... ఇది మంచీ ఇది చెడు..ఇలా మారిపోండి..అని ప్రేక్షకులకు చెప్పాలని అనుకోవటం లేదు. అంబాజీ పేట మ్యారేజిబ్యాండ్ ఒక ప్రేమకథ మాత్రమే కాదు. ఇందులో లవ్ అనేది ఒక ఎలిమెంట్ మాత్రమే. సుహాస్ అక్క క్యారెక్టర్‌లో స్కూల్ టీచర్‌గా శరణ్య ప్రదీప్ నటించింది.. ఆమెది కథలో కీరోల్ కథలోని ప్రధాన భాగం ఆమె క్యారెక్టర్ చుట్టూ సాగుతుంది.. శరణ్య క్యారెక్టర్ ద్వారా స్టోరీలోని కొన్ని అంశాలను చెప్పాం. హీరోయిన్‌గా పేరునన వారిని తీసుకుంటే కమర్షియల్ ఫీల్ వస్తుందేమో అనుకుని కొత్తవాళ్లకోసం ఆడిషన్ చేశాం. శివానీ హీరోయిన్ ఫ్రెండ్ రోల్ కోసం ఆడిషన్‌కు వచ్చింది. అయితేఆమె పెర్ఫామెన్స్ చూసి హీరోయిన్‌గాతీసుకోవచ్చు అని డైరెక్టర్ అన్నారు. అలా మళ్లీ ఆమెను పిలిచి హీరోయిన్‌క్యారెక్టర్‌కు ఆడిషన్ చేశారు. చాలా బాగా చేస్తుందనే కాన్ఫిడెన్స్ రావటంతో హీరోయిన్‌గా తీసుకున్నాం. మేం అనుకున్నట్టే తన రోల్ బాగా ప్లేచేసింది. గీతా ఆర్ట్స్‌లో చాలా పెద్ద పెద్ద కమర్షియల్ సినిమాలుచేస్తుంటారు. మేం ఈ మూవీని డిజైన్ చేసిందే కొత్తదనం కన్పించాలని,, గీతా ఆర్ట్స్ గుడ్‌విల్ కాపాడేలా ఉంటూనే ఒక ఫ్రెష్‌నెసన , కొత్తవాళ్లతోసినిమా చేశాం.. మా సినిమాకు శేఖర్ చంద్ర మంచి మ్యూజిక్ ఇచ్చారు. ఆయన చేసిన బ్యాగ్రౌండ్ స్కోర్ కూడ ఆకట్టుకుంటుంది.. వెంకటేష్ మహాను ప్రెజెంటర్‌గా ఉంచి మేం నిర్మించాం..ప్రస్తుతం రష్మిక మందన్నతో ది గర్ల్‌ఫ్రెండన మూవీచేస్తున్నాం... ఈసినిమా 40శాతం షూటింగ్ చేశాం.. ఈ ఏడాదే విడుదల చేస్తున్నాం.. మరోమూడు ప్రాజెక్టులను రెడీ చేసుకుంటున్నాం.. వాటి వివరాలు త్వరలో వెల్లడిస్తాను.




**కస్తూరి క్రియేషన్స్ అండ్ గోలెనడన్ వింగ్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై కస్తూరి నిర్మించిన చిత్రం గేమ్ ఆన్... గీతానంద్, నేహా సోలంకి జంటగా నటించిన ఈచిత్రానికి దయానంద్ దర్శకత్వం వహించారు. సీనియర్ నటులు మధుబాల, ఆదిత్యమీనన్, శుభలేఖ సుధాకర్ కీలకపాత్రల్లో నటించారు. ఈచిత్రం ఫిబ్రవరి 2న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఈసందర్భంగా దర్శకుడు దయానంద్ మీడియాతో మాట్లాడారు.**

## 'గేమ్ ఆన్' రియలిస్టిక్‌గా ఉంటుంది:

స్కూల్ డేస్ నుంచి సినిమాలపై ఆసక్తి ఉండేది.. హ్యాపీడేస్ సినిమా చూశాక అది మరింత ఎక్కువైంది.. ఏంమాయ చేశావే సినిమాచూశాక మేకింగ్ నాచురల్‌గా చేయొచ్చు అన్పించింది.. పూరిజగన్నాద్ గారి స్ఫూర్తితో డైరెక్టర్ కావాలనుకున్నా... అక్కడ నుంచి షార్ట్ ఫిల్స్ కొన్ని చిత్రీకరించాను.. తర్వాత అన్నపూర్ణ ఫిలిం స్కూల్‌లో కోర్సు చేశాను.. అక్కడే ప్రొడక్షన్, సౌండింగ్‌గురించి నేర్చుకున్నాను.. కొంతమందిరైటర్స్‌తోట్రావెల్ చేశాక మంచి కథ రాయాలనిపించింది.. రెగ్యులర్ కమర్షియల్ సినిమాలా కాకుండా అన్నీ ఉంటూనే డిఫరెంట్‌గా ఉండాలనుకున్నా... మొదటి చిత్రంతోనే నా మార్క్ ఉండేలా ప్రయత్నించాను.. చచ్చిపోదాం అనుకునే వ్యక్తి జీవితంలోకి ఒక గేమ్ ప్రవేశిస్తే.. అతని జీవితం ఎలా మారింది.. అనేది సినిమాటిక్‌గా చూపిం చాం... ఒక్కొకన టాస్క్ దాటుకూంటూ ముందుకు వెళ్తాడు. ఇలాంటి టాస్క్‌లు తొమ్మిది ఉంటాయి.. సెకండాఫ్‌లో వచ్చే టాస్క్ చాలా ఆసక్తికరంగా ఉంటుంది. ఒక ట్రోమాలోకి వెళ్లిపోయిన వ్యక్తికి ఈ గేమ్ ఏ విధంగా హెల్స్ చేసిందనేది మెయిన్



కాన్సెప్ట్. రా రస్టిక్‌గా ఉంటుంది.. యూత్ ను ఎట్రాక్ట్ చేస్తూనే ఫ్యామిలీ ఎమోషన్స్ కూడ చాలా ఉంటాయి.. వాటిని టీజర్ , ట్రైలర్‌లోరివీల్ చేయలేదు.. మధుబాలగారి క్యారెక్టర్ కొత్తగాఉంటుంది.. ఐకానిక్‌గా ఉంటుంది.. ఆదిత్యామీనన్ గారిది చాలా స్మార్ట్ క్యారెక్టర్.. ఇందులో సైకలాజికల్ డాక్టర్‌గా ఆయన నటించారు.. ఆయన యాక్టింగ్‌లోచాలా షేడ్స్ ఉంటాయి. శుభలేఖ సుధాకర్ గారు మరోఇంపార్టెంట్ రోల్ చేశారు. వీరంతా సినిమాకుచాలా ప్లస్ అయ్యారు. నేహా సోలంకి పాత్ర చాలా మాసీగా ఉంటుంది.. సెకండ్ హీరోలా ఆమె పాత్ర ఉంటుంది.. నిర్మాత రవి కస్తూరిగారికి స్క్రిప్టునచ్చి నాకు ఫ్రీహ్యాండ్ ఇచ్చారు. క్రియేటివ్ పరంగా ఆయన నాకు చాలా సపోర్ట్‌చేశారు. ఫస్ట్ షెడ్యూల్ అయ్యాక మాలో కాన్ఫిడెంట్ పెరిగింది.. దీంతో సెకండ్ షెడ్యూల్ నుంచి బడ్జెటజన పెంచి ఇంకా బాగా తీయాలనుకున్నాం.. చాలా రియలిస్టిక్‌గా సినిమా సాగుతుంది... ప్రతి ఒక్కరూ చూడాల్సినసినిమా ఇది.. తక్కువ థియేటర్లలో విడుదలైనా నెమ్మదిగా థియేటర్లుపెరిగే అవకాశం ఉంటుందని నమ్మకం ఉంది.. ఇప్పటికే వేసిన కొన్ని ప్రివ్యూలకు మంచి స్పందన వచ్చింది. ఎక్కడా బోర్‌కొట్టకుండా ఫ్యామిలీ అంతా కలిసి హాయిగా చూడొచ్చు..

# 'రోటి కపడా రొమాన్స్' రిలీజ్ డేట్

హుషారు.. సినిమా చూపిస్త మావ.. మేం వయసుకు వచ్చాం. ప్రేమ, ఇష్క్ కాదల్ , పాగల్ వంటియూత్‌ఫుల్ చిత్రాలను నిర్మించిన సంస్థ లక్కీమీడియా అధినేత బెక్కం వేణుగోపాల్ , సృజన్ కుమార్ బొజ్జంతో కలిసి నిర్మించిన చిత్రం రోటి కపడా రొమాన్స్.. .హర్ష నర్రా, సందీప్ సరోజ్ , తరుణ్,, సుప్రజ్ రంగా, సోనూ ఠాకూర్, నువ్వేక్ష, మేఘలేఖన ,ఖుష్బూ చౌదరి హీరో హీరోయిన్లుగా నటించారు. ఈచిత్రానికి విక్రమ్ రెడ్డి దర్శకుడు. ఇటీవల విడుదలచేసిన ఈచిత్రానికి సంబంధించిన ఫస్ట్‌డోస్ (టీజర్)కు మంచి స్పందన వచ్చింది.. తాజాగా రిలీజ్ డేట్‌ను ప్రకటించారు..



మార్చి 22న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయాలని నిర్ణయించారు..ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ, నలుగురుస్నేహితుల కథ ఇది అన్నారు. వారి స్నేహం, ప్రేమ, వారి లైఫ్ జర్నీ ఈచిత్రంలో చూపిస్తున్నామని అన్నారు. నేటి యువతరాన్ని అమితంగా ఆకట్టుకునే ఈ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌లో కుటుంబ ప్రేక్షకులను అలరించే భావోద్వేగాలు కూడ ఉన్నాయి.. అభిరుచిగల నిర్మాత బెక్కంతో కలిసి సృజన్ కుమార్ బొజ్జం ఈచిత్రాన్ని రాజీపడకుండా నిర్మించారు. తప్పకుండా ఈచిత్రం యూత్‌కు ఓ ఫెస్ట్‌లా ఉంటుందని మేకర్స్ తెలిపారు.

# వచ్చేనెల్లో ..'భ్రమయుగం'

భ్రమయుగం చిత్రం ఈఏడాది ఫిబ్రవరి 15న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది..ఈమేరకు నైట్ షిఫ్ట్ స్టూడియోస్ సంతోషంతో ఉంది.. మలయాళంతోపాటు తెలుగు, తమిల, కన్నడ, హిందీ, భాషల్లో ఈచిత్రం విడుదల కానుంది.. ఈచిత్రం మలయాళ వెర్షన్ ఓవర్సీస్ థియేట్రికల్ డిస్ట్రిబ్యూటర్ ట్రూత్ గ్లోబల్ ఫిల్మ్స్. కాగా ఈచిత్రం కేరళ థియేట్రికల్ డిస్ట్రిబ్యూటర్ మిస్టర్ అంటో



జోసెఫ్.. నైట్ షిఫ్ట్ స్టూడియోస్ జనవరి 26న అన్ని స్ట్రీమింగ్ ఫ్లాట్‌ఫామ్స్‌లోవిడుదల చేసిన సౌండ్ ట్రాక్‌తోచలన చిత్ర మార్కెటింగ్ ప్రచారాన్ని చురుగ్గా ప్రారంభించారు. చక్రవర్తి రామచంద్ర, ఎస్.శశికాంత్ నిర్మిసునతన్న భ్రమయుగం చిత్రానికి సినిమాటోగ్రాఫర్‌గా షెహనాద్ జలాల్ అందిస్తున్నారు. భ్రమయుగం అనేది మమ్ముట్టి ప్రధాన పాత్రలో రాహుల్ సదాశివన్ రచన, దర్శకత్వంలో నైట్ షిఫ్ట్ స్టూడియోస్ బ్యానర్‌పై ప్రతిష్టాత్మకంగా నిర్మితమవుతున్న మలయాళ చిత్రం.. ఈ బ్యానర్ ప్రత్యేకంగా హారర్, థ్రిల్లర్ జానర్ చిత్రాలను నిర్మించటానికి స్థాపించబడిన సంస్థ . ఈచిత్రం భారీ స్థాయిలోవిడుదల కానుంది.

# 'హ్యాపీ ఎండింగ్' క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్

యంగ్ హీరో యష్ పూరి హీరోగా నటించిన కొత్త సినిమా హ్యాపీ ఎండింగ్.. ఈచిత్రంలో అపూర్వరావ్ హీరోయిన్‌గా నటించారు. హమ్స్ టెక్ ఫిలింస్, సిల్లీ మాక్స్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మించాయి. యోగేష్‌కుమార్, సంజయ్‌రెడ్డి అనిల్ పల్లాల నిర్మాతలు.. కౌశిక్ భీమిడి దర్శకత్వం వహించారు.. హ్యాపీ ఎండింగ్ సినిమా ఫిబ్రవరి 2న గ్రాండ్‌గా థియేటర్లలో విడుదలకానుంది.. ఈసందర్భంగా సినిమా హైలెట్స్‌ను దర్శకుడు కౌశిక్ భీమిడి మీడియాతో పంచుకున్నారు. ఆయన మాటల్లోనే... నేను పెళ్లిచూపులు, వికీ డోనర్ లాంటి న్యూ అప్రోచ్ మూవీస్‌ను ఇష్టపడతాను.. ఒకరోజు మహాభారతం చదువుతుంటే, అందులో చాలా శాపాలు గురించి తెలిసింది.. ఇలాంటి శాపాల్ని ఇప్పటి జనరేషన్ కుర్రాడు ఎదుర్కొంటే ఎలా ఉంటుందనే కాన్సెప్ట్‌తో 'హ్యాపీ ఎండింగ్' కథ మొదలైంది... ఇలాంటి మూవీస్ ఏవైనా తెలుగులో వచ్చాయా? అని ఆలోచించాను.. అప్పట్లో బాలకృష్ణ గారు నటించిన ఒక సినిమా ఉంది కానీ ఈమధ్య ఏదీ రాలేదు.. దీంతో స్క్రిప్టు రైటింగ్ మీద దృష్టిపెట్టాను. పురాణాల నుంచి తీసుకున్న అంశం .. కాబట్టి కథకు ట్రీట్మెంట్ మాత్రం చాలా మోడ్రన్‌గా ఉండాలని అనుకున్నా... అపుడే ఈ జనరేషన్ ప్రేక్షకులకు సినిమాను రీచ్ చేయగలమని బిలీవ్ చేశాను.. కథ బ్రీఫ్‌గా అనుకున్నపుడు సిల్లీ మాక్స్ అనిల్‌గారిని కలిసి నా దగ్గర ఉన్న ఐడియా చెప్పాను.. ఆయనచాలా బాగుందని చెపఇ్ప మళ్లీ మీట్ అవుదాం అన్నారు.. నేను స్క్రిప్టు వర్క్‌లో ఉన్నాను.. ఈలోగా జీ5 కోసం హవాలా అనే వెబ్‌సిరీస్ రూపొందించాను.. అనిల్‌గారు మళ్లీ పిలిచి యష్ అనే యంగ్ హీరో ఉన్నాడు.. మీ కథ చెప్పండి అని పంపారు.. యష్‌నుచూడగానే నాకు చాలా ప్రామిసింగ్‌గా అన్పించాడు.. నా స్టోరీకి సెట్ అవుతాడని నమ్మాను.. యష్‌కు కూడా కథ నచ్చింది..అలా హ్యాపీ ఎండింగ్ ప్రజెక్టు టేకాఫ్ అయ్యింది. ఈ కథను థియేటర్లలో చూపించాలని అనుకున్నాం. వికీ డోనర్ లాంటి మూవీస్ ఐడియా పరంగా అడల్ట్‌గా ఉనాన,,, మూవీ ట్రీట్మెంట్ మాత్రం అందరూ చూసేలా కన్విన్సింగ్‌గా ఉంటుంది. మేం కూడా హ్యాపీ ఎండింగ్.. ను అలా ప్రేక్షకులంతా చూసేలా తెరకెక్కించాలని అనుకున్నాం... ఓటిటి రిలీజ్‌కు వెళ్తే మా సినిమా ట్రైలర్‌ను బట్టి ఆడియెన్స్ ప్రైవేట్‌గా మూవీ



చూస్తారు. బాగుంటే మిగతా వాళ్లకు చెబుతారు.. నా దృష్టిలో సినిమా అంటే థియేటర్‌లో సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వాలి.. అందుకే థియేట్రికల్ రిలీజ్‌కు వస్తున్నాం. ఈ చిత్రం మంచి రొమాంటిక్ డ్రామా అని చెబతాను. కథలో హీరోకు శాపం ఉంటుంది.. కాబట్టి అది అతనికి ట్రాజెడీ.. కానీ చూసే ఆడియెన్స్‌కు మాత్రం నవ్వుకునేలా ఉంటుంది. ఈసినిమా పోస్టర్‌లో హీరోయిన్స్‌నుచూపించలేదు.. గానీసినిమాలోవాళ్ల క్యారెక్టర్స్ చాలా కీలకంగా ఉంటాయి. నాకు కె.విశ్వనాథ్, శేఖర్ కమ్ములగారి మూవీస్ ఇష్టం. వారి సినిమాలోన్ల లేడీ క్యారెక్టర్స్‌కు ఇంపార్టెన్స్ ఉంటుంది.. అలాగే నేనూ ఈ మూవీలో హీరోయిన్స్‌కు ఫుల్ లెంగ్త్ క్యారెక్టర్స్ డిజైన్ చేశాను.. చిన్నపుడు ఓ బాబా శాపం పొందిన ఓ యువకుడు ప్రేమలోపడితే... ఎలాంటిపరిణామాలు ఎదుర్కొంటాడు అనేది చూపిస్తున్నాం.. శాపం వల్ల తన పార్టనర్‌తో ఫిజికల్‌గా ఉండలేకపోయినా, అతను వేరే పద్ధతులతో తను ప్రేమను ఆమెపై చూపిస్తాడు.. తన ప్రేయసిన ఎంతగా ప్రేమిస్తున్నాడో తెలియజేస్తాడు.. ఇప్పటిదాకా మన సినిమాల్లో రొమాన్స్, సన్నిహితంగా ఉండటాన్ని ఒకరకంగా చూపించాం.. కానీ హ్యాపీ ఎండింగ్‌లో ఆ రొమాన్స్ డిఫరెంట్‌గా ఉంటుంది... అయితే ఎక్కడా అసభ్యత లేకుండా ఫ్యామిలీ అంతా కలిసి చూసేలా ఎంటర్‌టైనింగ్‌తో సినిమా రూపొందించాను..

## సంతాన సామర్థ్యాన్ని పెంచే జామ !

పచ్చగా నవనవలాడే జామ పండుని చూసి మనసు పారేసుకోనివారెవరో చెప్పండి. అయితే, ఇది రుచిలోనే కాదు.. పోషకాలను శరీరానికి అందించడంలోనూ మేటే, మరి ఈ పోషకాల ప్రయోజనాలు తెలుసుకుందామా !

- జామపండులో పీచు ఎక్కువ. గ్లైసమిక్ ఇండెక్స్ తక్కువ. అందువల్లే మనకు ఆకస్మాత్తుగా చక్కెర నిల్వలు పడిపోకుండా చేసి సమతుల్యంగా ఉంచుతుంది. అలాగే రక్తపోటునూ అదుపులో ఉంచుతుంది.



ఇందులోని ట్రైగ్లిజరాయిడ్లు చెడు కొవ్వుని తగ్గించి గుండె ఆరోగ్యాన్ని కాపాడతాయి.

- జామలో విటమిన్ సి, లైకోపీన్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయి. ఇవి వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయి. ఇక ఈ పండులో ఉండే మెగ్నీషియం. శరీరం ఇతర పోషకాలను సరిగా స్వీకరించేలా చేస్తుంది.
- జామ శరీరం నుంచి హానికారక ఫ్రీరాడికల్స్‌ను బయటకు పంపి. శరీరంలో క్యాన్సర్ కణాలు వృద్ధికాకుండా అడ్డుకుంటుంది. బ్రెస్ట్ క్యాన్సర్ నిరోధకంగానూ పనిచేస్తుంది.
- ఫైబర్ ఎక్కువగా ఉండే జామపండు జీర్ణ ప్రక్రియ సాఫీగా సాగేలా చేస్తుంది. బరువుని అదుపులో ఉంచుతుంది. ఇక ఇందులోని ఫోలేట్ సంతాన సామర్థ్యాన్ని పెంచితే. ఫోలిక్ యాసిడ్ గర్భస్థ శిశువు ఆరోగ్యాన్ని సంరక్షిస్తుంది. ❑

## చెలి చిట్కా



దుస్తులపై పడే పరిమ ళాల మర కల్ని తొల గించా లంటే.. ఆప్రాంతంపై వెనిగర్, నీళ్ల కలిపి చల్లండి. కాసేపయ్యాక రుద్ది ఉత్తికితే సరిపోతుంది. ❑

# స్ఫూర్తి నింపిన పద్మాలు

ఒక్క అడుగు ఏం చేయగలదు? మార్పునకు నాంది కాగలదు. వేల జీవితాలను మార్చగలదు. నడిచిన మార్గంలో బలమైన ముద్ర వేయగలదు. అందుకు ఉదాహరణలే ఈ మహిళలు! ఒంటరి భావన వదిలి ముందడుగు వేశారు. తమ తమ రంగాల్లో రాణించారు. స్ఫూర్తిని నింపారు. ఆ కృషికి గుర్తింపే ఈ 'పద్మ' పురస్కారాలు. వారిలో కొందరి గురించి తెలుసుకుందాం..

**రాణి అడిగారనే...** నేను పుట్టింది మచిలీపట్నంలోనే అయినా.. నాలోని కళాకారిణికి ప్రాణం పోసింది. కపిలేశ్వరపురంలోని ।శ్రీసర్వారాయ హరికథా పాఠశాల'. అమ్మా, నాన్న ఇద్దరూ సంగీత విద్వాంసులే ఇంటి విద్య ఒంట పట్టదని బయటే సంగీతం నేర్పిస్తూ.. బిఎ చదివితే మంచి టీచర్ ఉద్యోగం వస్తుందనేవారు నాన్న. అప్పుడు నేను తొమ్మిదో తరగతి చదువుతున్నా. రామానాయుడు పేటలో మేముంటున్న ఇంటికి దగ్గర్లో పెద్దబంగ్లా ఉండేది. అక్కడుండే నా స్నేహితురాళ్లని కలవడానికి వెళ్లి సరదాకి ఓ పాట పాడాను. అది విని పక్కగదిలో ఉన్న కపిలేశ్వరపురం రాణి ఎంతో ముచ్చటపడ్డారు. వాళ్ల ఊళ్లోని హరికథా పాఠశాలలో చేరమని అడిగారు. ఆ విషయం ఇంట్లో చెప్పలేదు నేను. ఎందుకంటే మేం ఆరుగురు పిల్లలం. కుటుంబాన్ని వదిలి వేరే ఊరు వెళ్లడం నాకు ఇష్టం లేదు. నటరాజ రామకృష్ణగారి ఆధ్వర్యంలో ఒక కోర్సు ప్రకారం అక్కడ సంగీతం, సాహిత్యం, నాట్యం, సంస్కృతం నేర్పేవారు. అన్నీ ఉచితం. గొప్పగొప్ప గురువులు ఉండేవారు. .ఉజ్జయినిలో మహాకవి కాళిదాసు ఉత్సవాలు జరుగుతున్నాయి. మీ ఉమతో కుమార సంభవం హరికథా ప్రదర్శన చేయిస్తే బాగుంటుంది అని నటరాజ రామకృష్ణగారే మా స్కూల్‌కి ఫోన్‌చేశారు. అలా అంతర్జాతీయ వేదికపై మొదటిసారి సంస్కృతంలో హరికథా ప్రదర్శన ఇచ్చా. సాహిత్యం, సంగీతం, నృత్యం కలిసిన ఈ కళని చూసి ఎంతో మంది ప్రశంసించారు. ఇది తెలుగువారి ప్రత్యేకం అని తెలిసి ఆశ్చర్యపోయారు. హార్వర్డ్ విశ్వవిద్యాయలంలో, న్యూయార్క్‌లోని వేదిక్



దాలిపర్తి ఉమామహేశ్వరి

కాన్ఫరెన్స్ సహా తానా, ఆటా అంటూ ప్రపంచం మొత్తం పర్యటించా. తెలుగులో 800, సంస్కృతంలో 600 ప్రదర్శనలు ఇచ్చాను. ఇక కొత్తతరం పిల్లలూ ఈ కళలని నేర్చుకోవడానికి ఆసక్తితో ముందుకొస్తున్నారు. అమెరికా, ఆస్ట్రేలియాలో ఉన్న పిల్లలకు ఆన్‌లైన్ వేదికగా సంగీత పాఠాలు నేర్పుతున్నా. ఇక పురస్కారాలంటారా.. సంగీత నాటక అకాడమీ, రాష్ట్రపతి అవార్డులతో సహా ఎన్నో వరించాయి. ఈ పద్మశ్రీ మరింత ప్రత్యేకం.

**లేడీ టార్జాన్....** చామీ దేవి ముర్ముని ఝార్ఖండ్ లేడీ టార్జాన్‌గానూ పిలుస్తారు. అలాగని ఈమె పులులతో స్నేహం, ఏనుగులూ, కోతుల వంటి జంతువులతో కబుర్లూ చెబుతుందని కాదు. తమ ప్రాంతంలో టింబర్ మాఫియా, మావోయిస్టుల విధ్వంసంతో కోల్పోయిన పచ్చదనాన్ని తిరిగి తీసుకురావడానికి చేసిన ప్రయత్నం వల్లే ఈ పేరొచ్చింది. చామీది సరైకేలా ఖార్సా వాన్‌లోని భుర్సాయ్ గ్రామం. కలప అక్రమ రవాణా, పేదరికంతో మగ్గిపోతోన్న ఊళ్లను చూశాక ఈ నిర్ణయం తీసుకున్నారామె. 1996లో మొక్కలు నాటాలనే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. బెదిరింపులకు లొంగలేదు. భౌతిక దాడులను లెక్క చేయలేదు. ఒక్కొక్కరిగా మహిళలందరినీ ఏకతాటిపైకి తెచ్చారు. మూడు వేలమందితో స్వయం సహాయక బృందాలను ఏర్పాటు చేశారు. వీరందరి సాయంతో మద్ది,



చామీ దేవి

వేప, తుమ్మ, యూకలిప్టస్, మామిడి, జామ వంటి పండ్ల మొక్కలనూ నాటారు. వాటర్‌షెడ్‌లూ, చెక్‌డ్యామ్‌లూ నిర్మించుకున్నారు. ఫలితంగా పరిసరాల్లో భూగర్భ జలాలు పెరిగాయి. నర్సరీలు ఏర్పాటు చేసుకున్నారు. వీరి ప్రయత్నాన్ని గుర్తించిన ప్రభుత్వం మేకలూ, కోళ్ల పెంపకంతో పాటు సేంద్రియ సాగుని ప్రోత్సహిస్తోంది. వీటన్నింటి ఫలితంగా సుమారు 30,000 మంది మహిళల జీవితాల్లో మార్పు సాధ్యమయ్యింది. అంతేకాదు, చామీ 'సహయోగి మహిళ' పేరుతో ఎన్జీవోను నిర్వహిస్తూ.. సురక్షిత ప్రసవాలు జరిగేలా చూస్తున్నారు. రక్తహీనత, పోషకాహారలేమి, డ్రావుట్లను అడ్డుకోగలుగుతున్నారు. ఈ కృషికి గుర్తింపుగానే 2020లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నారీ శక్తి అవార్డు ఆమెను వరించింది. 36 ఏళ్ల పాటు శ్రమించి 500 గ్రామాల్లో 28 లక్షలకు పైగా మొక్కలను నాటినందుకే చామీని ఈ ఏడాది పద్మశ్రీ అవార్డు వరించింది.

### బద్ధకంగా గడిపేయాలనుకుంది కానీ....


కెరియర్ అంటూ ఎందుకొచ్చిన పరుగు? హాయిగా పెళ్లి



కల్పనా మోర్పారియా

చేసుకొని నచ్చినంతమంది పిల్లల్ని కనేయాలి. వాళ్లని చూసుకుంటూ షాపింగ్‌లు చేసుకుంటూ కాలం వెళ్లదీయాలి చిన్న వయసులో కల్పనా మోర్పారియా కలే ఇది. కొన్ని దశాబ్దాల తర్వాత బ్యాంకింగ్ రంగంపై తనదైన ముద్ర వేస్తారని ఆవిడా ఊహించలేదు. ముంబయికి చెందిన ఈమెకు బిఎస్‌సి పూర్తయ్యి ఇంట్లో ఖాళీగా గడిపితేగానీ అదెంత కష్టమో అర్థంకాలేదు. దీంతో టీచర్ అయ్యారు. అదీ నచ్చ 'లా'లో చేరారు. అప్పుడే పెళ్లయ్యింది. అత్తింటివాళ్ల ప్రోత్సాహంతో పూర్తిచేసి, జీతం లేకుండా ఓ లా సంస్థలో చేరారు. తర్వాత ఐసిఐసిఐలోకి మారడం ఆవిడ జీవితాన్నే మార్చింది. చుట్టూ అనుభవం ఉన్నవాళ్లు. తనేమో ఈ రంగానికి కొత్త, పైగా వేరే విద్యానేపథ్యం. వాళ్లలో వెనకపడొద్దని చాలా కష్టపడ్డారు. ప్రతిఫలంగా పదోన్నతులు వరించాయి. ఆ తత్వానికి ఉన్నత బాధ్యతలు వరించాయి. సుఖంగా ఉన్న ప్రాణం. దీన్ని కష్టపెట్టడమెందుకు అనుకున్నా పైవాళ్లు వినిపించుకోలేదు అనే కల్పన క్యాపిటల్ మార్కెటింగ్ గురించి అభ్యసించడమే కాదు న్యూయార్క్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో ఐసిఐసిఐ లిస్ట్ అయ్యేలా చేసి, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ స్థాయికి ఎదిగారు. తర్వాత జెపి మోర్గాన్‌కి మారి, సిఇఓ అయ్యారు. ఒకప్పుడు బద్ధకంగా గడిపేయాలనుకున్న ఆమె తన నిర్ణయాలతో సంస్థలను దూసుకెళ్లేలా చేయడమే కాదు. ఎంతోమందికి మెంటార్‌గానూ మారారు. రెండేళ్ల క్రితం పదవీవిరమణ చేసిన కల్పన ఇప్పటికీ 'పనే నా జీవితం' అంటారు. డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్, బెనెట్ అండ్ కోల్‌మన్ వంటి పలు సంస్థలకు డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. ఫార్చ్యూన్ 'ద 50 మోస్ట్ పవర్‌ఫుల్ విమెన్ ఇన్ ఇంటర్నేషనల్ బిజినెస్' జాబితాలో చోటు సహ మరెన్నో పురస్కారాలు అందుకున్న ఈమెకు 'పద్మశ్రీ' ఓ కలికితురాయి లాంటిదే అంటారు ఆమెకు తెలిసినవారంతా. 74ఏళ్ల కల్పన సేవలోనూ ముందే! భారతీ ఫౌండేషన్ తరఫున దేశవ్యాప్తంగా కొన్ని పాఠశాలలను దత్తత తీసుకొని, తిరిగి నిర్మిస్తున్నారు.

**నాట్య పద్మం....** భారత అత్యున్నత పురస్కారాల్లో ఒకటైన పద్మవిభూషణ్ అందుకున్న వారిలో చెన్నైకి చెందిన ప్రముఖ భరతనాట్య నృత్యకారిణి పద్మాసుబ్రహ్మణ్యం ఒకరు. మద్రాస్ ప్రెసిడెన్సీలోని కె.సుబ్రహ్మణ్యం, మీనాక్షి దంపతులకు జన్మించారామె. తల్లి గొప్ప సంగీత విద్యాంసేరాలు. తండ్రి ప్రముఖ చలనచిత్ర దర్శకుడు. ఆయన స్థాపించిన నృత్యోదయ పాఠశాలలో వజువూర్ బి రామయ్య పిళ్లై దగ్గర ఆమె తొలి అడుగులు పడ్డాయి. తర్వాత దండాయుధపాణి, గౌరీ అమ్మాళ్ దగ్గరా శిష్యరికం చేశారు. పలువురు దేవదాసీల దగ్గర సుమారు 150 ముద్రలను నేర్చుకున్నారు. అప్పుడే నృత్య చరిత్ర. థియరీల మధ్య అంతరం ఉందని భావించి దీనిపై పరిశోధన చేయాలనుకున్నారు. ఆపై ప్రముఖ పురావస్తు శాస్త్రవేత్త పద్మభూషణ్ గ్రహీత కూతుర్ రామకృష్ణన్ శ్రీనివాసన్ మార్గదర్శకత్వంలో సంగీతంలో బ్యాచిలర్ డిగ్రీ, ఎథ్నో మ్యూజికాలజీలో మాస్టర్స్ డిగ్రీ, నృత్యంలో 108 భంగిమలపై పిహెచ్‌డి చేశారు. దేశవిదేశాల్లో ప్రదర్శనలెన్నో ఇచ్చారు. పద్మ ప్రతిభను గుర్తించిన జపాన్, ఆస్ట్రేలియా, రష్యా వంటి పలు దేశాలు ఆమె గౌరవార్థం ఎన్నో



పద్మా సుబ్రహ్మణ్యం

డాక్యుమెంటరీలు, చిత్రాలూ నిర్మించాయి. సమాంతరంగా టివి లక్ష్మణ్, సలీల్ చౌదరిల దగ్గర సంగీతంలో తర్ఫీదు పొందారు. గాయనిగా, సంగీత దర్శకురాలిగా దేశ, విదేశీ భాషల్లో పనిచేశారు.

**ఏనుగుల నేస్తం ...** పశ్చిమ్‌బంగాలోని ఓ గ్రామం. 50కిపైగా ఏనుగులు ఊరిమీద పడి బీభత్సం సృష్టించాయి. వాటిని కట్టడి చేయడానికి ప్రయత్నించిన మావటితోపాటు



పార్వతి బారువా

ప్రజలూ ప్రాణాలు కోల్పయారు. పేరున్న మావటులు, అధికారులు శ్రమిస్తున్నా ఫలితం లేదు. ఏం చేయాలో పాలుపోని సమయంలో వారికి తట్టిన పేరు పార్వతి బారువా. కొన్ని గంటల్లోనే పరిస్థితిని అదుపులోకి తెచ్చి అందరినీ ఆశ్చర్యపరిచాయి. దేశంలోనే తొలి గేనుగు శిక్షకురాలీమె. అసోం, గౌరీపూర్‌లోని రాజకుంటుంబంలో పట్టారు. నాన్నకి ఏనుగులను పట్టి, శిక్షణ ఇవ్వడమంటే సరదా. అదిచూసి ఆమెకీ ఆసక్తి మొదలైంది. కానీ మావటులంతా మగవారే. అప్పుడు తండ్రి దగ్గరికెళ్లి ఏనుగులకు అమ్మాయిలు శిక్షణ ఇవ్వకూడదా అని అడిగారట పార్వతి. 14 ఏళ్లకే ఏనుగును పట్టి, గురుదక్షిణగా నాన్న ముందు నిలబెట్టారు. తర్వాత రాచరికం పోయి, ఆర్థికంగా ఇబ్బందులు పడ్డప్పుడూ అవే వాళ్లకి ఆసరా అయ్యాయి. అందుకే వాటిని తన స్నేహితులు అంటారీమె. అడవుల నరికివేతతో ఏనుగులు ఊళ్లలోకి వస్తున్నాయి. మానవాళికీ, వాటికీ మధ్య సామరస్యం ఏర్పరచగలిగితే ఎవరికీ ఇబ్బంది ఉండదు.

## నిద్రలోకి జారుకోండిలా..



మన దేశ జనాభాలో 36 శాతం మంది మహిళలు నిద్రలేమి సమస్యలతో బాధపడుతున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి. అధిక ఒత్తిడి, ఆందోళనలతో నిద్రకు దూరమై ఎంతో మంది మహిళలు అనారోగ్యాల బారిన పడుతున్నారు. నిద్రలేమి సమస్యల నుంచి బయటపడి ప్రశాంతమైన నిద్రలోకి జారుకునేందుకు సహకరిస్తుందీ పరికరం.

**ఎలా వాడాలి ..** ఈ మ్యూస్ బ్యాండ్‌ని సాధారణ హెయిర్ బ్యాండ్‌లానే ధరించాలి. స్మార్ట్‌ఫోన్‌తో అనుబసుదానమై పనిచేస్తుందీ పరికరం. యాప్‌లోకి వెళ్లి, నిర్ణీత సమయాన్ని ఎంచుకుని ధ్యానం అనే ఆప్షన్‌లోకి వెళ్తే చాలు. నెమ్మదిగా మనం ధాన్యం లోకి వెళ్లేందుకు సహకరిస్తుంది. అనవసరపు ఆలోచనలు పోగొట్టి, ప్రశాంతంగా నిప్రట్టేట్టు చేస్తుంది. ❑

## దేవుడి వాగ్దానం

కొత్త సంవత్సరంలో ప్రవేశించి అప్పుడే నాలుగో ఆదివారంలోకి ప్రవేశించాం. దేవుడి మహాకృపను బట్టి నూతన సంవత్సరంలోకి వచ్చాం. చాలామంది వాగ్దానాలను తీసుకునే ఉంటారు. మనం కూడా కొన్ని తీర్మాణాలు తీసుకుని ఉంటాం. ఈ సంవత్సరంలో బాగా ప్రార్థించాలి, మంచి ఆధ్యాత్మిక జీవితాన్ని అనుసరించాలి, దేవుడికి ఇష్టమైనవిధంగా జీవించాలి వంటి ఎన్నో ఆశయాలు, కోరికలు, తీర్మాణాలతో ప్రవేశించి ఉండవచ్చు. మంచి ఆధ్యాత్మిక జీవితాన్ని కలిగి ఉండాలంటే అది మన శక్తి, బలంపై ఆధారపడి కొనసాగించేది కాదు కానీ, దేవుడిపై పూర్తిగా ఆధారపడినప్పుడు మాత్రమే చేయగలం. మన విశ్వాసం దేవుడిపై పరిపూర్ణంగా ఉన్నప్పుడు, దేవుడిలో ఆనందంగా జీవించగలం. సరే, నూతన సంవత్సరంలో మనకు దేవుడు ఇచ్చిన వాగ్దానాలు నమ్మకమైనవి. 'దేవుని వాగ్దానములు ఎన్నియైనను అన్నియు క్రీస్తునందు అవునన్నట్టుగానే (ఆమేన్) యున్నవి గనుక మన ద్వారా దేవునికి మహిమ కలుగుటకై అవి ఆయన వలన నిశ్చయములై యున్నవి' (2 కొరంథీ 1:20). వాగ్దానాలను తీసుకున్న వారు, మొదటగా ఆ వాగ్దానాలను దేవుడే మనకు అనుగ్రహించాడని నమ్మాలి. అంతేకాదు ఆ వాగ్దానాన్ని ప్రతిరోజూ దేవుడి సన్నిధిలో ప్రార్థించాలి. వాటిని నిత్యం జ్ఞాపకం చేసుకుంటూ, విజ్ఞానం ద్వారా దేవుడికి విన్నవించుకుంటూ ఉండాలి. అప్పుడే ఆ వాగ్దానం మన జీవితంలో నెరవేరుతుంది. చాలామంది అదొక చిలకజోతిష్యం గా భావించి, అలా తీసుకుని, ఇలా చదివేసి, పక్కన పడేస్తుం టారు. తమకు అనుకూలంగా ఉంటే సంతోషిస్తారు. లేకపోతే మరొక వాగ్దానం తీసుకునేందుకు ప్రయత్నిస్తారు. కొందరు చాలాభక్తిశ్రద్ధలతో ఆ వాగ్దానాలను దేవుడి సన్నిధిలో ప్రార్థిస్తుం టారు. దేవుడు ఒక ఉద్దేశం, ప్రణాళిక మనపట్ల కలిగి ఉన్నాడు కాబట్టే, ముందుగానే మనల్ని బలపరిచేందుకు, ధైర్యపరి చేందుకు వాగ్దానం చేస్తాడు. బాధల్లో ఉన్నవారు అదొక సంతోషకరమైన వాగ్దానంగా భావించాలి. బంధకాల్లో, ఇబ్బందుల్లో, అనారోగ్యం బట్టి నిరాశలో ఉన్నప్పుడు మనల్ని ధైర్యపరిచేవి వాగ్దానాలే. కాబట్టి వాగ్దానం ఏదైనా దాన్ని పరిపూర్ణమైన



విశ్వాసంతో దేవుడి సన్నిధిలో ప్రతిరోజూ గుర్తు చేసుకుంటూ, ప్రార్థించాలి. అప్పుడే ఆ వాగ్దానం మనజీవితంలో నెరవేరుతుంది. లేకపోతే ఎలా తీసుకున్నామో అలాగే మరచి పోతాం. ఆ వాగ్దానం మన జీవితంలో నెరవేరాలనే ఆశయంతో పట్టు దలతో దేవుడికి మొక్కుపెట్టుకుందాం.

-పి.వాణిపుష్ప

అంతర్వాణి

# రుచుల వేపుళ్లు

**వేపుళ్లు బాగానే ఉంటాయి కానీ.. ఎప్పుడూ ఒకేలా నూనెలో వేయించు కుని తినాలంటేనే విసుగు. అందుకే. ఆ వేపుడు కూరల్నే కాస్త మార్చి ఇలాంటి రుచుల్లో చేసి చూస్తే ఎలా ఉంటుందంటారూ..**

### బీన్స్‌పై


**కావలసినవి :** బీన్స్: పావుకేజీ, కందిపప్పు: అరకప్పు, సెనగపప్పు, పావుకప్పు, ఎండుమిర్చి: అయిదు, నూనె: పావుకప్పు, ఆవాలు: చెంచా, మినపప్పు: చెంచా, కరివేపాకు రెబ్బలు: రెండు, జీలకర్ర: చెంచా, కొబ్బరి తురుము: పావుకప్పు, పసుపు: పావుచెంచా, ఉప్పు : తగినంత.

**తయారీ విధానం :** రెండు గంటల ముందుగా కందిపప్పు, సెనగపప్పును నానబెట్టు కోవాలి. ఆ తరు వాత ఈ రెండు పప్పు లూ, ఎండు మిర్చి, జీలకర్ర, కొబ్బరి తురుము, తగినంత ఉప్పు మిక్సీలో వేసుకుని మెత్తగా గ్రైండ్ చేసుకుని పెట్టుకోవాలి. సౌటమీద కడాయి పెట్టి రంఎడు చెంచాల నూనె వేసి అందులో రుబ్బిపెట్టుకున్న మిశ్రమాన్ని వేసి పొడిపొడిగా అయ్యేవరకూ వేయించుకుని తీసుకోవాలి. ఇప్పుడు మరో కడాయిని స్టౌమీద పెట్టి మిగిలిన నూనె వేసి ఆవాలు, మినపప్పు, కరివేపాకు వేయించి సన్నగా తరిగిన బీన్స్ వేసి ఓసారి కలిపి కాసిని నీళ్లు చల్లి మూత పెట్టాలి. బీన్స్ మగ్గుతున్నప్పుడు పసుపు, కొద్దిగా ఉప్పు వేసి కలపాలి. అయిదు నిమిషాలయ్యాక చేసిపెట్టుకున్న పప్పు మిశ్రమాన్ని ఇందులో వేసి కలిపి కూ పొడిపొడిగా అవుతున్నప్పుడు దింపేయాలి.



### దొండకాయ పొడికూర

**కావలసినవి :** దొండకాయలు : పావుకేజీ, పచ్చిమిరి : ఒకటి, కరివేపాకు రెబ్బలు: రెండు, ఆవాలు : అరచెంచా, జీలకర్ర : చెంచా, సెనగపప్పు: చెంచా, మినపప్పు: చెంచా, నూనె: రెండు టేబుల్‌స్పూన్లు, వెల్లుల్లి రెబ్బలు: రెండు, పసుపు: పావుచెంచా, ఉప్పు: తగినంత, కారం: అరచెంచా, **పొడికోసం :** సెనగపప్పు మినపప్పు- ఎండుకొబ్బరిపొడి- నువ్వులు: ముప్పావు చెంచా చొప్పున, ఎండుమిర్చి: రెండు, వెల్లుల్లి రెబ్బలు : జీలకర్ర: చెంచా.



**తయారీ విధానం :** దొండకాయల్ని శుభ్రంగా కడిగి.. సన్నని ముక్కల్లా కోసి పట్టుకోవాలి. ఇపుడమసాలాకోసంపెట్టుకున్న పదార్థాలను దోరగా వేయించుకుని ఆ తరువాత పొడి చేసుకోఆలి. స్టౌమీద కడాయిని పెట్టినూనె వేసి.. ఆవాలు, జీలకర్ర, మినపప్పు, సెనగపప్పు, పచ్చిమిర్చి తరుగు,కరివేపాకు, వెల్లుల్లి వేయించుకుని దొండకాయ ముక్కలు వేసి బాగా కలిపి మూత పెట్టాలి. అయి నిమిషాలయ్యాక తగినంత ఉప్పు, పసుపు వేసి కలపాలి. దొండకాయ ముక్కలు మెత్తగా మగ్గాక చేసి పెట్టుకున్న మసాలాను మూడు చెంచాలు, ఎండుకొబ్బరిపొడి, కారం వేసిబాగా కలిపి స్టౌవ్ కట్టేయాలి.



### బెండకాయ వేపుడు

**కావలసినవి :** బెండకాయలు: అరకేజీ, సెనగపిండి : మూడు టేబుల్ స్పూన్లు, బియ్యపిండి: రెండు టేబుల్ స్పూన్లు, కారం: ఒకటిన్నర చెంచా, పసుపు: పావుచెంచా, ఉప్పు: తగినంత, నూనె: వేయించేం దుకు సరిపడా, పల్లీలు: పావుకప్పు, ఎండుకొబ్బరిపొడి: పావుకప్పు, కరిపేపాకు రెబ్బలు : రెండు

**తయారీ విధానం :** బెండకాయల్ని కాస్త పెద్ద ముక్కల్లా కోసి పెట్టుకోవాలి. ఈ ముక్కలపైన సెనగపిండి, బియ్యప్పిండి, అరచెంచా కారం, పసుపు, తగినంత ఉప్పు, చాలా కొద్దిగా నీళ్లు చల్లి.. ముక్కలకు పిండి పట్టేలా కలుపుకోవాలి. ఈ ముక్కల్ని కాగుతున్న నూనెలో కొద్దికొద్దిగా వేసుకుంటూ ఎర్రగా వేయించుకుని తీసుకోవాలి. అదే నూనెలో పల్లీలూ, కరివేపాకునూ విడివిడిగా వేయించుకుని తీసుకోవాలి. ఇప్పుడు బెండకాయ ముక్కలపై పల్లీలు, కరివేపాకు, మరికొంచెం ఉప్పు, మిగిలిన కారం, ఎండుకొబ్బరి పొడి వేసుకుని అన్నింటినీ కలిపితే సరి.

### ఆలూ మసాలా ఫ్రై ..

**కావలసినవి :** ఉడికించిన బంగాళాదుంపలు : మూడు, నూనె: పావుకప్పు, జీలకర్ర: చెంచా, మినప్పప్పు: అరచెంచా, సెనగపప్పు: అరచెంచా, ఉప్పు, తగినంత, కారం: అరచెంచా, కరివేపాకు రెబ్బలు : రెండు, ఆవాలు: అరచెంచా, పసుపు పావు చెంచా.

**మసాలాకోసం :** దనియాలు–జీలకర్ర సొంపు– వాము–గసగసాలు: చెంచా చొప్పున, ఆవాలు–మిరియాలు: అరచెంచా చొప్పున, దాల్చినచెక్క, చిన్నముక్క,యాలకులు: మూడు, ఎండుమిర్చి : నాలుగు



**తయారీ విధానం :** ముందుగా మసాలాకోసం పెట్టుకున్న పదార్థాలను బాణలిలో నూనెలేకుండా వేయించుకుని పొడి చేసుకోవాలి. స్టౌమీద కడాయి పెట్టి నూనె వేసి జీలకర్ర, మినపప్పు, సెనగపప్పు, ఆవాలు, కరివేపాకు వేయించుకుని బంగాళాదుంప ముక్కల్ని వేసి కలపాల. అవి వేగుతున్నప్పుడు తగినంత ఉప్పు, పసుపు, కారం వేసి మరోసారి కలపాలి. తరువాత ఇందులో చేసిపెట్టుకున్న మసాలాపొడిని మూడు చెంచాలు వేసి కలిపి.. కూరముక్కలకు ఆ మిశ్రమం పట్టిందనుకున్నాక దింపేయాలి. ❑



# ట్రిపుల్‌సెంచరీ హీరోపై ఐపిఎల్ జట్ల ఆరా

## రంజీట్రోఫీలో తన్మయ్ అగర్వాల్ 366 పరుగులు

**హైదరాబాద్:** రంజీక్రికెట్‌లో హైదరాబాద్ ఆటగాడు తన్మయ్ అగర్వాల్ చరిత్ర లిఖించాడు. ఫస్ట్‌క్లాస్‌నరకికెట్‌లో అత్యంత వేగమైన ట్రిపుల్‌సెంచరీ సాధించి ప్రపంచ రికార్డు సాధించాడు. రంజీట్రోఫీలో అరుణాచలప్రదేశ్‌తో జరుగుతున్న ఈమ్యాచ్‌లో ఈఘనత సాధించాడు. ఆతడి వీర విహారానికి పలు రికార్డులు బద్దలయ్యాయి. దేశవాళీ క్రికెట్‌లో అత్యంత వేగంగా డబుల్‌సెంచరీసాధించిన క్రికెటర్‌గా రికార్డులకెక్కాడు. రంజీట్రోఫీలో ఒకే ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన ప్లేయర్‌గా నిలిచాడు. తన్మయ్ అగర్వాల్ 181 బంతుల్లో 366 పరుగులుచేసాడు. 119 బంతుల్లో డబుల్‌సెంచరీ సాధించిన ఆతడు 147 బంతుల్లోనే ట్రిపుల్‌సెంచరీ అందుకున్నాడు. 34 ఫోర్లు, 26 సిక్సర్లు బాదేశాడు. అయితే ఇటీవల ఐపిఎల్ వేలానికి మాత్రం జాబితా కాలేకపోయాడు. దుబాయి వేదికగా జరిగిన ఐపిఎల్ వేలంలోకి రాలేదు. గతంలో తన్మయ్ అగర్వాల్‌సన్‌రైజర్స్ జట్టులోసభునయడు. ఆఇంటర్‌స్టేట్ టి20 టోర్నీల్లో సత్తాచాటిన ఆతడిని 2017లో సన్‌రైజర్స్ 10 లక్షలకు తీసుకుంది. 2018లో కూడా జట్టులోనే ఉన్నాడు. అయితే ఒక్కజట్టులో కూడా ఆడలేదు. తర్వాత తన్మయ్‌ను ఆరెంజ్ ఆర్మీ వదిలేసింది. 2022 వేలంలో పరీక్షించుకోగా నిరాశే ఎదురయింది. ఎడమచేతి వాటం టాపార్డర్ బానయటర్ అయిన ఆతడిపై ఏజట్టు ఆసక్తిచూపించలేదు. ఇపుడు ట్రిపుల్‌సెంచరీ హీరోను అందరూ ఆరాతీస్తున్నారు. సన్‌రైజర్స్ తన్మయ్‌ను వదిలేసి పొరపాటుచేసిందని కామెంట్లతో సోషల్‌మీడియాలో హోరెత్తిస్తున్నారు.

# మూడోరోజు ఇంగ్లండ్ జోరు

## భారత్‌పై 126 పరుగుల ఆధిక్యం



**ఉప్పల్(హైదరాబాద్):** భారత్‌తో జరుగుతున్న తొలిటెస్టులో ఇంగ్లండ్ తొలిరెండురోజులు తేలిపోయినా మూడోరోజు మాత్రతం సత్తా చూపించింది. బౌలింగ్, బానయటింగ్‌లో తన పటిమను చాటిచెప్పింది. యంగ్ బ్యాటర్ ఓలీపోప్ అజేయశతకంతో టీమిండియా ముందు పోరాడే లక్ష్యం నిలిపే దిశగా ఇంగ్లండ్ పయనిస్తోంది. ఓవర్‌నైట్ స్కోరు 421/7తో మూడోరోజు ఆటప్రారంభించిన భారత్ మరో 15 పరుగులు మాత్రమే జోడించి చివరిమూడు వికెట్లు నష్టపోయింది. జట్టు స్కోరు 436 వద్దే చివరి మూడు వికెట్లు కోల్పోయి ఆలౌట్ అయింది. దీనితో తొలి ఇన్నింగ్స్‌లో భారత్‌కు 190 పరుగుల ఆధిక్యం లభించింది. రవీంద్రజడేజా 87 పరుగులచేసి సెంచరీమిస్‌చేసుకున్నాడు. ఇంగ్లండ్ బౌలర్లలో పార్ట్‌టైమ్ స్పిన్నర్; జోరూట్ నాలుగు వికెట్లు తీసాడు. టామ్ హార్ట్లీ రెండు, రెహాన్ అహ్మద్ రెండు, జాక్ లీచ్ ఒక వికెట్‌తీసారు. అనంతరం భారీ లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లండ్ ధాటిగా బ్యాటింగ్‌చేసింది. తమ జట్టుకు అచ్చొచ్చిన బజ్‌బాల్‌తరహాలో ఇంగ్లీష్ బానయటర్లు పరుగులు రాబట్టారు. దీనితో సుమారు ఐదు రన్‌రేట్‌తోపరుగులు వచానచయి.

అయితే జాక్‌క్రాలీ 31ని ఔట్‌చేయడంతో రవిచంద్రన్ అశ్విన్ భారత్‌కు తొలివికెట్ అందించాడు. వన్‌డౌన్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన ఓలిపోప టీమిండియా బౌలర్లను సమర్థంగా ఎదుర్కొన్నాడు. రెండో వికెట్‌కు డకౌట్‌తో కలిసి 57 బంతుల్లోనే68 పరుగులు జోడించాడు. ఈ దశలోబుమ్రా స్వల్ప వ్యవధిలో రెండు వికెట్లు తీసి టీమిండియాను పోటీలోకి తెచ్చాడు. డనెట్ 47 పరుగులుచేసి క్లీన్ బౌల్డ్ చేసిన బుమ్రా జోరూట్‌ను రెండు పరుగుల తర్వేత ఎల్బీడబ్ల్యుగా పెవిలియన్ చేర్చాడు. రవీంద్ర జడేజా వేసిన అద్భుతమైన బంతికి జానీ బెయిర్‌స్టో 10 పరుగులుచేసి వికెట్ సమర్పించుకున్నాడు. కెప్టెన్ బెన్‌స్టోక్స్ ఆరుపరుగులేచేసిసింగిల్ డిజిట్‌కే పరిమితం అయ్యాడు. దీనితో ఇంగ్లండ్ 163/5తో నిలిచింది. ఇంగ్లండ్ ఆలౌట్ కావడానికి ఎంతోసేపు పట్టదని అంతా భావించారు. కానీ ఓలీపోప్ మొండిగా బ్యాటింగ్‌చేసాడు.

ఈ క్రమంలోనే సెంచరీపూరినతచేసుకున్న పోప్ లీడ్‌ను వందపరుగులు దాటించాడు. బెన్‌ఫోక్స్‌తో కలిసి ఆరో వికెట్‌కు 112 పరుగులుజోడించాడు. చివరిలో ఫోక్స్ 34 పరుగులవదనద ఔట్ అయినా రెహాన్ అహ్మద్16 పరుగులతోకలిసి మరో వికెట్‌పడకుండా జాగ్రతనత పడ్డాడు. మూడోరోజు ఆటముగిసేసమయానికి ఇంగ్లండ్ ఆరు వికెట్ల నష్టానికి 316 పరుగులతోనిలిచింది. ఓలీపోప్ 148 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ప్రస్తుతం రెండో ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ 126 పరుగుల ఆధిక్యంలోకొనసాగుతోంది.



# 43 యేళ్ల వయసులో రోహాన్ బోపన్న రికార్డ్!

**మెల్‌బోర్న్:** గ్రాండ్‌స్లామ్ టోర్నీ ఆడుతున్న భారత వెటరన్ టెన్నిస్ ఆటగాడు రోహన్ బోపన్న ఆస్ట్రేలియా ఓపెన్‌లో సరికొత్త రికార్డు నమోదుచేసాడు. 43 ఏళ్ల బోపన్న ఆస్ట్రేలియా ఆటగాడు మాథ్యూ ఎబ్డెన్‌తోకలిసి ఈ ఏడాది మెన్స్ డబుల్స్ టైటిల్ నెగ్గాడు. ఆదివారం మెల్‌బోర్న్‌లోని రాడ్‌లీవర్ ఎరీనా వేదికగా ముగిసిన పురుషుల డబుల్స్ ఫైనల్స్‌లో రోహన్ బోపన్న మాథ్యూ ఎబ్డెన్‌జోడీ 7-6, 7-5 తేడాతో సిమోన్ బొలెలి ఆండ్రియా వవస్సోరిలపై గెలిచి టైటిల్ నెగ్గింది.

బోపన్నకు తన సుదీర్ఘకెరీర్‌లో ఇదే తొలిగ్రాండ్‌స్లామ్ టైటిల్ కావడం విశేషం. భారత్ తరపున మెన్స్ డబుల్స్ విభాగంలో 2012లో లియాండర్‌పేస్ తర్వాత ఈ టోర్నీలో టైటిల్ నెగ్గిన తొలి భారతీయుడిగా బోపన్న రికార్డులు సాధించాడు. ఈ విక్టరీతో బోపన్న టెన్నిస్‌లో పలు ఘనతలు అందుకున్నాడు. 43 ఏండ్లవయసులోమెన్స్ డబుల్స్ టైటిల్ నెగినగన బోపన్న టెన్నిస్ ఓపెన్ ఎరాలో ఈఘనత సాధించిన సీనియర్‌గా రికార్డుల్లో నిలిచాడు. టెన్నిస్ చరిత్రలో ఇప్పటివరకూ అమెరికా టెన్నిస్ ప్లేయర్ మైక్‌బ్రియాన్ పేరిట ఈ రికార్డు ఉంది. ఆసీస్ ఓపెన్ నెగ్గేనాటికి బోపన్న వయసు 43 ఏళ్ల 329 రోజులు. బోపన్నకు ఇది మూడోగ్రాండ్ స్లామ్ ఫైనల్‌కాగా విజేతగా నిలిచింది మాత్రం ఆసీస్ ఓపెన్ 2024లోనే కావడం విశేషం. 2010లో బోపన్న పాక్ ఆటగాడు ఐమ్ ఉల్‌హక్‌ఖురేషితో కలిసి యుఎస్ ఓపెన్ ఫైనల్‌చేరాడు.



# గ్యాస్ సిలిండర్లు డెలివరీచేస్తున్న రింకూఫాదర్


**కోల్‌కత్తా:** టీమిండియా నయా ఫినిషర్‌గా పేరు తెచ్చుకున్న రింకూసింగ్ అత్యంత పేదరికంనుంచి వెలుగులోకి వచ్చాడు. ఐపిఎల్, టి20ల్లో చెలరేగుతూ తన స్థానం సుస్థిరంచేసుకున్నాడు. వచ్చేటి20 ప్రపంచకప్‌లో భారత్‌కుప్రధాన ఆయుధంగా సిద్ధమవుతున్నాడు. అయితే రింకూసింగ్ తండ్రి ఖన్‌చంద్రసింగ్‌కు సంబందించి ఒక విడియో వైరల్ అవుతోంది.

రింకూ తండ్రి గ్యాస్ సిలిండర్లు డెలివరీచేసూనత కనిపించాడు. ఖన్‌చంద్ర సింగ్ గ్యాస్ సిలిండంర్ల సరపజాతోనే తన ఐదుగురుపిల్లలను పెంచి పెద్దచేసాడు. వారిలోమూడో కొడుకు రింకూసింగ్ తన ట్యాలెంట్‌తో టీమిండియా తలుపుతట్టాడు. రింకూభారత జట్టులోకి వచ్చాక కూడాఖన్‌చంద్ర తన వృత్తిని కొనసాగించడంపై నెటిజన్లు ఫిదా అయ్యారు. రింకూఫ్యామిలీ గ్రేట్ అంటూ కామెంట్లు కురిపించారు. కష్టాన్ని నమ్ముకునే వాళ్లకు విజయగర్వం ఉందనడానికి ఇదే నిదర్శనమని హార్ట్‌టచింగ్ విడియో అని అంటున్నారు.

# మహిళా ప్రీమియర్‌లీగ్‌పై లండన్ క్రికెటర్ల సందిగ్ధం

**లండన్:** మహిళలప్రీమియర్ లీగ్ రెండోసీజన్ తేదీలు రావడంతో అన్ని ఫ్రాంచైజీలు లీగ్‌కు సన్నద్ధతపై దృష్టిపెట్టాయి. పలువురు విదేశీక్రికెటర్లు జట్టుతోకలిసేందుకు రెడీ అవుతున్నారు. అయితే ఇంగ్లండ్‌మహిళానరకికెటర్లకు మాత్రం ఇపుడు అనిశ్చితి ఏర్పడింది. డబ్ల్యుపిఎల్ రెండోసీజన్ ఫిబ్రవరి 23నుంచి మార్చి 17వరకూ జరుగుతుంది. 22 మ్యాచ్‌ల ఈ టోర్నీ ముగిసిన రెండురోజులకే న్యూజిలాండ్‌తో టి20 సిరీస్ ఉంది. ఆ తర్వాత అక్టోబరులో మహిళల టి20 ప్రపంచకప్ జరుగుతుంది. ఒకవేళ డబ్ల్యుపిఎల్‌లో ఆడితే నేరుగా కివీస్‌తో పొట్టిసిరీస్‌లో ఆడాల్సి వస్తుంది. అందుకని దేశానికి ఆడాల లేక వుమన్ ప్రీమియర్‌లీగ్‌నుంచి తప్పుకోవాలా అని ఇంగ్లండ్‌క్రికెటర్లకు అయోమయం పట్టుకుంది. దేశానికే తొలిప్రాధాన్యం ఇవ్వాలని కొందరు పేరొనకంటున్నారు. ఇంగ్లండ్ ప్లేయర్ లారెన్‌బెల్ ఇప్పటికే టోర్నీనుంచి వైదొలిగింది. రెండోసీజన్‌లోయూపివారియర్స్ ఫ్రాంచైజీ తరపున ఆడాల్సిన ఆమె న్యూజిలాండ్ సిరీస్‌కోసం జట్టును వదిలేసింది. ఆమెస్థానంలో శ్రీలంక కెప్టెన్ చమరి ఆటపట్టు జట్టుతో కలుస్తోంది. ఇంగ్లండ్ మహిళానరకికెటర్లలో పలువురు డబ్లునయపిఎల్‌లో ఆడుతున్నారు. అలిసే క్యాప్సే, ఇసీ వాంగ్, నాట్ స్కీవర్‌బ్రంట్, హీథర్‌నైట్, సోఫీ ఎకిల్‌స్టోన్, డానీ వ్యాట్‌లు రెండోసీజన్‌లోనూ సత్తాచాటేందుకు ఎదురుచూస్తున్నారు. నిరుడు జరిగిన తొలిసీజన్‌లో ముంబయి ఇండియన్స్ విజయాల్లో నాట్ సీనకవర్‌బ్రంట్, ఈసీ వాంగ్‌కీలక పాత్రపోషించారు. దాంతో ముంబయి ఈ ఇద్దరినీ రిటైన్‌చేసుకుంది.

# ఆసీస్ ఓపెన్ విజేతగా అరెనా సబలెంక



**మెల్‌బోర్న్:** ఆస్ట్రేలియన్‌ఓపెన్ విజేతగా డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన అరినా సబలెంక సాధించింది. చైనా క్రీడాకారిణి జెంగ్ క్వినెన్‌పై సబలెంక 6-3, 6-2 తేడాతో వరుస సెట్లలో విజయం సాధించింది. తొలిసెట్‌లో కాసనత పోరాడిన జెంగ్ తర్వాతచేతులెత్తేసింది.

2013నుంచి ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్‌ను వరుసగా రెండోసారి దక్కించుకున్న తొలి మహిళా ప్లేయర్‌గా సబలెంక రికార్డు సాధించింది. లీనా తర్వాత పదేళ్లలో తొలిసారి గ్రాండ్‌స్లామ్ ఫైనల్ ఆడుతున్న తొలిచైనా అమ్మాయిగా 21 ఏళ్ల జెంగ్ ఘనత సాధించింది. తుదిపోరులో మాత్రం సబలెంకకు ఎదురు నిలవలేకపోయింది. ఇక టెన్నిస్ స్టార్ సెరెనా విలియమ్స్ వరుసగా రెండోసారి ఆస్ట్రేలియన్ ఓపెన్ ఫైనల్‌కు చేరిన ప్లేయర్ సబలెంక కావడం గమనార్హం. ఇపుడు సబలెంక విజేతగా నిలిచింది.

# ఈ సారీ డిజిటల్ బడ్జెట్..

## యాప్, వెబ్‌సైట్‌లలో కేంద్ర బడ్జెట్ ప్రత్యక్షం

**న్యూఢిల్లీ, జనవరి 27:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న తాత్కాలిక బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్నారు. సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం వరుసగా ఇది ఆరోసారి. గతేడాది మాదిరిగా ఈ సారీ పేపర్‌లెస్ బడ్జెట్‌నే ప్రవేశపెట్టనున్నారు. మేక్ ఇన్ ఇండియా స్ఫూర్తితో తయారుచేసిన ట్యాబ్ ద్వారా మంత్రి బడ్జెట్‌ను చదివి వినిపించనున్నారు. పార్లమెంట్‌లో మంత్రి బడ్జెట్ ప్రసంగం సందర్భంగా అందులోని సమాచారం సామాన్యులకు కూడా అందుబాటులో ఉండేందుకు యూనియన్ బడ్జెట్ అనే వెబ్‌సైట్‌తో పాటు, యాప్‌ను కేంద్రం తీసుకొచ్చింది. ఈ యాప్ ద్వారా బడ్జెట్ ప్రతులను ఎలా చూడొచ్చు? అందులో ఏయే వివరాలు ఉంటాయి? ఆర్థిక మంత్రి పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత యాప్‌లో బడ్జెట్ పిడిఎఫ్ ప్రతులు విడుదల చేస్తారు. వాటితో పాటు మంత్రి పూర్తి బడ్జెట్ ప్రసంగం, డిమాండ్ ఫర్ గ్రాంట్స్, ఫైనాన్స్ బిల్లులు, కేటాయింపులు సహా మొత్తం బడ్జెట్‌కు సంబంధించిన డాక్యుమెంట్లను ఈ యాప్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ యాప్‌లో బడ్జెట్ హైలైట్స్ పేరుతో సెక్షన్ ఉంటుంది. ఇందులో మంత్రి బడ్జెట్ ప్రసంగం సందర్భం గా అందులోకి ముఖ్యాంశాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తుంటారు. మంత్రి బడ్జెట్ ప్రవేశపెట్టడం పూర్తయిన తర్వాత ప్రసంగానికి సంబంధించిన పూర్తి డాక్యుమెంట్లు సైతం ఇందులో అందు బాటులో ఉంటాయి. డిజిటల్ ఇండియా స్ఫూర్తితో ఆర్థిక వ్యవహారాల శాఖ సూచన లతో నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ బడ్జెట్ యాప్‌ను డిజైన్ చేసింది. ఆరోగ్యసేతు, ఈకోర్ట్ సర్వీసెస్, మై గవర్నమెంట్ వంటి యాప్‌లను ఎన్ఐసి డిజైన్ చేసింది. ఆండ్రాయిడ్, ఐఒఎస్ ఓఎస్‌లకు అనుగుణంగా ఈ యాప్‌ను తీర్చిదిద్దింది. ఈ యాప్‌ను ఆండ్రాయిడ్ ఐఒఎస్ వెర్షన్‌లలో అందుబాటులో ఉంది. ప్లేస్టోర్, యాప్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఇంగ్లిష్, హిందీ భాషల్లో అందుబాటులో ఉంటుంది. యాప్‌ను డౌన్‌లోడ్ చేసే ముందు ఇది ఎన్ఐసి రూపొందించిన యాప్ అవునా? కాదా? అనేది తప్పనిసరిగా సరి చూసు కోవాలి.



# ఆరోసారి నిర్మలా సీతారామన్ బడ్జెట్.. ఇవీ ప్రత్యేకతలు

**ముంబై, జనవరి 27:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా ఆరోసారి బడ్జెట్‌ని ప్రవేశపెట్టి రికార్డ్ సృష్టించబోతున్నారు. ఎందుకంటే ఇప్పటివరకూ 10 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన రికార్డు మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ పేరున ఉంది. ఆయన వరుసగా ఆరుసార్లు బడ్జెట్‌ని ప్రవేశ పెట్టారు. ఫిబ్రవరి 1న వరుసగా ఆరోసారి బడ్జెట్‌ని ప్రవేశపెట్టడంద్వారా నిర్మలా సీతారామన్, మొరార్జీ సరసన చేరనున్నారు. అయితే ఇప్పటి వరకూ అరుణ్‌జైట్లీ, చిదంబరం, యశ్వంత్ సిన్హా, మన్మో హన్ సింగ్ వరుసగా ఐదుసార్లు బడ్జెట్ ప్రవేశపెట్టా రు. నిర్మలాసీతారామన్ 2019జులైలో తనమొదటి బడ్జెట్‌ని ప్రవేశపెట్టారు. ఈసారి ప్రవేశపెట్టేది ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ మత్రమే. ఇందులో కొత్త పథ కాలేవీ ఉండవు. చెప్పాలంటే ఏప్రిల్ నుంచి ప్రారంభమయ్యే కొత్త ఆర్థిక సంవత్సరంలో మొదటి 4 నెలలకూ కేంద్రం చెయ్యబోయే ఖర్చుల కు పార్లమెంట్ ఆమోదం తీసుకోవడానికే ఈబడ్జెట్.

ఆ తర్వాత కొత్తగా వచ్చే ప్రభుత్వం మళ్లీ సాధారణ బడ్జెట్ ప్రవేశ పెడుతుంది. ఒకవేళ మళ్లీ బిజెపి అధి కారంలోకి వస్తే, మళ్లీ సీతారామనే సాధారణ బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశాలుంటాయి. ఈ బడ్జెట్‌పై ఏ అంచనాలూ పెట్టుకోవద్దని ఆల్రెడీ నిర్మలా సీతారామన్ ఇదివరకే చెప్పారు. అయినప్పటికీ ఎన్నికల ముందు వస్తున్న బడ్జెట్ కావడంతో దీనిపై ప్రజల్లో ఆసక్తి ఉంది.

# ఇ-మార్కెట్లో నంబర్-1గా ఫ్లిప్‌కార్ట్

**ముంబై, జనవరి 27:** ప్రముఖ ఇ-కామర్స్ సంస్థ ఫ్లిప్‌కార్ట్ 48శాతం మార్కెట్ వాటా తో ఈ రంగంలో దేశంలో అగ్రగామిగా నిలిచింది. ఈ మేరకు అలయన్స్ బెర్న్‌స్టీన్ తాజా నివేదిక పేర్కొంది. అలాగే దేశంలో అత్యం త వేగంగా వృద్ధి చెందుతున్న ఆన్‌లైన్ కామర్స్ పోర్టల్‌గా 'మీషో' నిలిచింది. బెర్న్‌స్టీన్ నివేదిక ప్రకారం వార్షిక ప్రాతిపదికన ఫ్లిప్‌కార్ట్ 21శాతం వృద్ధి చెందింది. అదే సమయం లో మీషో యూజర్ బేస్ 32 శాతం పెరిగింది.

మరో ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ ఇండియా వినియోగ దారుల వృద్ధి 13శాతానికి పరిమితమైంది. ఫ్లిప్‌కార్ట్‌లో మొబైల్స్ 50శాతం, వస్త్రాలు 30శాతం అత్యధికంగా అమ్ముడవుతున్న కేటగిరీలో నిలిచాయి. ఆన్‌లైన్ స్మార్ట్‌ఫోన్ విభాగంలో 48శాతం, ఫ్యాన్ విభాగంలో 60శాతం వాటాను ఫ్లిప్‌కార్ట్ దక్కించుకుంది. నెలకు సరాసరి 12 కోట్ల యాక్టివ్ యూజర్లతో మీషో వేగంగా అభివృద్ధి చెందు తున్న సంస్థగా నిలిచింది. గత యేడాది కాలంలో ఈ ప్లాట్‌ఫాంపై ఆర్డర్లు 43శాతం వృద్ధి సాధించాయి. మళ్లీ మళ్లీ షాపింగ్ చేసే వినియోగ దారులు 80శాతం ఉండగా, రెవెన్యూ 54శాతంపెరిగింది. నీల్సన్ మీడియా అధ్యయనంలో మాత్రం అమె జాన్ ఇండియా ప్రాధాన్యమైన ఇ-కామర్స్ బ్రాండ్‌గా నిలిచింది. రిలయన్స్‌కు చెందిన అజియో కూడా వినియోగదారులను వేగంగా పెంచు కుంటోంది. యూజర్లపరంగా 30శాతం వాటాను కలిగి ఉంది. ఇదే విభాగంలో యాక్టివ్ యూజర్లపరంగా 50 శాతాని కిపైగా మార్కెట్ వాటాతో ఫ్లిప్‌కార్ట్‌కుచెందిన మింత్రా టాప్ ప్లేస్‌లో ఉంది. కిరాణ సరుకుల విక్రయంలో ఇ-గ్రాసరీ ప్లాట్‌ఫాం బ్లింకిట్ 40శాతం, ఇన్‌స్టామార్ట్ దాదాపు 39శాతం, జెప్టో 20శాతం మార్కెట్ వాటాను సొంతం చేసుకున్నాయి.




# టాటా, ఎయిర్‌బస్ మధ్య హెలికాప్టర్ డీల్!

**ముంబై, జనవరి 27:** టాటాగ్రూప్, ఫ్రాన్స్‌కు చెందిన ఎయిర్‌బస్ హెలికాప్టర్లను తయారు చేయడానికి ఒప్పందం కుదుర్చుకున్నాయని విదేశాంగ కార్యదర్శి వినయ్ క్వాత్రా తెలిపారు. స్వదేశీ, స్థానికంగా హెలికాప్టర్ల తయారు చేయడానికి ఈ ఒప్పందం ఉపయోగపడనుంది. ఫ్రెంచ్ ప్రెసిడెంట్ ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ న్యూఢిల్లీ పర్యటన సందర్భంగా చేసిన అనేక వాగ్దానాలలో భాగంగా రెండు సంస్థలు హెచ్125 హెలికాప్టర్లను తయారు చేయడానికి ఈ ఒప్పందం చేసుకున్నాయి. ఈ ఒప్పందం ఫ్రాన్స్, భారతదేశం మధ్య పెరుగుతున్న సంబంధాలు, ముఖ్యంగా రక్షణ, అణుశక్తి, అంతరిక్షంలో దౌత్య సంబంధాలను బలోపేతం చేయడానికి దోహదపడనున్నాయి. 2023లో మోడీ ఫ్రాన్స్‌లో బాస్టిల్ డే వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు జలాంతర్గామి కొనుగోళ్లు, రాఫెల్ యుద్ధ విమానాల ప్రణాళికలను ఆవిష్కరించారు.



వారు వడోదర సౌకర్యం వద్ద కనీసం 40 సి-295 రవాణా విమానాలను తయారు చేయనున్నారు. దీనిని టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ పర్యవేక్షించనుంది. ప్రధాన కాంపోనెంట్ అసెంబ్లీలు, ఏవియానిక్స్, మిషన్ సిస్టమ్స్, ఎలక్ట్రికల్ హార్నెస్‌ల ఇన్‌స్టాలేషన్, హైడ్రాలిక్ సర్క్యూట్‌లు, ఫ్లైట్ కంట్రోల్స్, డైనమిక్ కాంపోనెంట్స్, ఫ్యూయల్ సిస్టమ్, ఇంజన్‌ల అసెంబుల్ చేయనున్నారు. 'దేశ నిర్మాణానికి హెలికాప్టర్లు కీలకం. 'మేడ్ ఇన్ ఇండియా' సివిల్ హెలికాప్టర్ నమ్మకమైన న్యూ ఇండియాకు చిహ్నంగా ఉండడమే కాకుండా దేశంలో హెలికాప్టర్‌మార్కెట్ యొక్క నిజమైన సామర్థ్యాన్ని అన్‌లాక్ చేస్తుంది' అని ఎయిర్‌బస్ సిఇఒ గుయిలౌమ్ ఫౌరీ అన్నారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat No.22, G Block, Industrial park Auto Nagar, Gajuwaka, Visakhapatnam-530 012, Phones : 2706784, 2706785, 2706786, 2706787 2706622, Fax:2706522,.RNI No. 64863. Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act.